ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 203 పేజీలు: 10+4 వెల: 6.50


హర్యానా ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు

కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ 27 దాకా పొడిగింపు

5



# ఫోన్ ట్యాపింగ్ బాధ్యత బిఆర్ఎస్ పాలకులదే

హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన కేంద్రం

అక్రమ ట్యాపింగ్‌కు మూడేళ్ల జైలు, రూ. 2 కోట్లు ఫైన్

కేసు విచారణపై రాష్ట్ర సర్కారు కూడా నివేదిక

ట్యాపింగ్‌కేసు కీలక మలుపు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి మంగళవారం నాడు హైకోర్టులో జరిగిన విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బిఆర్ఎస్ సర్కారు హయాంలో జరిగిన ఈ గోల్‌మాల్ వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, దీనికి అప్పటి పాలకులే పూర్తి బాధ్యత వహించాలని పేర్కొంటూ కేంద్రం హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఇదే సమయంలో అక్రమ ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని ఇందుకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రెండు కోట్ల రూపాయల జరిమానా వుంటుందని అందులో వివరించింది. మరోవైపు ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగుచూసిన వివరాలను రాష్ట్ర సర్కారు అఫిడవిట్ రూపంలో హైకోర్టుకు వివరించింది. రాష్ట్ర పోలీసు శాఖలో దుమారం రేపి, రాజకీయంగా కలకం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్రం తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. ఇప్పటి వరకు చెబుతున్నట్లుగానే బిఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమ ట్యాపింగ్‌లో తమకు ఏమాత్రం సంబంధం లేదని >>2



# వైద్య సిబ్బంది భద్రతకోసం జాతీయ టాస్క్‌ఫోర్స్

కోల్‌కతా హత్యాచార ఘటన విచారణలో సుప్రీం కోర్టు

ప్రముఖ సర్జన్, మేజర్ ఆర్వీ సారిన్ నాయకత్వంలో ఎన్టీఎఫ్

హైదరాబాద్‌కు చెందిన డా.నాగేశ్వర్‌రెడ్డి సహా 10 మంది సభ్యులు

3 వారాల్లో నివేదికకు ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి భద్రత, రక్షణ ఇతర మౌలిక సౌకర్యాల ఏర్పాటుకోసం సుప్రీంకోర్టు మంగళవారం పది మంది సభ్యులతోకూడిన ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించింది. ఈ కమిటీకి ఎన్టీఎఫ్ అనిపిలుస్తున్న ఈ కమిటీకి ప్రముఖ సర్జన్ మేజర్ ఆర్వీ సారిన్ నాయకత్వం వహిస్తారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే వైద్యులు, నర్సింగ్ సిబ్బందిబద్రతకు మార్గదర్శకాలను రూపొందిస్తారు. ముందు తాత్కాలిక నివేదికను మూడు వారాల్లోపు అందచేయాలని, తుదినివేదికను రెండునెలల్లోపు అందచేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆర్జీకార్ ఆసుపత్రిలో ట్రైనీ పోస్టుగ్రాడ్యుయేట్ డాక్టర్ హత్యాచారం కేసుపై సువోమోటోగా విచారణ చేసిన సుప్రీంకోర్టు ఈసంఘటనపై తీవ్ర వ్యాఖ్యలుచేసింది. ఘోరమైన, హేయకరమైన జగుప్సాకర సంఘటన అని రాష్ట్రయంత్రాంగం ఘోరంగా విఫలం అయిందని సర్వోన్నత న్యాయస్థానం కోల్‌కత్తాపోలీసులపై >>2

# తెలంగాణ తల్లి విగ్రహం డిసెంబరు 9న ఖాయం



సచివాలయం ఆవరణలోనే ఆవిష్కరణ

యేటా అదే రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు

విగ్రహం రూపంలో కొన్ని మార్పులు చేసే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు20:** సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాన సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సిఎం సూచించారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం సచివాలయం ఆవరణను ఆయన పరిశీలించారు. విగ్రహం ఏర్పాటు కోసం స్థలం,నమూనాపై అధికారులతో చర్చించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే వెల్లడించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా,సగౌరవంగా ప్రతిష్టిస్తామని ఇప్పటికే పలుమార్లు సిఎం స్పష్టం చేశారు. రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ విగ్రహ ఏర్పాటు అంశాన్ని సిఎం >>2

# 'రాజీవ్'ను టచ్ చేయగలరా?



మంగళవారం హైదరాబాద్‌లో రాజీవ్ జయంతి సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, ఇన్‌చార్జి దీపాదాస్ తదితరులు

కెటిఆర్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన సిఎం రేవంత్

ఆ విగ్రహం సచివాలయం వద్దే సముచితం

అధికారం పోయినా అహంకారం తగ్గని బిఆర్ఎస్ నేతలు

వారికి అధికారం ఇక కలే.. చింతమడకకే పరిమితం

రాజీవ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సిఎం రేవంత్, ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, డి.సిఎం భట్టి, సీనియర్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు20:** అధికారంలోకి వస్తే సచివాలయం ముందు ఏర్పాటు చేస్తున్న రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహంపై కొంత మంది సన్నాసులు ఇష్టం వచ్చినట్లు మాట్లాతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం అమరుడైన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయంల ముందు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా అహంకారం బలుపు తగ్గలేదని ధ్వజమెత్తారు. సెక్రటేరియట్ ముందు కెటిఆర్ వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకుందుమానుకుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమాజిగూడ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి >>2

## అధికారంలోకి రాగానే సచివాలయం వద్ద చెత్త తొలగిస్తాం

సిఎం రేవంత్! నా మాటలు గుర్తుంచుకోండి: కెటిఆర్ 7





జిహెచ్ఎంసి కమిషనర్‌గా

# ఆమ్రపాలి

దాన కిషోర్‌కు 'మూసీ' అదనపు బాధ్యత

ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** రాష్ట్రంలో ఐఎఎస్ అధికారుల బదిలీలు కొన సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ప్రభుత్వం ఆరుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి జిహెచ్ఎంసీ పూర్తి స్థాయి కమిషనర్‌గా ఆమ్రపాలి వ్యవహరించనున్నారు. హెచ్ఎండిఏ,మూసీ డెవలప్‌మెంట్,హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమె రిలీవ్ అయ్యారు. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దాన కిషోర్‌కు మూసీ రివర్ డెవలప్‌మెంటన కార్పొరేషన్ ఎండీగా అదనపు బాధ్యతలను అప్పగించారు. హెచ్ఎండీఏ మెట్రోపాలిటియన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జీసీఎల్) ఎండీగా అదనపు బాధ్యతలు >>2

# రాజధానికి 10 వేల కోట్లు

మౌలిక వసతుల కల్పనకు కేటాయింపు

మెట్రో పొడిగింపుతో మరింత వేగంగా అభివృద్ధి

మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు: మంత్రి ఉత్తమ్



తెలంగాణ క్రెడాయి సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబులు తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాల వలన హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అంతే కాకుండా నిర్మాణ రంగంలోనూ గణనీయమైన వృద్ధి కనిపిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ గోయింగ్ గ్లోబల్ అనే థీమ్‌తో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా(క్రెడాయ్) తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణరంగంలో జరుగుతున్న అభివృద్ధికనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు ఏకంగా పదివేల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, 162.కిలో మీటర్ల పొడవైన నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు, పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, హైదరాబాద్ మెట్రో రైలు, తాగునీటి సరఫరా వంటి ప్రపంచస్థాయి మౌళిక వసతుల ప్రాజెక్టులకు పునాది వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కృష్ణా, గోదావరి నదుల జలాలు హైదరాబాద్ ప్రజలకు తాగించిన ఘనత మాదేనన్నారు. ముచెచ్చర్ల వద్ద ఫ్యూర్ సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ , మెట్రో రైల్ విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన >>2



## ప్రభుత్వ సలహాదారుగా పోచారం

డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా గుత్తా అమిత్‌రెడ్డి 2



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రుటినీ

# సకాలంలో పూర్తి చేయాలి

ధరణి పెండింగ్ అప్లికేషన్లనూ త్వరగా పరిష్కరించండి

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని జిల్లాలో అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని రాష్ట్ర, రెవిన్యూ,హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ సంబంధించి దాదాపు 20లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకశ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే జిల్లాలో అదనపు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేసేలా చూడాలని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సర్వేనెంబర్ వారీగా సంబంధిత రెవిన్యూ గ్రామం, మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ లాండ్ పరిధిలోని కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3నెలల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వభూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి >>2



పరవళ్లు తొక్కుతున్న మూసీనది



హైదరాబాద్ పంజాగుట్టలో మంగళవారం వరదనీటిలో కార్లు

# భారీ వర్షాలతో మూసీ పరవళ్లు

వంతెన పై నుంచి పొంగిపొర్లుతున్న వరద

స్తంభించిన రాకపోకలు.. రవాణాకు తీవ్ర అంతరాయం

**బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** హైద్రాబాద్ జంట నగరాలతో పాటు చుట్టు పక్కల కురిసిన వర్షాలతో మంగళవారం ఉదయం నుం మూఈసి పరవళ్లు తొకుతూ ప్రవహిస్తుంది. మండలంలోని బీబీనగర్-భూదాన్‌పోచంపల్లి మండలాలను కలిపే రుద్రవెల్లి గ్రామ సమీపంలో గల బ్రిడ్జి పైనుంచి మూసీ పరవళ్లు తొకుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో రెండు మండలాలకు వెళ్లే మార్గం గుండా రాకపోకలు >>2

## మరో ఐదురోజులు వర్ష సూచన

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో 5రోజులు పాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందున >>2

# మరో ఆరేళ్లలో 'అమర్‌రాజా' నిర్మాణం

కంపెనీ చైర్మన్‌తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు20:** మరో ఆరేళ్లలో 'అమర రాజా' లీథియం ఆయాన్ బ్యాటరీ ప్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని, ఈ కంపెనీతో 3,500 ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని దివిటిపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న అమర్ రాజా లిథియం అయాన్ బ్యాటరీ ప్లాంట్ పురోగతిపై అధికారులు,నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి,కంపెనీ చైర్మన్ జయదేశ్ గల్లాతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కంపెనీ మూడు దశల్లో 16 గిగావాట్ల సామర్థ్యంతో లిథియ అయాన్ బ్యాటరీల ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు. రూ.9,500 కోట్ల పెట్టుబడితో మొదలైన ఈ కర్మాగారం మొదటి దశ ఇప్పటికే పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించిందని,ప్రస్తుతం 350 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన 262 ఎకరాల భూమిలో రెండు,మూడో దశ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అమర రాజా ప్లాంటు నుంచి జాతీయ రహదారి వరకు 3 కి.మీ. అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికపై భూసేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్లాంటుకు అవసరమైన 220 కిలోవాట్ల విద్యుత్ లైన్ నిర్మాణం,రోజుకు 5 మిలియన్ లీటర్ల(ఎంఎల్డీ) నీరు అవసరముండగా 1.5 మిలియన్ లీటర్ల నీటి సరఫరాకు సంబంధించిన పనులు సైతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో టిజిఐఐసి ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణ ఎలక్ట్రానిక్స్,ఎనర్జీ స్టోరేజీ డైరెక్టర్ వింగ్ కమాండర్ డాక్టర్ సూర్యకాంత్ శర్మ,అమర రాజా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య,ప్రెసిడెంట్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలో మంగళవారం ప్రధాని మోదీ, మలేసియా పిఎం అన్వర్ బిన్ ఇబ్రహీం సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న ఇరు దేశాల మంత్రులు

# రాజధానికి 10 వేల కోట్లు

>> గుర్తు చేశారు. ఈ తరహా ప్రాజెక్టులు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టైర్-2, టైర్-3 నగరాల్లో కూడా అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయని ఐవి గణనీయమైన అభివృద్ధిని సాధించగలవని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మకమైన ఆర్‌ఆర్‌ఆర్ తీసుకు రావడంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యపాత్ర పోషించారన్నారు. సదస్సులో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న క్రెడాయ్ సభ్యులు పాల్గొనడం అభినందనీయమన్నారు. తెలంగాణను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని క్రెడాయ్ సభ్యులకు ఉత్తమ్ భరోసా కల్పించారు. పట్టణీకరణ వేగంగా జరుగుతుందని, ఇప్పటికే 45.శాతం పట్టణ ప్రాంతాలుగా మారుతున్నాయన్నారు. అభివృద్ధిలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల పాత్రను ప్రశంసించారు. 29.వ, రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందడంను స్వాగిస్తున్నామన్నారు. ప్రపంచస్థాయిలో ఎదిగేందుకు తెలంగాణకు ఎంతో సమయం పట్టదని, రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న ప్రణాళికలను రూపొందిస్తుందని, రాష్ట్ర అభివృద్ధికి అవరోధంగా ఉన్న అడ్డంకులను తొలగించేందుకు సమిష్టిగా ముందుకెళ్తామన్నారు. పరిశ్రమలు లేవనెత్తిన ఆందోళనలపై ఆయన స్పందిస్తూ గ్రోత్ కారిడార్, పెరి అర్బన్ జోన్లలో బిల్డింగ్ కవరేజ్ పరిమితులు, వ్యవసాయ లేఅవుట్లు, జోనింగ్ నిబంధనలకు సంబంధించిన సమస్యలు న్యాయబద్ధమైనవని, వాటిని ఈ సమావేశంలో తీసుకుంటామన్నారు. కేవలం ఎనిమిది నెలల పాలనలోనే గణనీయమైన మార్పులు తెచ్చామని ఉత్తమ్ స్పష్టం చేశారు. పెను సవాల్‌గా మారిన నిరుద్యోగ సమస్యను సమిసిపోయేలా చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. నైపుణ్యం కలిగిన యువత కోసం విశ్వవిద్యాలయం నెలకొల్పడం జరిగిందన్నారు. తద్వారా ఈ సమస్యకు మార్గం సుగమం అవుతుందన్నా ఆశాభావంను వ్యక్తం చేశారు. స్టాంప్ డ్యూటీని తగ్గించడం, మాస్టర్ ప్లాన్‌ను సవరించడం వంటి అంశాలను అధ్యయనం చేస్తానని హామీనిచ్చారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు నిర్మాణ, రియల్ ఎస్టేట్ పరిశ్రమకు ఏది అవసరమో అది మా ప్రభుత్వం చేస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణకు అనుకూలమైన వాతావరణం, కాస్మో పాలిటన్ సంస్కృతిఅధిక యువత జనాభాను హైలైట్ చేసిన ఆయన వ్యాపార వృద్ధికి తోడ్పడటానికి ప్రభుత్వం పరిపూర్ణ శాంతి భద్రతలను, పారదర్శక పాలనతో పాటు ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను అందిస్తుందని హామీనిచ్చారు. పెట్టుబడులకు గ్లోబల్ డెస్టినేషన్‌గా హైదరాబాద్‌ను మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్, ఐజిబిసి జాతీయ వైస్ ఛైర్మన్ సి.శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్క్రూటినీ సకాలంలో పూర్తి చేయాలి

>> వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదురోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని నీటి వనరుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రూటినీని పూర్తి చేసి పరిష్కరించాలని తిరస్కరించిన దరఖాస్తులకు సరైన కారణాలు తెలియజేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్‌ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీనిపై జిల్లాలో ఆగస్టు 23, 24 తేదీల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించి ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శికి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుగా

# పోచారం

### డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా గుత్తా అమిత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు20: ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులయ్యారు. కేబినెట్ హోదాలో ఆయన్ను సలహాదారుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డిని రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది.

## కమిషనర్‌గా ఆమ్రపాలి

>> ఉత్తర్వులిచ్చింది. జిహెచ్ఎంసి అదనపు కమిషనర్‌గా ఉన్న కోట శ్రీవాస్తవ హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. పోస్టింగ్ కోసం వేచియున్న చహత్ బాజ్‌పాయ్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితుల య్యారు. నారాయణపేట్ అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

## డిసెంబరు 9న ఆవిష్కరణ

>> ప్రస్తావించారు. ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచి వాలయం ఆవరణను సిఎం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం,ఏరియా డిజైన్ ప్రణాళికలపై సిఎం అధికారులతో చర్చించా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి గతంలోనే నిర్ణయించారు. ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు జరుగుతా యని తెలిపారు. ఈ వేడుకలు సచివాలయం లోని అన్ని కార్యాలయాల్లో నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా,ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేసేందుకు కాంగ్రెస్ యత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా తుది రూపంలపై చర్చలు జరుగుతున్నాయని, ఆసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని గతంలో సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడించేలా భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని వివరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో కలిసి మరోసారి సెక్రటేరియట్ ఆవరణను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు.

# బాధ్యత బిఆర్ఎస్ పాలకులదే

>> పేర్కొంది. అక్రమ ఫోన్ ట్యాపింగ్‌ను కేంద్రం ఎన్నటికీ సమర్థించదని, ఇలాంటి నేరకలాపాలను ప్రోత్సహించదని కేంద్రం వెల్లడించింది. ఇలాంటి నేరం చేసిన పోలీసులకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రెండు కోట్ల రూపాయల జరిమానా వుంటుందని కేంద్రం తెలిపింది రాష్ట్రంలో వెలుగు చూసిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి హైకోర్టు నుంచి అందిన నోటీసులకు కేంద్రం మంగళవారం నాడు అఫిడవిట్ సమర్పించింది. ఈ అఫిడవిట్‌లో కేంద్రం అనేక విషయాలను వెల్లడించింది. ఫోన్ ట్యాపింగ్ అనేది అసాంఘిక శక్తుల విషయంలో తీవ్రమైన నేరాల్లో నింది దితులుగా వున్న వారికి సంబంధించి చట్ట పరిధిలో సంబంధిత ఉన్నతాధికారుల ముందస్తు అనుమతితో పరిమిత కాలం వరకు చేయాల్సి వుంటుందని, దీనిపై వుంటే గతని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి వివరించాల్సి వుంటుందని, ఇదే సమయంలో ఎవరి ఫోన్లు పడితే వారి ఫోన్లను ఇష్టానుసారం ట్యాపింగ్ చేయడం అంటే కుదరదని, ఇలాచేస్తే తీవ్రమైన నేరంగా పరిగణించాల్సి వుంటుందని కేంద్రం తన అఫిడవిట్‌లో తెలిపింది. తెలంగాణలో బిఆర్ఎస్ హయాంలో కొన్నేళ్ల పాటు సాగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ గురించి తమకు ఇటీవలే తెలిసిందని, దీనిపై ప్రస్తుత సర్కారు విచారిస్తున్న విషయం కూడా తెలిసిందని కేంద్రం పేర్కొంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ విచారణకు సహకరిస్తామని, కేసు విచారణలో సహాయం అందిస్తామని, ఇదే సమయంలో కేసుకు సంబంధించి హైకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీచేసినా దానిని అమలు చేస్తామని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్ విషయం ఇలావుంటే రాష్ట్ర సర్కారు కూడా ఫోన్ ట్యాపింగ్‌పై మరో అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ కేసు వెలుగు చూసింది మొద లుకుని ఇప్పటి వరకు సాగిన విచారణలోని అన్ని అంశాలను అందులో హైకోర్టుకు వివరించింది. ఫోన్ ట్యాపింగ్ గత మార్చి నెల మొదటి వారంలో వెలుగు చూడగా ఆ తరువాత ఒకరి తరువాత ఒకరుగా నలుగురు అధికారులు అరెస్టయిన విషయాన్ని, అంతకు ముందే ఈ కేసులో నిందితులుగా వుండి అమెరికాకు పారిపోయిన ఎస్ ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావులు అరెస్టుకు ఇంటర్‌పోల్ జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసులకు సంబంధించిన వివరాలను కూడా రాష్ట్ర సర్కారు హైకోర్టుకు నివేదించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ప్రభాకర్ రావు, మరో నిందితుడు శ్రవణ్ రావులను అమెరికా నుంచి భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర సర్కారు అఫిడవిట్‌లో వెల్లడించింది. వీరిద్దరిని వెనక్కు రప్పించి విచారిస్తే ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని విష యాలు వెలుగుచూసే వీలుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ కేసులో కేంద్రంతో పాటు రాష్ట్ర సర్కారు కూడా అఫిడవిట్ దాఖలు చేయడంతో దీనిపై తదుపరి విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది.

# 'రాజీవ్'ను టచ్ చేయగలరా?

>> విక్రమార్కలతో పాటు కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఎఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీ,మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మె ల్యేలు దానం నాగేందర్, శ్రీ గణేష్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,నగర మేయర్ విజయలక్ష్మీ, ఇతర కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసి న సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఎం రేవంత్‌రెడ్డి... సచివాలయం ముందు ఉండాల్సింది ఉద్య మం ముసుగులో తెలంగాణను దోచుకున్న వాళ్ల విగ్ర హం కాదన్నారు. అధికారంలోకి వస్తే రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామని మాట్లా డుతన్నారని, బిడ్డా మీకు అధికారం ఇక కలే... ఇక మీరు చింత మడకకే పరిమితం.. అని కెసిఆర్‌ను హెచ్చరించారు. చేతనైతే, దమ్ముంటే రాజీవ్‌గాంధీ విగ్రహం మీద చేయి వేసి(టచ్ చేసి) చూడండీ... వాళ్ల అంతు చూస్తాం అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా? పదేళ్ల తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వీళ్లు,ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థంలేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని బహిష్కరణ చేస్తుందని బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశాక... ఏ రోజు తొలగిస్తారో చెబితే తాము కూడా వస్తామని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు.

రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. జయంతి రోజే విగ్రహాన్ని ఆవిష్కరించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నామని,కానీ ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా వాయిద వేసుకున్నామని తెలిపారు. రాజీవ్‌గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అని చెప్పారు. ఆయన విగ్రహం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని వెల్లడించారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది, మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదన్నారు. సచివాలయం ముందు దొంగలకు,తాగుబోతులకు స్థానం లేదన్నారు.

రాజీవ్‌గాంధీ ఒక స్ఫూర్తి అని, దేశ యువతకు స్ఫూర్తి ప్రధాత రాజీవ్ గాంధీ అని, రాబోయే కొద్ది రోజుల్లో సచివాలయం ఎదురుగా పండుగ వాతావరణంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. 1980లోనే దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారని, దేశ యువతకు ఆయన స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. సౌత్ కొరియాలో ఒక యూనివర్సిటీలో 16 మందికి ఒలింపిక్స్ పతకాలు వచ్చాయని,అందుకే తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఒలింపిక్స్ లక్ష్యంగా మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐటీ రంగానికి పునాది వేసింది రాజీవ్‌గాంధీ అని, రాజీవ్ టెక్నాలజీని ముందుకు తీసుకువెళ్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు అక్రమించిన భూములు,చెరువులు, కుంటలు హైడ్రా ద్వారా తొలగించి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇవ్వబోతున్నామని తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని, ధరణి అంటే ధనవంతుల కోసం అనేలా గత పాలకులు తయారు చేశారన్నారు. అమెరికా,దక్షిణ కొరియా దేశాల్లో సిఎం రేవంత్‌రెడ్డి,ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు పర్యటించి రాష్ట్రానికి రూ.36వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. యంగ్ ఇండియా ప్రణాళికతో తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇచ్చిన భూములను తిరిగి వారికే ఇస్తామన్నారు.



రాజీవ్ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని వీర్‌భూమి వద్ద మంగళవారం నివాళులర్పిస్తున్న రాహుల్ గాంధీ

# మరో ఐదురోజులు వర్ష సూచన

>> ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్ట కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులు జిల్లా కలెక్టర్లును కోరారు. రాష్ట్ర కురుస్తున్న వర్షాలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వర్షాలతో పాటు ధరణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం, నూతన ఆర్ఓఆర్ చట్టం, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం అంశాలపై కూడా ఈ వీడియో కాన్ఫరెన్సులో సమీక్షించారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి రాష్ట్రంతో పాటు జిహెచ్ఎంసి పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాల వల్ల ఏవిదమైన ఇబ్బందులు కలుకుండా వివిధ శాఖల సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు అందరూ అప్రమత్తంగా ఉండడంతో పాటు, వాగులు, వరద ప్రాంతాల నుంచి ప్రజలు వెళ్లకుండా తగు నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఉధృతంగా పారే వాగులు వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి పర్యవేక్షించాలన్నారు. వర్షాల ఉధృతిని పరిగణలోకి తీసుకుని జిల్లాలకు పాఠశాలకు సెలవు దినంగా ప్రకటించుకునే విషయం జిల్లా కలెక్టర్‌ల నిర్ణయానికే వదిలివేస్తున్నట్లు సిఎస్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించుకోవాలన్నారు.

# భారీ వర్షాలతో మూసీ పరవళ్లు

>> స్తంభింపోయాయి. ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారు. సంఘటన స్థలానికి రెవిన్యూ, పోలీసు సిబ్బంది చేరుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ మార్గం ఉండి ప్రయాణించే ప్రయాణికులను పెద్ద రావులపల్లి, మక్త అనంతాం గ్రామాల మీదుగా పంపించారు. హైద్రాబాద్ జంట నగరాల్లో వర్షం పడిన రపతి సారి ఇలాంటి సంఘటనలు జరగడం పరిపాటిగా మారింది. గతంలో మక్త అనంతారం పెద్దరావులపల్లి కత్వపై నుం కూడా మూసీ ప్రవహిం చేది. ఈ మార్గాల మధ్య కూడా రాకపోకలు స్తంభించేవి కాగా మక్త అనంతారం పెద్ద రావులపల్లి గ్రామాల వద్ద గల కత్వల స్థానంలో బ్రిడ్జీల నిర్మాణం చేయడంతో ఆ సమస్య తగ్గిపోయింది. రుద్రవెల్లి కత్వపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. రుద్రవెల్లి వద్ద గత ప్రభుత్వం హయాంలోనే వంతెన నిర్మాణం జరగవలసి ఉండగా నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడి ఆలస్యంగా ఈ మధ్య కాలంలోనే తిరిగి నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణాలు పూర్తయితే రాకపోకలకు అంతరాయం కలిగే సమస్యకు తెరపడనున్నది. ఏది ఏమైనా బ్రిడ్జీ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేదీ : 21-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
విదియ సా.5.07,
పూర్వాభాద్ర రా.12.33,
వర్జ్యం ఉ.8.51-10.17,
దు.ఉ.11.54-12.45,
శుభసమయం : ఉ.5.30-6.15,
సా.5.20-6.00,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** కళాకారులు, రాజకీయ నాయకులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**మిథునం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగు పడుతుంది.

**కర్కాటకం :** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. సోదరుల కలయిక.

**సింహం:** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకవ చాలా అవసరం.

**కన్య :** సంతానానికి అన్ని విధాలా బాగుంటుంది. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** విద్యార్థులకు, నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**వృశ్చికం:** సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** పారిశ్రామిక, కళారంగాల లోని వారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం:** సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జాతీయ టాస్క్‌ఫోర్స్

>> ఆగ్రహం వ్యక్తంచేసింది. అల్లరిమూకలను ఆసుపత్రిలోకి అనుమతించడం, పైగా విధ్వంసం జరుగుతున్నా చర్యలు తీసుకోలేక పోవడం వంటివాటిని తీవ్రంగా పరిగణించింది. ఎన్టీఎఫ్ ఈ క్రింది మార్గదర్శకాలు అనుసరించాలని కూడాసూచించింది. లింగవివక్ష ఆధారిత హింసను చూడాలని, ఇంటర్న్‌లు, రెసిడెంట్; నాన్‌రెసిడెంట్ డాక్టర్లకు హుందాగా పని వాతావరణం ఉండేలా చూడాలని, అత్యవసర గదులకు అదనపు సెక్యూరిటీ,ఆయుధాలు తీసుకురాకుండా బ్యాగేజ్ స్క్రీనింగ్, పరిమితికి మించి రోగుల సహాయకులను అనుమతించ కూడదని, వైద్యులకు రెస్టారూమ్‌లు మహిళలకు వేరుగా ఉండాలని, ముఖకవళికల గుర్తింపుతో కూడిన బయోమెట్రిక్స్ ఉండాలని, ఆసుపత్రుల్లోని అన్ని ప్రాంతాల్లోను తగినంత లైటింగ్ ఉండాలని, అన్ని ముఖ్యప్రాంతాల్లోను సిసిటివి కెమేరాలు ఏర్పాటుచేయాలని, రాత్రి పదినుంచి ఉదయం ఆరు గంటలవరకూ వైద్యనిపుణులకు రవాణా సదుపాయం ఖచ్చితంగా ఉండాలని, సమస్యలు, ఫిర్యాదులు, సంక్షోభాల పరిష్కారానికి వర్క్‌షాపుల నిర్వహణ, త్రైమాసికంవారీగా ఆసుపత్రిలోని భద్రతపై సమీక్షలుచేయాలని, పోలీస్‌ఫోర్స్‌ను అదనంగా ఏర్పాటుచేయాలని, వైద్యసంస్థలకు పోష్ చట్టం వర్తించేవిధంగా ఐసిసి ఏర్పాటుకావాలని వైద్యనిపుణులకోసం అత్యవసర నెంబరు కేటాయించాలని ఆదేశించింది. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఆందోళనకారులపై దాడులు చేయడాన్ని సహించబోమని పోలీసులపైనా, ప్రభుత్వంపైనా నిరసనలు చేసినంతమాత్రాన వారిపై దాడులను ఉపేక్షించేదిలేదని హెచ్చరించింది. ఎట్టిపరిస్థితుల్లోను ప్రభుత్వ శక్తియుక్తులు వారిపై పనిచేయకూడదని సుప్రీం హెచ్చరికలు జారీచేసింది. ఎన్టీఎఫ్‌లో సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్ సారిన్, డా.నాగేశ్వర్‌రెడ్డి, డా.ఎం.శ్రీనివాస్, డాక్టర్‌ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్‌పూరి, డాక్టర్ సౌమిత్ర రావత్, ప్రొఫెసర్ అనిత సక్సేనా, ప్రొఫెసర్ పల్లవి సప్రే, డీన్ గ్రాండ్ మెడికల్ కాలేజ్ ముంబయి, ఎయిమ్స్ న్యూరాలజీ విభాగంనుంచి డాక్టర్ పద్మా శ్రీవాస్తవలను కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమించింది. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఆరోగ్యశాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్‌మిషన్ ఛైర్మన్; నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్‌లు కూడా సభ్యులుగా ఉంటారు. ఈనెల 22వ తేదీకల్లా ప్రగతినివేదిక అందచేయాలని సుప్రీం సిబిఐనిఆదేశించింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ మొత్తం 37 మంది నిందితులను అరెస్టుచేసారని, 50 ఎఫ్ఐఆర్‌లను నమోదుచేసినట్లు తెలిపారు.


## THE GOVERNMENT OF BODOLAND
Results of 20/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 101463
2nd Prize Rs.7000/- 02064
3rd Prize Rs.3500/-
13704 38450 46529 66113 66193
72889 80114 82908 84565 92443
4th Prize Rs.200/-
0060 0407 3015 3584 3977
5383 5751 7290 8307 9597
5th Prize Rs.100/-
0448 1184 1537 1546 4602
5132 5438 7134 8519 9780
6th Prize Rs.50/-
0095 1230 2827 4746 6760 8597
0150 1406 2888 4947 6805 8600
0179 1620 2912 4977 6846 8824
0331 1636 3014 5200 6974 9140
0348 1741 3205 5205 7107 9260
0396 2035 3405 5325 7268 9294
0530 2065 3473 5347 7319 9371
0589 2312 3484 5410 7411 9466
0606 2344 3532 5727 7546 9475
0618 2374 3633 5743 7566 9501
0674 2511 3723 5861 7633 9569
0785 2614 4134 6028 7635 9572
0834 2639 4229 6053 7780 9689
1000 2775 4275 6085 7843 9715
1018 2776 4465 6392 8073 9991
1045 2781 4613 6624 8300
1174 2805 4724 6688 8304

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 606877
2nd Prize Rs.7000/- 19992
3rd Prize Rs.3500/-
00190 15146 26395 31466 62603
65948 85834 91194 96960 99512
4th Prize Rs.200/-
0012 0290 0372 1608 2939
3459 6101 6574 7853 8534
5th Prize Rs.100/-
1031 1640 2731 3224 4348
5462 6119 8273 8510 9143
6th Prize Rs.50/-
0128 1812 3567 5683 7390 8681
0253 1835 3568 5746 7409 8771
0311 1878 3665 5779 7448 8850
0429 2028 3808 5853 7539 8880
0617 2113 3880 5930 7624 8935
0619 2223 3982 6297 7803 8967
0677 2440 4401 6374 7899 9028
0783 2454 4430 6462 8059 9267
0956 2480 4485 6561 8060 9348
1010 2520 4495 6573 8097 9473
1049 2656 4789 6657 8241 9574
1058 2850 4990 6664 8283 9589
1167 2903 5143 6841 8423 9607
1221 3112 5277 6857 8477 9775
1413 3160 5549 7167 8505 9912
1661 3243 5584 7365 8661
1693 3402 5632 7368 8666

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 098941
2nd Prize Rs.7000/- 09523
3rd Prize Rs.3500/-
05901 43847 52570 52753 63767
64514 66033 82850 92114 93982
4th Prize Rs.200/-
0146 1536 2096 2678 3602
5345 5878 6135 6669 9872
5th Prize Rs.100/-
0177 0270 1953 3018 3313
3341 3668 3881 6951 7524
6th Prize Rs.50/-
0083 2503 3896 5452 6271 8312
0195 2549 4012 5488 6570 8314
0562 2863 4094 5515 6642 8479
0620 3100 4152 5549 6887 8574
1252 3214 4252 5637 7243 8715
1271 3274 4423 5787 7708 8900
1293 3275 4507 5818 7747 8965
1296 3367 4522 5844 7922 8974
1470 3415 4824 5879 7926 9190
1474 3500 4938 5899 7937 9250
1707 3575 4980 5924 8024 9300
1735 3578 5106 5942 8067 9381
1829 3587 5227 5991 8172 9738
1850 3596 5232 6176 8220 9924
1958 3599 5347 6238 8262 9935
2402 3673 5394 6260 8263
2448 3812 5442 6268 8266

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 195289
2nd Prize Rs.7000/- 91233
3rd Prize Rs.3500/-
10182 11980 26607 30756 38242
55972 60015 78402 85021 96044
4th Prize Rs.200/-
0603 0734 2006 2805 3553
3683 4495 8589 8603 9435
5th Prize Rs.100/-
0344 2032 2250 2737 5542
6072 6110 6811 7182 8836
6th Prize Rs.50/-
0346 1567 2912 4998 6767 8612
0348 1631 2954 5118 6781 8859
0441 1650 3158 5335 7053 8948
0456 1719 3192 5389 7059 9123
0751 1773 3569 5494 7325 9368
0752 1838 3571 5659 7433 9418
0796 1839 3888 5727 7583 9423
0822 1974 3926 5730 7585 9443
0829 1975 3959 5864 7597 9446
0965 2125 4074 5917 7828 9569
1059 2170 4280 6128 7854 9633
1116 2208 4282 6364 8007 9659
1175 2290 4456 6375 8206 9907
1188 2315 4642 6387 8316 9932
1240 2492 4686 6449 8413 9939
1286 2536 4863 6551 8416
1390 2797 4869 6650 8531

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 741744
2nd Prize Rs.7000/- 09436
3rd Prize Rs.3500/-
12116 31502 31618 38259 43676
46406 50896 55138 56171 78851
4th Prize Rs.200/-
0562 2084 2889 3040 4387
4435 4570 6070 7425 9469
5th Prize Rs.100/-
0759 0875 1241 4119 5529
6283 7230 7751 8991 9003
6th Prize Rs.50/-
0249 2242 4194 5516 7333 8909
0368 2249 4339 5605 7371 9005
0423 2617 4382 5806 7374 9031
0449 2681 4455 5875 7415 9059
0459 2951 4478 5998 7518 9243
0543 3235 4506 6160 7681 9255
0557 3254 4521 6188 7726 9288
0858 3303 4608 6242 7737 9355
1009 3306 4688 6337 7771 9592
1035 3474 4691 6469 7938 9596
1529 3588 4740 6527 8119 9736
1791 3592 5002 6618 8258 9803
1870 3716 5055 6649 8345 9815
1894 3721 5177 6916 8630 9856
2009 3796 5238 6977 8646 9948
2012 3803 5243 7109 8815
2043 3957 5336 7287 8837

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 997943
2nd Prize Rs.7000/- 20747
3rd Prize Rs.3500/-
20872 37821 41793 43820 61703
64456 78473 78566 87268 96999
4th Prize Rs.200/-
2227 2333 2526 3461 4971
5410 7297 7422 8878 9058
5th Prize Rs.100/-
3012 4387 5163 5416 5629
6334 8462 8478 8787 8969
6th Prize Rs.50/-
0270 2580 4223 5869 6850 8595
0324 2795 4425 6015 6920 8640
0329 2877 4467 6091 6949 8698
0485 2897 4563 6095 7075 8715
0699 3015 4630 6120 7155 8844
1174 3102 4669 6127 7458 8893
1548 3243 4731 6152 7486 9090
1561 3395 4760 6208 7519 9096
1646 3471 4803 6268 7561 9142
1660 3539 4843 6341 7577 9143
1982 3604 4877 6424 7594 9240
2134 3688 4991 6428 7846 9330
2139 3717 5012 6517 7961 9336
2198 3984 5122 6528 8049 9702
2270 4141 5400 6542 8192 9901
2346 4151 5548 6661 8233
2508 4208 5819 6745 8490

## THE GOVERNMENT OF BODOLAND
Results of 20/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 869916
2nd Prize Rs.7000/- 84956
3rd Prize Rs.3500/-
05864 45441 59433 63895 70430
70699 79814 90116 90580 96180
4th Prize Rs.200/-
0005 0963 1124 2164 2725
3887 4833 6185 7234 7910
5th Prize Rs.100/-
0164 0662 0696 1341 3080
3686 4304 6409 7119 7979
6th Prize Rs.50/-
0109 1364 2982 5130 7241 8705
0128 1381 3160 5252 7363 8784
0212 1422 3197 5432 7399 8840
0224 1472 3222 5511 7477 8872
0295 1474 3393 5676 7553 8956
0453 1477 3583 6195 7603 9048
0619 1599 3627 6203 7768 9097
0723 1715 3689 6212 7785 9256
0742 1831 4046 6599 8137 9440
0834 1970 4157 6871 8228 9443
0844 2142 4277 6960 8342 9488
0873 2177 4453 6973 8380 9599
0913 2363 4599 7051 8398 9923
0973 2502 4622 7134 8409 9962
1133 2677 4652 7184 8455 9969
1148 2912 4867 7214 8469
1167 2930 4894 7216 8581

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 939331
2nd Prize Rs.7000/- 43822
3rd Prize Rs.3500/-
11248 21685 29175 41777 59052
81589 83617 85038 90062 91406
4th Prize Rs.200/-
0379 1143 3086 4550 6104
6144 6574 7951 8582 9202
5th Prize Rs.100/-
1076 1155 3287 4513 4521
7315 8655 8910 9038 9185
6th Prize Rs.50/-
0168 1843 3488 4866 6267 7690
0205 1853 3559 4880 6311 7773
0267 1944 3654 5093 6432 7940
0367 1986 3797 5196 6626 7947
0612 2128 3895 5292 6685 7975
0719 2206 4091 5405 6697 8353
0742 2234 4160 5407 6736 8471
0964 2733 4172 5472 6817 8533
1068 2829 4183 5488 6952 8760
1194 2952 4221 5584 7094 8880
1378 3113 4237 5826 7138 8888
1429 3131 4354 5934 7248 9246
1463 3245 4433 5960 7507 9305
1481 3248 4795 6085 7533 9471
1521 3413 4813 6134 7571 9806
1550 3437 4824 6137 7609
1765 3443 4865 6168 7631

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 346804
2nd Prize Rs.7000/- 54901
3rd Prize Rs.3500/-
00842 01010 05816 37436 45872
50106 53617 58684 67686 82960
4th Prize Rs.200/-
1274 1931 2351 2380 3198
4661 7068 7589 8248 9571
5th Prize Rs.100/-
1265 1403 1458 3530 3925
4164 4869 5827 5921 9101
6th Prize Rs.50/-
0143 1759 2987 4410 7198 8841
0253 1866 3379 4848 7297 8912
0415 1883 3512 4881 7505 8920
0485 1905 3536 4943 7517 8991
0596 1974 3567 4990 7522 9238
0646 2021 3578 4998 7569 9258
0819 2037 3706 5074 7696 9304
0891 2058 3812 5257 7791 9429
0921 2127 3848 5616 7819 9503
0943 2281 3941 5708 8016 9564
1229 2307 4000 6018 8103 9573
1348 2373 4059 6466 8243 9576
1388 2392 4073 6776 8528 9702
1397 2512 4169 6872 8544 9788
1452 2602 4194 7055 8582 9932
1533 2734 4270 7082 8625
1630 2809 4353 7155 8722

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 352146
2nd Prize Rs.7000/- 10687
3rd Prize Rs.3500/-
09294 25612 28142 33556 40331
43131 56161 74411 85273 88585
4th Prize Rs.200/-
1113 1494 3726 4808 5401
7201 7836 8187 8971 9442
5th Prize Rs.100/-
0580 0696 1047 1587 2681
2813 4631 8188 8372 9553
6th Prize Rs.50/-
0176 1716 2809 5279 6866 8621
0303 1775 3100 5319 7031 8661
0343 1906 3376 5385 7103 8673
0391 1998 3466 5470 7121 8871
0448 2040 3779 5540 7154 9051
0648 2061 3829 5546 7170 9160
0735 2080 3831 5730 7307 9287
0777 2228 4072 5780 7366 9451
0782 2331 4078 6273 7488 9507
0795 2341 4602 6409 7712 9518
0992 2455 4691 6441 7973 9711
1134 2495 4799 6531 8117 9717
1188 2601 4915 6532 8137 9733
1205 2602 4993 6534 8140 9774
1249 2657 5130 6551 8153 9872
1362 2694 5259 6620 8295
1692 2753 5274 6639 8325

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 598697
2nd Prize Rs.7000/- 87693
3rd Prize Rs.3500/-
19373 19842 21742 32483 32756
43189 54947 65363 65966 76456
4th Prize Rs.200/-
1275 2134 5074 5441 7261
7703 7781 8202 8530 9154
5th Prize Rs.100/-
0233 0242 3902 4563 4935
5536 6194 7739 9570 9605
6th Prize Rs.50/-
0071 1840 3997 5617 7446 8402
0250 2016 4025 5836 7466 8517
0401 2054 4137 5866 7570 8593
0512 2238 4368 5941 7588 8617
0651 2291 4562 6151 7657 8658
1027 2377 4573 6152 7698 8877
1033 2431 4599 6201 7765 8932
1044 2453 4871 6217 7803 9101
1076 2621 4917 6271 7815 9190
1140 2690 4922 6429 7969 9319
1144 2790 4928 6847 7985 9391
1199 2794 5049 6970 8055 9577
1325 3195 5156 6990 8108 9617
1391 3364 5173 7109 8261 9682
1652 3398 5359 7175 8332 9864
1689 3506 5439 7194 8335
1718 3596 5489 7417 8342

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 153327
2nd Prize Rs.7000/- 75917
3rd Prize Rs.3500/-
18209 29595 29730 31885 42634
53728 64949 75312 86650 97540
4th Prize Rs.200/-
1330 2021 2116 3570 4318
5892 7173 9223 9436 9843
5th Prize Rs.100/-
0329 2664 3219 3826 4308
5151 5961 6160 6462 8820
6th Prize Rs.50/-
0003 1776 3791 5144 6634 8873
0119 1979 3883 5198 7015 9029
0273 2050 3899 5253 7058 9038
0398 2354 4024 5297 7211 9103
0438 2430 4238 5400 7478 9228
0625 2451 4261 5524 7496 9233
0636 2584 4468 5578 7597 9276
0677 2602 4493 5640 7727 9317
0733 2680 4530 5777 7740 9507
0782 2824 4591 6011 7809 9557
0856 2885 4598 6116 7842 9591
1019 2968 4701 6118 7948 9738
1030 3109 4796 6435 8042 9768
1215 3273 4845 6489 8083 9828
1253 3534 4971 6498 8185 9895
1524 3646 5043 6599 8456
1586 3750 5112 6621 8798

# రాఖీ పౌర్ణమి.. రికార్డు స్థాయిలో ప్రయాణికులు

## ఆర్టీసీ బస్సుల్లో ఒక్కరోజే 63.86 లక్షల మంది ప్రయాణం

## 'మహాలక్ష్మి'ని వినియోగించుకున్న 41.74 లక్షల మంది మహిళలు

## సంస్థకు మొత్తంగా రూ.32 కోట్ల ఆదాయం

### ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రికార్డు స్థాయిలో 63.86 లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో 41.74 లక్షల మంది మహిళలు వినియోగిచుకున్నారని వెల్లడించారు. 21.12 లక్షల మంది నగదు చెల్లించి బస్సుల్లో ప్రయాణం చేశారని పేర్కొన్నారు. రాఖీ పర్వదినం రోజున రికార్డు స్థాయిలో రూ.32 కోట్ల ఆదాయం ఆర్టీసీకి వచ్చిందని, అందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ.17 కోట్లు, నగదు చెల్లింపుల ద్వారా రూ.15 కోట్ల ఆదాయం సంస్థకు సమకూరిందన్నారు. ఆర్టీసీ చరిత్రలో ఒక్క రోజులో ఇంతమొత్తం ఆదాయం ఎప్పుడూ రాలేదని స్పష్టం చేశారు. భారీ వర్షంలోనూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ కండక్టర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి పొన్నం అభినందించారు. ఆర్టీసీ మొత్తం సామర్థ్యాన్ని ఉపయోగించుకున్నామని, ఉద్యోగులు రాత్రి పగలు తమ సేవలను ప్రయాణికులకు అందించారని చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని రద్దీ ఉన్న రూట్లలో అదనపు బస్సులను నడిపించి ప్రయాణికులను తరలించడంలో విజయవంతం అయ్యారన్నారు.

**ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, ప్రయాణికుల ఆదరణకు కృతజ్ఞతలు : విసి సజ్జనార్**

రాఖీ పౌర్ణమి సందర్భంగా రికార్డు స్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన ఆర్టీసీ సిబ్బందిని సంస్థ ఎండి విసి సజ్జనార్ అభినందించారు. సోదర భావానికి ప్రతీక అయిన రాఖీ పండుగను త్యాగం చేసి మహిళామణులను సోదరుల దగ్గరికి చేర్చారని కొనియాడారు.

రక్షాబంధన్ సందర్భంగా ఆర్టీసీ బస్సులు రికార్డు స్థాయిలో 38 లక్షల కి.మీ.లు తిరిగాయని, సగటున 33 లక్షల కి.మీ.లు తిరుగుతుండగా సోమవారం అదనంగా 5 లక్షల కి.మీ.లు తిరిగాయ న్నారు. ముందస్తు ప్రణాళికతోపాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్ల రాఖీ పండుగకు ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూనే ఎక్స్‌ట్రామైల్‌లో భాగంగా సేవాతత్పరతను చాటడం అభినందనీయమన్నారు. టీజీఎస్ఆర్టీసీకి సహకరిస్తూ ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తున్న ప్రయాణికులకు ఈ సందర్భంగా సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్ముకాశ్మీర్‌లో తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ



**శ్రీనగర్, ఆగస్టు 20:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తొలి విడత పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ జారీచేసింది. దీనితో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసే ప్రక్రియ రేపటినుంచి ప్రారంభం అవుతోంది. ఇక అభ్యర్థుల నామినేషన్ గడువు ఈనెల 27వ తేదీతో ముగియనుంది. 28వ తేదీ నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 30వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణకు కూడా గడువు ముగుస్తుంది. తొలివిడత పోలింగ్‌సెప్టెంబరు 18న జరుగుతుంది. తొలి విడతలో 24 అసెంబ్లీ స్థానాలు, పంపోరి, త్రల్, పుల్వామా, రాజపోరా, జైనపురా, షోపియాన్, డిహెచ్‌పోరా, కుల్గాం, దేవసార్, దూర్ కోకెర్నాగ్(ఎస్టీ), పశ్చిమ అనంత్‌నాగ్, అనంత్‌నాగ్ శ్రీగుఫ్వారా, బిజ్బెహరా, షాంగాస్, అనంత్‌నాగ్ తూర్పు పెహల్గామ్, ఇంద్రవాల్, కిష్త్వార్, పెడ్డర్ నాగ్సెని, భద్రవాహ్, దోడా, దోడా పశ్చిమ, రాంబన్, బనిహాల్ స్థానాలకు ఈ ఎన్నికలు జరుగుతాయి. కాగా రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూలును ఈనెల 16వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 90 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీకి మూడు విడతలుగా పోలింగ్ జరుగుతుంది. సెప్టెంబరు 18న తొలివిడతపోలింగ్, సెప్టెంబరు 25వ తేదీ రెండో విడత, అక్టోబరు ఒకటవ తేదీ మూడో విడత తుదివిడత పోలింగ్‌జరుగుతుంది. నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు ప్రక్రియ జరుగుతుంది. దీనితో జమ్ముకాశ్మీర్‌లోసుప్రీంకోర్టు ఆదేశాలు అనుసరించి ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసినట్లవుతుంది. 2014లో జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి చిట్టచివరిగా ఎన్నికలు జరిగాయి. రెండోసారి అధికారంచేపట్టిన ప్రధాని మోడ జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి 370వ అధికరణాన్ని రద్దుచేసింది. ఈ అధికరణం రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. ఇప్పటికేఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్‌గాంధీలో జమ్ముకాశ్మీర్‌కువెళ్లి కాంగ్రెస్ కేడర్‌ను ఎన్నికలవైపు కార్యోన్ముఖులను చేసే కసరత్తులు వేగవంతం చేసారు.

# దేశానికి ఐటిని పరిచయం చేసిన రాజీవ్‌గాంధీ గొప్ప దార్శనికుడు

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం రాజీవ్ జయంతి సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఐటి, టెలికమ్యూనికేషన్స్, విద్య, వాణిజ్యం, రక్షణ తదితర రంగాల్లో ఆయన తెచ్చిన సంస్కరణలు దేశ ప్రగతిని పరుగులు పెట్టించాయన్నారు. నేడు ఐటి రంగంలో మనదేశం ప్రపంచంలోనే ఓ అగ్రగామిగా వెలుగొందడానికి ప్రపంచవ్యాప్తంగా ఐటి నిపుణులకు గొప్ప అవకాశాలు లభించడానికి రాజీవ్ ఏర్పరచిన భూమిక ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. అందుకే దేశం ఆయనను సమాచార విప్లవ పితామహునిగా కీర్తిస్తుందని తెలిపారు. జాతి నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత కల్పించేందుకు గాను ఓటు హక్కు కనిష్ట వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18కి తగ్గించడం, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ల అమలు వంటివి రాజీవ్ గాంధీ విజన్‌ను చాటుతాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆయన సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తూ వారికి నివాళి అర్పిస్తుందని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

## పంచాయతీల విలీనంపై మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన కేబినెట్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాత వార్త:** ఔటర్ రింగు రోడ్డుకు లోపల, పరిసర ప్రాంతాలను జిహెచ్ ఎంసిలో విలీనానికి సంబంధించి మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ అధ్యక్షతన సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఓఆర్ఆర్‌లోపల ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సి పాలిటీలు, ఓఆర్ఎస్ బయట సమీపంలోని గ్రామపంచాయతీలు, మున్సి పాలిటీలను విలీనానికి సంబంధించిన వివరాలను ఈ కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. గత వారం కవిత పిటిషన్‌పై విచారించిన సుప్రీం కోర్టు దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని సిబిఐ. ఈడీని ఆదేశించడం తెలి సిందే. అయి తే ఇందులో సిబిఐ మాత్రమే కౌంటర్ దాఖలు చేయగా ఈడీ దాఖలు చేయలేదు. కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు హాజరై తమకు మరింత గడువు కావాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ నెల 23వ తేదీలోపు కచ్చితంగా కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఈడీని ఆదేశించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో మంగళవారం జరిగిన విచారణపై బిఆర్ఎస్ శ్రేణులు ఆశతో ఎదురుచూసినా నిరాశ తప్పలేదు. కవితకు బెయిల్ వస్తుందని వారు ఎదురుచూసినా చివరకు విచారణ వాయిదా పడడంతో వారు నిరాశ చెందారు.

**కేజ్రీవాల్ కస్టడీ మరోవారం పొడిగింపు**

ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లోనే వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని ఢిల్లీ హైకోర్టు మరో వారం రోజులు పొడి గించింది. కేజ్రీవాల్ కస్టడీ ముగియడంతో జైలు అధికారులు మంగళవారం నాడు వర్చువల్ ద్వారా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్ రిమాండును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగించారు. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను రెండవసారి ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు సహా సుప్రీం కోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే.

# పిసిసి చీఫ్ తనకిస్తే ఒక హిస్టరీగా మారుతుంది

### మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తనకు పిసిసి చీఫ్ పదవి ఇస్తే ఒక హిస్టరీగా మారుతుందని మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. స్వాతంత్ర్యం భారతదేశంలో ఇప్పటి వరకు ఏరాష్ట్రంలో కూడా పిసిసి పదవి లంబాడాకు ఇవ్వలేదన్నారు. తాను మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నానన్నారు. సోనియాగాంధీ అంటే తనకు అపారమైన నమ్మకం ఉందన్నారు. తాను తెలంగాణ ఉద్యమకారుడినని, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించానని చెప్పారు. అధిష్ఠానం ఆదేశాలతో మానుకోట నుంచి ఎంపిగా పోటి చేసి గెలిచానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి లంబాడాలు ఎంతో కృషి చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 16 కోట్ల మంది లంబాడాలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్నారు.

# ప్రైవేటు రుణాలకు వడ్డీ రేటు ఖరారు

### మనీ లెండర్స్ యాక్ట్‌పై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** అధిక వడ్డీలతో రైతుల నడ్డి విరుస్తున్న ప్రైవేటు వ్యాపారులు, సంస్థల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. రైతులకు ఇచ్చే పంట రుణాలకు ఎంత వడ్డీని వసూలు చేయాలనే దానిపై రేటును నిర్ణయించనుంది. దీనికి సంబంధించి వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేయకుండా రైతులకు ఉపశమనం కలిగించేలా నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇందుకు గాను గతంలో రూపొందించిన మనీ లెండర్స్ యాక్ట్‌ను పగడ్బందీగా అమలు చేయడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం జాతీయ, గ్రామీణ బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పంట రుణాలకు వసూలు చేస్తుననవడ్డీ రేటు గరిష్టంగా 1.5 శాతం నుండి 2 శాతం కన్నా ఎక్కువకూడదనే ప్రాథమిక నిర్ణయం తీసుకోనుంది. కాగా రాష్ట్రంలో దాదాపు 69 శాతంకి పైగా రైతులు ప్రైవేటు అప్పుల పైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. బ్యాంకుల నుండి రుణాలు అందకపోవడం వల్లనే ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడటంతో దీన్ని అవకాశాంగా చేసుకుని వారు అధిక వడ్డీలు గుంజుతున్నట్లు గుర్తించింది. ఈ నేపథ్యంలో వివిధ బ్యాంకులతో పాటు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నుండి వివరాలు కూడా తెప్పించుకుంది.

# జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్‌సి మేనిఫెస్టో



**శ్రీనగర్, ఆగస్టు 20:** జమ్ముకాశ్మీర్‌లో తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేయడంతో రాజకీయ పార్టీలు కూడా తమ ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరంచేస్తున్నాయి. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాలన చేపట్టిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకుగాను తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఎన్సీ ఉపాధ్యక్షుడు మాజీ సీఎం ఓమర్ అబ్దుల్లా శ్రీనగర్‌లో తమ పార్టీ మేనిఫెస్టోను విడుదలచేసారు. 370వ అధికరణంతోపాటు, 35 ఎని పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టంచేసారు. వీటితోపాటుమరో 10 అంశాలు పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించారు. ప్రజాభద్రత చట్టాన్ని రద్దుచేస్తామన్నారు. రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేస్తామని చెప్పారు.

భారత్; పాక్ మధ్య నిలిచిపోయిన చర్చలను పునరుద్ధరిస్తామని, ఆర్థికంగా వెనుక బడిన మహిళలకు ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, మహిలలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాశ్మీరీ పండిట్లకు పూర్వ వైభవం తీసుకువస్తామని మేనిఫెస్టోలోప్రకటించారు.

పాస్‌పోర్టు సౌకర్యం సులభతరంచేస్తామని ఇక జాతీయ రహదారులపై ప్రజలనువాహనదారులను ఇష్టారీతిలో ఆపడం, తనిఖీలునిర్వహించడం వంటిఘటనలు నిరోధిస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. 90 స్థానాలున్న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. తొలివిడత స్థానాలకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసారు.

# ఇంటర్ అడ్మిషన్ల గడువు మరోసారి 31 తేదీకి పొడిగింపు

### ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటివరకు 84వేల విద్యార్థులు చేరిక

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకి రెండో విడత అడ్మిషన్లకి మరోసారి గడువు పొడిగించారు. ఇప్పటికే రెండు విడతలో గడువును ఒకసారి పొడిగించగా.. ఇప్పుడు రెండోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 84 వేల మంది విద్యార్థులు చేరారు. ఇంటర్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది. దాంతో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను జులై 31 కొనసా గిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకోగా.. అడ్మిషన్లకి ఎక్కువ విద్యార్థులు గడువు కోరుతున్నారని రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 20 వరకు పొడిగించారు. ఇప్పుడు గడువును మరోసారి ఈ నెల 31 వరకు అడ్మిషన్లు తీసుకోవడానికి గడువును పెంచినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తయి.. జూన్ 1 నుంచే క్లాసులను కూడా ప్రారంభించాయి. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మే 8న ఇంటర్ బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్‌ను జారీ చేసింది. మే 9 నుంచి జూన్ 30 వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించారు.

# గురుకుల ఉపాధ్యాయులకు బోధనేతర విధులు తొలగించాలి

### ప్రభుత్వ జీవిత బీమా పథకం అమలు చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పిఆర్‌జిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లోని ఉపాధ్యాయులకి బోధనేతర విధుల నుంచి విముక్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా(టీఎస్‌జీఎల్‌ఐ) స్కీమ్‌ను గురుకుల ఉద్యోగు లందరికీ కవర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలను కలిసి గురుకుల ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వేములు స్వప్న, పానుగంటి విజయ్ కుమార్ తదితరులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా స్కీమ్‌ను గురుకుల ఉద్యోగులందరికీ కవర్ చేయడానికి, వారికి, వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక భద్రత, మనశ్శాంతిని అందించాలని కోరారు.

గురుకులాల్లోని విద్యార్థుల మానసిక శ్రేయస్సును కాపాడేందుకు కేర్-టేకర్స్, ట్యూ టర్స్‌ను డిప్యూటీ వార్డెన్‌లు, మరియు ఎడ్యుకేషన్ సైకాలజిస్టులను నియమించాలని కోరారు. అన్ని గురుకుల సొసైటీలలో కామన్ బై-లాస్, కామన్ స్టాఫ్ ప్యాటర్న్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న టైమ్ టేబుల్‌ను రివైజ్ చేయాలని కోరారు. స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి సలహాదారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు తెలిపారు.

# గ్రూప్-1 మెయిన్స్‌కి స్పోర్ట్స్ కోటాలో ఇద్దరు అర్హులు

### ఫలితాలను ప్రకటించిన టిజిపిఎస్‌సీ

### సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం ప్రకటించిన కమిషన్

### అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకి సంబంధించిన ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) జులై 7న ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే స్పోర్ట్స్ కోటాలో మెయిన్స్‌కి అర్హత సాధించిన వారి ఫలితాలను అప్పుడు పెండింగ్‌లో పెట్టిన కమిషన్.. మంగళవారం ప్రకటించింది. వారు సమర్పించిన ఫామ్-1 ఆధారంగా సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం ఇద్దరు అభ్యర్థులను స్పోర్ట్స్ కోటాలో మెయిన్స్‌కి అర్హులుగా టీజీపీఎస్‌సీ ప్రకటించింది. వారిలో హాల్ టికెట్ నంబర్ 242401712 అభ్యర్థి ఇప్పటికే మెయిన్స్‌కి క్వాలిఫై అయినట్టు పేర్కొన్న కమిషన్ కార్యదర్శి.. మరో అభ్యర్థి 242402685 హాల్ టికెట్ ఉన్న అభ్యర్థి కూడా మెయన్స్‌కి స్పోర్ట్స్ కోటాలో అర్హత సాధించినట్టు ప్రకటించారు. మొత్తం స్పోర్ట్స్ కోటాలో 36 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం కేవలం ఇద్దరు మాత్రమే మెయిన్స్‌కి అర్హత సాధించినట్టు ప్రకటించారు. వారు అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించనున్న మెయిన్స్ పరీక్షలకి సంబంధించిన తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ ప్రకటనలో స్పష్టం చేసింది. జూన్ 9న రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 897 కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షకి 4,03,667 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,03,645 మందికి హాల్ టికెట్లను జారీ చేశారు. అందులో 3,02,172 మంది ప్రిలిమ్స్ పరీక్షకి హాజరయ్యారు. వారిలో 31,382 మందిని 1:50 నిష్పత్తిలో మెయిన్స్ పరీక్షలకి ఎంపిక చేశారు.

# మీ చెల్లెలు తీహార్ జైలుకు ఎందుకు వెళ్లింది?

### రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలపై మాట్లాడే అర్హత నీకులేదు

### కెటిఆర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఆగస్టు 20 :** నీ తండ్రి ఓ పాస్‌పోర్టు బ్రోకర్.. నీ చెల్లి కవిత తిహార్ జైల్లో చిప్పకూడు తింటుంది. నువ్వేమో ఫామ్‌హౌజ్‌లు, క్లబ్బులు, పబ్బుల్లో కేటీఆర్ చిందులు వేస్తే.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం ఇందిరా గాంధీ కుటుంబమని, అలాంటి అమర వీరుల విగ్రహాలపై సంస్కారం లేకుండా మాట్లాడు తున్న మాజీ మంత్రి కేటీఆర్‌కు ముందున్నది గడ్డుకాలమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్‌గాంధీ పేరును తొలగిస్తామని, రాష్ట్రంలో ఇందిరాగాంధీ విగ్రహాలు ఎక్కువైపోయాయని, మరో నాలుగేళ్ళలో అధికారంలోకి వచ్చాకా.. వాటిని తొలగిస్తామని అహంకారంగా మాట్లాడిన కేటీఆర్ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. దేశం కోసం రాజీవ్‌గాంధీ బాంబ్‌బ్లాస్ట్‌లో తన శరీరాన్ని ముక్కలు చేసుకున్నారని, అదే విధంగా ఆయన తల్లి మాజీ ప్రధాని ఇందిరాగాంధీని ఎల్‌టీటీ తీవ్రవాదులు పట్టపగలే కాల్చి చంపారని, దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేతల విగ్రహాల గూర్చి కేటీఆర్‌కు మాట్లాడే హక్కు లేదని హెచ్చరించారు. గత పదేళ్ళలో కేటీఆర్ కుటుంబం చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయని అన్నారు. కేటీఆర్ తండ్రి కేసీఆర్ గతంలో పాస్‌పోర్టు బ్రోకర్ అని, మానవ అక్రమ రవాణలో రాటుదేలారని ఘాటుగా ఆరోపించారు. అదే విధంగా కేటీఆర్ చెల్లెలు కవిత ఢిల్లీ మద్యం కుంభకోణంలో చిక్కి తిహాడ్ జైలులో ఊచలు లెక్కపెడుతుందని, ఇక బావ బామ్మర్దుల ఆటలు గురించి ప్రజలందరికి తెలుసునని, క్లబ్బులు, పబ్బులు, తైతక్కలు అన్ని తెలుసన్నారు. హైదరాబాద్‌లో గంజాయి డ్రగ్స్ దందా వెనకాల కేటీఆర్ కుటుంబం హస్తముందని ఘాటుగా ఆరోపించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాల గురించి కేటీఆర్ మరోసారి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు తరమికొడుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, పీసీసీ సభ్యులు మహ్మద్ ఆలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ముబారక్ ఖాన్, ప్రవీణ్, ఇంజమూరి గోపాల్, మానపాటి ప్రదీప్ కుమార్, లింగారెడ్డి గూడ అశోక్, ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంటర్నల్ స్లైడింగ్‌కు అవకాశం

### 24న సీట్ల కేటాయింపు.. రీయింబర్స్‌మెంట్ అవకాశం

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల కేటాయింపు పూర్తయింది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఈ నెల 17తో ముగిసింది. ఇప్పుడు కాలేజీల్లో చేరిన విద్యార్థులు తాము చేరిన కాలేజీల్లో ఇతర బ్రాంచ్‌ల్లోకి మారడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. నేడు(బుధవారం), రేపు(గురువారం) రెండు రోజులపాటు ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. ఇంటర్నల్ స్లైడింగ్ చేసిన విద్యార్థులకి ఈ నెల 24న సీట్ల కేటాయింపును చేయనున్నారు. ఇతర బ్రాంచ్‌ల్లో సీట్లు పొందిన విద్యార్థులు కొత్త బ్రాంచ్‌ల్లో చేరడానికి ఈ నెల 24, 25 తేదిల్లో అవకాశం కల్పించారు. ఇంటర్నల్ స్లైడింగ్‌కి కన్వీనర్ కోటాలో అనుమతి ఇస్తున్నందున.. కొత్తగా కోర్సులో చేరే విద్యార్థులకి రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్ సెట్-2024కి సంబంధించిన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలోని కన్వీనర్ కోటాలో ఉన్న సీట్లలో 81,904 సీట్లను మూడు విడతల్లో కేటాయించారు. మూడు విడతల్లోనూ సీటు పొందిన విద్యార్థులు ఇప్పటికే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి.. ఈ నెల 17 నాటికే వారు సీటు పొందిన కాలేజీల్లో చేరారు. రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,904 సీట్లను కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

### ఎస్పీడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా గాలులతో కూడిన భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలోని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని దక్షిణ తెలంగాన విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఇప్పటికే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే యుద్ధప్రాతిపదికన వాటి పనులు చేసి పునరుద్ధరిస్తున్నారని చెప్పారు.

వర్షాలు, గాలలతో ఎక్కడైనా విద్యుతన సరఫరాలో అంతరాయాలు, లేక అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు 1912 లేదా జిల్లా, సర్కిల్ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన నం.19-2024**
**తేది: 19.08.2024**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్ / సమన్వయం/ గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**ముగింపు తేదీ & సమయం: 12.09.2024 15:00 గం.**

క్ర.సం.: 01 టెండర్ నం.: Engg-GTL-West-1685 పని వివరణ: గుంతకల్ డివిజన్: జోనల్ పీస్ పని కాంట్రాక్ట్- CRS/TPTY-జోన్‌లో 01.07.2024 నుండి 30.06.2025 కాలానికి పనులు నిర్వర్తించుట. వర్క్ షాప్ యొక్క బయట CRS కాలనీలు కలుపుకొని మరియు అన్ని సర్వీస్ భవనాలు, సంక్షేమ భవనాలు మరియు ఇతర భవనాలు. ప్రకటిత విలువ: (రూ): 9625000.00 బయానా (రూ): 192500.00

క్ర.సం.: 02 టెండర్ నం.: Engg-GTL-West-1686 పని వివరణ: గుంతకల్ డివిజన్: జోనల్ పీస్ పని కాంట్రాక్ట్- జోన్‌లో 01.07.2024 నుండి 30.06.2025 కాలానికి పనులు నిర్వర్తించుట. క్యారేజి మరమ్మతు షాప్ నిర్వహణ Dy.CMM/స్టోర్స్ కలుపుకొని, వర్క్ షాప్ లోపల CRS/TPTY వద్ద. ప్రకటిత విలువ: (రూ): 12500000.00 బయానా (రూ): 212500.00

ఏ సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్, పనులు, గుంతకల్
A1074 PUB/0831

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I**
3rd Floor, Treveni Complex, Palace Heights Hotel Building, Abids, Hyderabad-1

**O.A. No. 267 of 2024**

**Between:**
**State Bank of India, SARB-II, Chikadpally** .... **Applicant**
**AND**
**M/S Matha Filling Station and two Others** .... **Defendants**

**To,**
**Smt. Chinta Nithisha, W/o. Rahul Vinod,** D/o. Samba Murthy, H.No.1-49, 3rd Floor, Near Gandhi Statue, Hyderaguda, Attapur, K.V. Rangareddy District, Telangana-500048. **(Defendant No.3)**

Take notice that the Applicant-bank has filed a case for recovery of **Rs.32,82,898/-** from you with further interest and costs. The notices sent to you were returned un-served. The Hon'ble Tribunal ordered the present paper publication under substitute of service of notice.

Take notice that the above case is posted on **23-09-2024 at 10.30 a.m.** for your appearance in person or through Advocate, failing which the case will be determined in your absence.

Notice issued as per the orders of the Hon'ble Tribunal, dated **14.08.2024**

**Hyderabad** **Sd/- Registrar,**
**Date: 20.08.2024** **Debts Recovery Tribunal-I**

వార్త

దారిద్ర్యం రక్కసి పాదాల కింద అణగారిపోయిన వారి నైపుణ్యం అంత సులభంగా ప్రజ్వరిల్లదు.

-జెవెనిల్

# నిస్పృహలో యువజనం


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీ యువకులే దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు అసంతృప్తి, నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగినట్టు ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలికి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టంచేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు, ఫలితాలు ఎప్పుడు వస్తాయో అర్థంకాదు. పరీక్షలు రకరకాల కారణాలతో రద్దు కావడం, వాయిదాలు పడడం, మరింత ఇబ్బందులపాలు చేస్తున్నాయి. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహముంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. మొన్న ముంబయిలో చిన్న ఉద్యోగాలకు ప్రకటనలు వస్తే వేలాది మంది క్యూ కట్టారు. ఎందరో పట్టభద్రులైన యువతీయువకులు గ్రామాల్లో రోజువారి కూలీకి పోతున్నారు. అక్కడ వారి స్వగ్రామాల్లో నామోషిగా భావించేవారు నగరాలకు చేరుకొని రాత్రిపూట కూలిపని చేస్తున్నారు. ఇకపోతే మెడికల్ ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీబాట పడుతున్నారు. ఇందుకోసం తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్న వారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటివరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరు ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు,వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇటీవల అమెరికా, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో పరిస్థితులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. ఐటి రంగంలో ఏర్పడిన సంక్షోభం అక్కడికి వెళ్లినవారు ఉద్యోగాలు లేక సకల అవస్థలు పడుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయినా ఆయా దేశాలకు వెళ్లడానికి ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. ఇక దేశంలో నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. యువజనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఆ ఉపన్యాసాలు, చేస్తున్న ప్రకటనలను పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆశ్చర్యాన్ని గొలిపేలా పయనిస్తున్నదనిపిస్తున్నది. ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించినా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నాఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువత, నగరాల్లోని యువత కుల, మత,వర్గ, బేధాలని లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయి.ఇవి పాలకులకు తెలియవంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన అర్హులకు అందడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా ఏ మేరకు అర్హులకు చేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి.ఇటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హుల పాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ప్రధానంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నిర్దిష్టకాల పరిమితి, పరీక్షలు ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ పథకాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి చేయాలి.

నేను చెప్పవలసింది ఏదో ఉంటే తప్ప నా పెదవులను విప్పను. నాకు ఏదైనా గౌరవం ఉందంటే అందువల్లనే.



స్టీవెన్ సన్

ఇంద్రియపరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగతెంపులు చేసుకుంటాడో అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.



రమణ మహర్షి

# బంగ్లా సంక్షోభానికి పరిష్కారం దొరికేనా!

**భారతదేశాన్ని దెబ్బతీయడానికి భారత్ అనుకూల బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు లాంటి దేశాలలో సంక్షోభాలకు చైనా కారణమనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో భారత్ దక్షిణాసియాలో మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకి అప్పగించకపోవడం వల్లనే అమెరికా నా ప్రభుత్వంపై కక్ష కట్టిందని బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అన్నట్లుగా వార్తలు కూడా వచ్చాయి. ఏదిఏమైనా బంగ్లా మంటలలో అమెరికా, చైనా, పాకిస్థాన్ దేశాలతోపాటు ఐఎస్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలు ఆజ్యం పోశాయనే అనుమానాలు బలపడుతున్నాయి.**



డాక్టర్ తిరునహరి శేషు

దక్షిణాషియాలో మరొక దేశం సంక్షోభంలో చిక్కుకుపోయింది. రెండు సంవత్సరాల క్రితం ఆర్థిక సంక్షోభంతో శ్రీలంక అధ్యక్షుడు గోటభాయే రాజపక్ష అధ్యక్ష భవనంపై ప్రజలు తిరుగుబాటుతో ఏవిధంగా దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడినాయో బంగ్లాదేశ్‌లో కూడా రిజర్వేషన్ల కోటా ఉద్యమం కాస్త ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారి డాకా మార్చితో బంగ్లాదేశ్ అధ్యక్ష భవనం ఘనపై ఉద్యమకారుల తిరుగుబాటుతో 15 సంవత్సరాలుగా ప్రధానమంత్రిగా పనిచేస్తున్న షేక్‌హసీనా దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశం నుండి పాకిస్థాన్‌ఎలా వేరుపడిందో 1971లో అప్పటి భారతప్రధాని ఇందిరాగాంధీ సహకారంతో బంగ్లా విముక్తి పోరాట నేత షేక్ ముజబుర్ రెహమాన్ నేతృత్వంలో పాకిస్థాన్ నుండి తూర్పు పాకిస్థాన్ వేరుపడి బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఏర్పడింది. 17కోట్లకుపైగా జనాభా ఉన్న ఈ దేశం గత 50సంవత్సరాలలో సైనిక పాలన, రాజకీయ అస్థిరత, పేదరికం లాంటి ఎన్నోసవాళ్లని ఎదుర్కొని షేక్‌హసీనా రెండోసారి 2009లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజకీయ ఆర్థిక సుస్థిరతవైపు అడుగులు వేస్తున్న తరుణంలోనే బంగ్లాదేశ్ సంక్షోభంలో చిక్కుకోవటం ఆ దేశానికి పెద్ద ఉపద్రవంగానే చెప్పాలి. ప్రస్తుత బంగ్లాసంక్షోభానికి కారణం బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో పాల్గొన్న కుటుంబాలకి వారి వారసులకి 30శాతం రిజర్వేషన్ల కోటా అని భావిస్తున్నప్పటికీ దాని వెనుక ఉన్న పరిణామాలపై కూడా అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 1972లో బంగబంధు షేక్ ముజబుర్ రెహమాన్ కల్పించిన 30 శాతం రిజర్వేషన్ల కోటాని 2018లో షేక్ హసీనా ప్రభుత్వం రద్దు చేసింది. కానీ బంగ్లా విముక్తి ఉద్యమకారుల వారసులు 2021లో డాకా హైకోర్టుకు వెళ్లడంవలన 2024 జూన్ 5న రిజర్వేషన్లు రద్దు చేయడం చట్టవిరుద్ధమని డాకా హైకోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల నుండి ప్రారంభమైన కోటా వ్యతిరేక ఉద్యమానికి దేశంలోని ప్రధాని ప్రతిపక్షాలైన బంగ్లా నేషనలిస్ట్ పార్టీ, జమాతేఇస్లాం పార్టీల మద్దతుతో దేశంలో అల్లర్లు ప్రారంభమవటం వందలాది మంది చనిపోవడం జరిగింది. బంగ్లాదేశ్‌లో అల్లర్లకు కారణమైన కోటాని సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్లను 56 శాతం నుండి ఏడు శాతానికి తగ్గించి 93 శాతం ఉద్యోగాలు ప్రతిభఆధారంగా నియమిస్తాని చెప్పినా, బంగ్లా విముక్తి ఉద్యమకారుల వారసుల రిజర్వేషన్ కోటాని 30 శాతం నుండి ఐదు శాతానికి తగ్గించినా ఆందోళనకారులు ఎందుకు ఆందోళన విరమించలేదనే విషయాన్ని గమనించాలి. ఇండియాకి అనుకూలంగా వ్యవహరించే షేక్ హసీనా 2024 జనవరిలో ఐదోసారి అధికారం చేపట్టిన తర్వాత ఇండియా బాయికాట్ వెనుకాల కోటా ఉద్యమం వెనకాల పాకిస్థాన్ చైనా లాంటి దేశాలు ఐఎస్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2009లో రెండవసారి అధికారం చేపట్టిన షేక్‌హసీనా దేశంలో రాజకీయ సుస్థిరతను సాధించడంలో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంలో విజయం సాధించారనే చెప్పాలి. రిజర్వేషన్ల కోటా అవామీ లీగ్‌పార్టీ కార్యకర్తలకి ఉపయోగ



పడుతున్నాయనే అభిప్రాయలు యువతలో కలగటం, రిజర్వేషన్ల కోటా ఉద్యమాన్ని అంచనావేయడంలో షేక్ హసీనా వైఫల్యం, నియంతృత్వంగా వ్యవహరించడం ప్రత్యర్థి పార్టీలు, హక్కుల కార్యకర్తల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం ముఖ్యంగా తన ప్రధాన ప్రత్యర్థి బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ నాయకురాలు మాజీ ప్రధాని బేగం ఖలీదా జియాని అవినీతి ఆరోపణలతో జైలుపాలు పచేయడంతో షేక్ హసీనాపై దేశంలో వ్యతిరేకత పెరిగి సంక్షోభానికి దారితీసింది. షేక్ హసీనా ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిన తర్వాత దేశం మిలటరీ నియంత్రణలోకి వెళ్లిన తరువాత కూడా అల్లర్లు కొనసాగాయి. బంగ్లాదేశ్ మిలటరీ బేగం ఖలీదా జియా నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావించింది. కానీ రిజర్వేషన్ల కోటా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న డాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు నాహిద్ ఇస్లాం లాంటి విద్యార్థులు మిలటరీ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ 2006లో నోబెల్ బహుమతి పొందిన మహమ్మద్ యునెస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు తలొగ్గి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలో 15 మంది మంత్రులుగా తాత్కాలిక ప్రభుత్వం బంగ్లాదేశ్‌లో ఏర్పాటు అయింది. మంత్రులలో కోటా ఉద్యమానికి నాయకత్వం వహించిన డాకా విశ్వవిద్యాలయం సోషియాలజీ విద్యార్థి నాహెదె ఇస్లాంకి కూడా మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. బంగ్లాదేశ్ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేసి స్వయం సహాయక బృందాలకు సూక్ష్మ పరపతిని అందచేయడం ద్వారా పేదరిక నిర్మూలనకి ప్రయత్నం చేసి నోబెల్ శాంతి బహుమతి పొందిన మహమ్మద్ యునెస్ ఎంత మేరకు బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను చక్కబెట్టగలరు, రిజర్వేషన్ల కోటా సమస్యపై ఏ విధమైన పరిష్కారం చూపగలుగుతారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు భారతదేశంపై చూపెడతాయనడంలో సందేహం లేదు. భారత్ బంగ్లా ద్వైపాక్షిక సంబంధాలపైన,వాణిజ్య సంబంధాలపైన బంగ్లా పరిణామాలు ప్రభావం పడుతుంది.బంగ్లా మిలటరీ చీఫ్ వాకర్ ఉజ్ జమాల్, బేగం ఖలీదాజీయాలు పాకిస్థాన్, చైనా అనుకూలురు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్‌తో సంబంధాలు ఎలా ఉండబోతున్నాయనే చర్చ కూడా జరుగుతుంది. బంగ్లాదేశ్‌లో దరిదాపు కోటిన్నర మంది భారతీయులు 7.5శాతం ఉన్నారు. బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం రాజీనామా చేసిన తరువాత బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులపై పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయి. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్నటువంటి దాడుల నుండి వారికి రక్షణ కల్పిస్తామనే హామీ కూడా ఇచ్చారు. బంగ్లాదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి భారతదేశం సహకరిస్తుందని మోడీ హామీఇచ్చారు. కాటన్,ఆహార ఉత్పత్తులు,జూట్, చేపలు లాంటి వాణిజ్యంపై బంగ్లా పరిణామాలు ప్రభావం చూపుతున్నాయి. దక్షిణాసియాలో బంగ్లాదేశ్ భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు రక్షణపరంగా వ్యూహాత్మక అనుకూల భాగస్వామి కూడా. భారతదేశాన్ని దెబ్బతీయడానికి భారత్ అనుకూల బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు లాంటి దేశాలలో సంక్షోభాలకు చైనా కారణమనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో భారత్ దక్షిణాసియాలో మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకి అప్పగించకపోవడం వల్లనే అమెరికా నా ప్రభుత్వంపై కక్ష కట్టిందని బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అన్నట్లుగా వార్తలు కూడా వచ్చాయి. ఏదిఏమైనా బంగ్లా మంటలలో అమెరికా, చైనా, పాకిస్థాన్ దేశాలతోపాటు ఐఎస్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలు ఆజ్యం పోశాయనే అనుమానాలు బలపడుతున్నాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చి పౌర జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా మహ్మద్ యునెస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ●

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్యం, కౌమార, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికైనా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది అని తెలుగులో ఒక సామెత ఉంది.పండిపోయిన చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడి పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నాగతే కదేఅని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం,యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తి తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరిదశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి మనిషి శరీరం రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికిచేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగుపెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసిఉంటారు.పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘసెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికి ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా యేటాఆగస్టు 21న అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్‌డే జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఇప్పుడు 60యేళ్ల వయసును కలిగిఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60 యేళ్లు ఆపైబడి వయసు కలిగిఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతిముగ్గురు వ్యక్తుల్లో ఒకరుముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చేకృషిలో వ్యక్తులూ, సమాజపు పునరంకింతం అయ్యేందుకు గాను ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను,కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతిఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరంకాదు.వృద్ధాప్యం అన్నది శారీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవైయేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికిపైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్యసదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదేస్థాయిలో అధికమవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మందివృద్ధులు ఉన్నదేశంగా చైనా మొదటి స్థానంలోఉంది. ఇక్కడ 60యేళ్లకుపైబడినవారు 16.7 కోట్ల మంది, 80యేళ్లకుపైబడిన వారు పదిలక్షల మంది ఉన్నారు. 80 యేళ్లకుపైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30శాతం మంది 60 యేళ్లు పైబడిన వారున్నారు. 2050నాటికి 64దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయట. అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురవుతున్నారు.'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారిపిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమపూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్యసమస్యలే కాదు ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 యేళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవసారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ●

# లైంగిక కుంభకోణాలతో తలవంపులు!



అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల కాలంలో కొందరు రాజకీయ నేతల శృంగారాలకు సంబంధించిన విషయాలువెలుగు చూడడం ప్రజలలో చర్చనీయాంశమైంది. ఇది నిజమని రుజువైతే వారికే కాదు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ కూడా అప్రతిష్టపాలవుతుంది.గతఅనుభవాలను గమనిస్తే సెక్స్ కుంభకోణాల కారణంగా అనేక మంది రాజకీయ నాయకుల జీవితాలు చిందరవందరమయ్యాయి. స్త్రీ స్వేచ్ఛగా పురుషునితో సమానంగా జీవించవచ్చునని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కొంతమంది తమకు ఇష్టం వచ్చిన రీతిలో వారు వ్యాఖ్యానాలు చేస్తూ స్త్రీ, పురుష సంబంధాన్ని, భార్యభర్తల అనుబంధాన్ని అవహేళన చేస్తున్నారు. మానసిక దుర్భలత్వంతో వ్యవహరించిన ఇటువంటి అంశాలను కూడా రాజకీయంలో భాగంచేయాలని కొంతమంది నేతలు ప్రయత్నించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గతంలో కర్ణాటక అసెంబ్లీ నీలి చిత్రాలు చూస్తూ పట్టుబడిన సంఘటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఒకరు సంఘటనను ఖండించడానికి బదులుగా 'నీలి చిత్రాలు మీఇంట్లో చూడటం లేదా'అంటూ తాము చేసిన తప్పును మొత్తం సమాజానికి ఆపాదించడం ద్వారా నిస్సిగ్గుగా ప్రయత్నం చేశారు. నైతికసూత్రాలు, భారతీయత గురించి నిత్యం జపంచేసే భారతీయ జనతా పార్టీ నేతలు ఈవ్యవహారంపై మౌనం వహించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాలతో పోల్చుకొన్నప్పుడు భారతదేశంలో సెక్స్ కుంభకోణాలు తక్కువేఅయినప్పటికీ, ఏదేశంలో అయి నా సెక్స్ కుంభకోణంలో చిక్కుకొన్ననేతలు మాత్రం భారీ మూల్యమే చెల్లించాల్సివస్తోంది. సెక్స్ కుంభకోణాలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిననేతలు కొందరైతే వారి కుటుంబ సభ్యుల సెక్స్‌కుంభకోణం కారణంగా నష్టపోయిననాయకులు మరికొంత మంది ఉన్నారు. భారతదేశం చరిత్రలో దళిత వర్గాల నుంచి ఒకరు తొలి ప్రధానమంత్రి పదవి స్వీకరిస్తారని భావిస్తున్న తరుణంలో ఆయన కుమారుడు ఒక మహిళతో శృంగారం జరుపుతున్నట్టు ఒక మాసపత్రికలో వచ్చిన వార్త దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది.ఆయన ప్రధానమంత్రి కాలేకపోవడానికి ఇతరత్రా రాజకీయ కారణాలతోపాటు కుమారునిపై సెక్స్‌పరంగా వచ్చిన ఆరోపణలు కూడా ఒక కారణంగా రాజకీయ పరిశీలకులు విశ్లేషించారు. 1998లో నాటి ఒడిశా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు తమను లైంగికంగా వేధించినట్టు ఇరువురు మహిళా ఉద్యోగినులు చేసిన ఆరోపణలు ఆయన వ్యక్తిగత జీవితంలో మాయని మచ్చగానిలిచింది. ఉత్తరప్రదేశ్ మాజీముఖ్యమంత్రి ఒకరు 2009లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా పనిచేస్తూ రాజ్‌భవన్‌లోనే అనైతిక శృంగార కార్యంలో ఉండగా తీసిన వీడియో టెలివిజన్‌లో ప్రసారం కావడంతోఆయన పదవికి రాజీనామా చేశారు. ఇక విదేశాలలోరాజకీయ నాయకుల శృంగార జీవితాలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం కలిగించాయి.1992లో నాటి అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ తన కార్యాలయ ఉద్యోగిని మోనికా లెవెన్స్‌కీ జరిపిన రాసలీలకు ఆయన రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా భారీగా మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 2011లో సంవత్సరంలో ఒక మహిళకు అర్ధనగ్నంగా ఉన్న మరో మహిళ ఫోటో పంపిన ఘటన నేపథ్యంలో చెరిస్‌లీఅనే అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2008లో న్యూయార్క్ గవర్నర్‌గా పనిచేసిన ఎలోట్ స్పిట్జర్ వేశ్యలకు వేలడాలర్లు ఖర్చుచేసినట్టు వచ్చిన ఆరోపణలకుగాను పదవికి రాజీనామా చేశారు. అమెరికాతోపాటు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో రాజకీయ నేతలు సెక్స్ కుంభకోణాల కారణంగా అభాసుపాలయ్యారు.రాజకీయ నాయకుల చీకటి కోణాలను వెలుగులోకితెస్తూ వారి జీవితాలపై అనేకసినిమాలు కూడా రూపొందాయి. బెల్లంచుట్టూ ఈగలు మాదిరిగా అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులచుట్టూ అనేకమంది చేరతారు. రాజకీయ నాయకులకు ఏ మాత్రం తీసిపోని విధంగా అనేక మంది అధికారులు కూడా సెక్స్ కుంభకోణాలలో చిక్కుక్కొని కోర్టులచుట్టూ తిరగడమేకాకుండా ఉద్యోగాలు కూడాపోగొట్టుకొన్నారు. తమ వద్దకు చేరే వారిలో స్వార్థంతో వచ్చేవారితో పాటు సహాయం కోరివచ్చే సామాన్యులు ఉంటారు. వచ్చే వారు ఎటువంటి వారైనా నాయకత్వస్థానంలో ఉన్న నేతలు విచక్షణతో వ్యవహరించాలి. అందుకు భిన్నంగా తమవద్దకు వచ్చిన అమాయకుల అవసరాలను లేదా వారి బలహీనతలను ఆసరా చేసుకొని తమకున్న అధికార దర్పంతో అనైతిక లైంగిక చర్యలకు పాల్పడటం క్షమించరాని నేరం.ఇటువంటి నేరాలకు పాల్పడే చెపలచిత్తులను, మానసిక లోపం కలిగిన వారిని ప్రజలు చైతన్యంతో సామాజికంగా బహిష్కరించాలి. అనైతికంగా వ్యవహరించినవారు ప్రజాప్రతినిధులైతే వారి ప్రజాప్రాతినిధ్యం రద్దుఅయ్యే విధంగా, ప్రభుత్వ అధికారులైతే వారిని ఉద్యోగ బాధ్యతలనుంచి భర్తరఫ్ చేసే విధంగా ప్రజాప్రాతినిధ్యచట్టాన్ని, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌ను సవరించాల్సిన అవసరం ఉంది. సమాజంలో ఆదర్శంగా ఉండవలసిన రాజకీయ నాయకులు,ఉన్నతాధికారులు సెక్స్‌విషయంలో దుర్భలత్వంతో వ్యవహరించడానికి కారణాలపై పరిశోధనలు జరిపారు. నాయకత్వ లక్షణాలు కలిగినవారే రాజకీయాలలో రాణించి అధికారంలోకివస్తారు. దాంతో అటువంటి వారిలో తాము ఏదైనా చేయగలమని, తమకు తిరుగులేదనే స్వభావంవస్తుందని,ఆ స్వభావంతోనే సెక్స్ కుంభకోణాలలో ఇరుక్కుంటారని అమెరికాకు చెందిన రాబర్స్మితర్ అనే సైకాలజిస్ట్ వ్యాఖ్యానించారు. ఈయన సెక్స్ కుంభకోణాలలో అప్రతిష్టపాలైన రాజకీయనేతల వ్యక్తిత్వాలపైపరిశోధనలుచేశారు.శృతిమించిన ఆత్మవిశ్వాసంతో మీడియాతో సహా ఏ నిఘావ్యవస్థనైనా తాను చక్కబర్చగలననే భావన వారిలో ఉంటుంది.అనవసర ప్రసంగాలు చేయడం, ఇతర వ్యక్తిగత అంశాలపట్ల అమితాశక్తి ప్రదర్శించడం, ఇతరులను మోసగించాలనే భావన,విచక్షణ లేకుండా వ్యవహరించడం వంటి లక్షణాలు కూడా వీరిలో ఉంటాయి. అమెరికాలోనే కాదు మనదేశంలో కూడా సెక్స్ కుంభకోణాలలో ఇరుక్కున్న నేత వ్యవహారశైలి గమనిస్తే ఈపరిశోధన నిజమేననిపిస్తోంది. రాష్ట్రచరిత్రలో మున్నెన్నడూ లేనివిధంగా అవినీతి అక్రమాలతోనే కాకుండా లైంగికపరమైన కుంభకోణాలతో ప్రఖ్యాతిగాంచుతున్న పలువురు నేతలుఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక మాయనిమచ్చగా నిలిచిపోతారని చెప్పవచ్చు. ●

# ప్రజావాక్కు



### పెచ్చుమీరుతున్న మృగజాతులు

ఎన్ని చట్టాలున్నా,కొత్తచట్టాలు వస్తున్నా ఎన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఉన్నా సత్వర న్యాయానికి నోచుకోని ఎన్నో అత్యాచారాలు ఎన్నో హత్యలు ఎన్నో కనుమరుగవుతున్న ఆత్మహత్యలు మనం చూస్తున్నాం. కోల్‌కత్తా మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ ఉదంతం నిజంగా మనుషులలో మానవత్వాలు నశించిపోయి క్రూరమృగాలే చాలా మేలే మోఅన్నట్లు ఉందిప్రపంచం. చదువుకున్న క్రూర మృగ జాతులు మనుషులలో పెచ్చుమీరిపోతున్నారు.ప్రతీ దారుణ సంఘటనలలోరాజకీయ,వ్యాపార,కుల,మత, ప్రాంతీయ, అభిమానాలు పెరిగిపోయి దారుణంగా హింసకు గురైవారి తల్లిదండ్రుల బాధ్యత న్యాయంకోసం పోరాటం ఎంత దారుణంగా ఉంటుందో ఆ భగవంతునికే ఎరుక. దేశం అంతా ఒక్కటై కూస్తున్నా పట్టించుకోని తీరు మన పాలకులకు తగదు.ప్రతీ భారతీయుడు తన కుటుంబానికి ఇది జరిగితే అన్న ఆలోచన వచ్చి చలిస్తే వాడు మనిషి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### మహిళలకు రక్షణ కల్పించాలి

పనిచేసేప్రదేశాలలోమహిళలకు భద్రతకల్పించాలి. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులలో పనిచేసే ప్రతి చోట ఉద్యోగినులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి. మహిళలపై దాడులకు పాల్పడితే విధించే కఠినమైన శిక్షలను విస్తృతంగా ప్రచారంచేయాలి. పోలీసుశాఖ కాలేజీల్లో, స్కూళ్లల్లో, మహిళలు పనిచేసే ప్రదేశాలల్లో మహిళలకు రక్షణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

### ఆధ్యాత్మిక బోధనలకు సమయం కేటాయించాలి

ప్రతిపాఠశాల, కళాశాలస్థాయిలో ప్రతీరోజుకొంత సమయాన్ని ఆధ్యాత్మిక బోధనలకు కేటాయించాలి. తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజంపై జాలి,దయ బాధ్యత పెరుగుతుంది. ఆధ్యాత్మిక బోధనలు వలన నేరప్రవృత్తి తగ్గుతుంది. కార్పొరేట్ విద్యాలయాల్లో ఐఐటి జేఈఈ నీట్ వంటి పోటీ పరీక్షల్లో ర్యాంక్‌లే లక్ష్యంగా పెట్టుకొన్ని కేవలం సైన్స్ మాథ్స్ లబోధిస్తున్నారు. నిర్బంధ ఆధ్యాత్మికవిద్య బోధించేలాచర్యలు తీసుకోవాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### టిజిపిఎస్‌సి నిర్ణయం సరికాదు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ అక్టోబర్‌లో నిర్వహించే గ్రూప్-1 మేయిన్స్ పరీక్షలను ఒక్క హెచ్ఎమ్‌డిఎ పరిధిలోనే నిర్వహించాలని నిర్ణయించడంసరికాదు. ఈపరీక్షలకు హాజరయ్యే 32వేల అభ్యర్థులు వివిధ హాస్టళ్లలో, హోటళ్లలో వారం రోజులు ఉంటూ పరీక్షలు రాయడం అనేది ఆర్థికంగానే కాక మానసికంగా, శారీరకంగా కూడా ఇబ్బందులు కలిగించేదే. దీని వల్ల అందరిఅభ్యర్థుల సమాన అవకాశాలు అనేవి దెబ్బతింటాయి. యుపిఎస్ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను కేవలం పదమూడు వేలమందికి దేశవ్యాప్తంగా పరీక్షలను నిర్వహిస్తుండగా టిజి యుపిఎస్ కేవలం హైదరాబాద్‌లో మాత్రమే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం?

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### కార్యాలయాల్లో భద్రతను పెంచాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకొన్నిప్రభుత్వ కార్యాలయాల్లో పత్రాలను కాల్చివేసే సంఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. ఈ సంఘటనలు ప్రధానంగా రాజకీయ ప్రేరేపిత, ఇతర కారణాల వల్ల జరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవల విజయవాడలోని ఒక మున్సిపల్ కార్యాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని కీలక పత్రాలు కాలిపోవడంతో ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. కర్నూలులోని రెవెన్యూ కార్యాలయంలో దాడి జరిగిన ఘటనలో పలు కీలక పత్రాలు దగ్ధమయ్యాయి.ఇలాంటి సంఘటనలను నిరోధించడానికి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలి.అల్లర్లు సృష్టించే సంఘవిద్రోహక శక్తులపై పోలీసు శాఖ, ఇతర నిఘా సంస్థలు దృష్టిని మరింత కేంద్రీకరించాలి. ఈ సంఘటనల్లో పాల్గొన్న వ్యక్తులపై సత్వరమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### శిక్షణ ఇవ్వాలి

ఒలింపిక్స్ ముగియగానే దేశంలో క్రీడారంగ దుస్థితి పట్ల చర్చ మొదలవుతుంది. మాజీక్రీడాకారులు లోపాలను వెతికి బట్టబయలు చేస్తారు. కొన్నాళ్లచర్చ జరిగాక అందరూ ఆ విషయాన్ని మర్చిపోతారు. నిజం చెప్పాలంటే మన పెద్దలు క్రికెట్‌కు ఇస్తున్న ప్రోత్సాహం,ప్రచారం ఏఇతర క్రీడలకు ఇవ్వడం లేదు. ఈసారి పతకానికి చేరువగా వచ్చిన నాలుగో స్థానంలో దాదాపు పది మంది క్రీడాకారులు నిలిచారు. అలాంటి వారిని సానబెట్టి వారిలో ఆత్మవిశ్వాసం నింపేటట్లు శిక్షణ ఇవ్వాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాల జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# హర్యానా ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు

**చండీఘడ్,ఆగస్టు 20 :** హర్యానా ఎన్నికల్లో వినేశ్ ఫొగాట్ పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. సోదరి బబిత ఫొగాట్‌పై ఆమెను నిలబెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. అధిక బరువు కారణం అనర్హత వేటు పడడంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. అనంతరరం భారమైన హృదయంలో కుస్తీకి వీడ్కోలు పలికింది. దీంతో ఆమె భవిష్య ప్రయాణం ఏంటంటే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే ఆమె ప్రత్యక్షరాజకీయాల్లో రానున్నట్లు తాజాగా వార్తలు వెలువడుతున్నాయి. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. తన సోదరి బబిత ఫొగాట్‌పై ఆమెను నిలబెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. 'అవును ఆమె రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ వర్సెస్ బబితా ఫొగాట్ పోటీ ఉండొచ్చు. రాజకీయాల్లోకి రాబోనని గతంలో ఆమె ప్రకటించింది. అయితే, ఇప్పటికే కొన్ని రాజకీయ





పార్టీలు ఆమెను సంప్రదించి సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఏ పార్టీలో చేరనున్నారనేది మాత్రం ప్రస్తుతానికి స్పష్టత లేదు' అని ఫొగాట్ కుటుంబానికి అత్యంత సన్నిహిత వర్గాలు మీడియాకు వెల్లడించాయి. అంతేగాక మరో రెజ్లర్ బజ్‌రంగ్ పునియా కూడా ఆ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఇటీవల వినేశ్ ఫొగాట్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఇటీవల వినేశ్ ఫొగాట్ స్వదేశానికి చేరుకున్న సమయంలో ఎయిర్‌పోర్టువద్ద కాంగ్రెస్ ఎంపీ దీపిందర్ హుడా ఆమెను సాదరంగా స్వాగతించిన సంగతి తెలిసిందే. గతంలోనూ దీపిందర్ హుడా మాట్లాడుతూ వినేశ్‌ను రాజ్యసభకు పంపాలనే అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనేఆమె కాంగ్రెస్‌లో చేరొచ్చనే ఉహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో వినేశ్ సోదరి బబితా 2019లో బీజేపీలో చేరిన సంగతితెలిసిందే. ఆ ఏడాదిలో జరిగిన దాద్రి స్థానంనుంచి పోటీ చేసిన ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరో సారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగతోంది. ఒకవేళ తాజా కథనాలు నిజమైతే ఈ సారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆకస్తికరంగా మారనుంది. హరియాణాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.



## ఎంపాక్స్ 'కొవిడ్' కాదు..

### వ్యాప్తి నియంత్రించొచ్చు: డబ్ల్యుహెచ్ఓ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కరోనా సృష్టించిన కలవరాన్ని మరిచిపోతున్న తరుణంలో తాజాగా ఎంపాక్స్ కలకలం రేపుతోంది. ఆఫ్రికా దాటి పలు దేశాలకు ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ ఆందోళన సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన మాట కాస్త ఊరటనిస్తోంది. ఎంపాక్స్ కొవిడ్ కాదని, దాని వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపింది. డబ్ల్యుహెచ్ఓలో యూరప్ రీజినల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హాన్స్ క్లుగే మీడియాతో మాట్లాడుతూ ఎంపాక్స్ వ్యాప్తిని నియంత్రించేందుకు, నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమయంలో ప్రపంచం స్పందించే తీరు కీలకమని వ్యాఖ్యానించారు. దీనిని కలిసికట్టుగా ఎదుర్కొవాలి. మనం ఈ వైరస్‌ను నియంత్రిస్తామా మరోసారి నిర్లక్ష్యం, భయం వైపు వెళ్లామా అనేది మన స్పందనపై ఆధారపడి ఉంటుంది. రానున్న ఏళ్లలో ఐరోపా, ప్రపంచానికి ఇది మరో పరీక్షే' అని హెచ్చరించారు. ఇదిలా ఉంటే మంకీపాక్స్‌పై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దుల్లోని నౌకాశ్రయాల దగ్గర కూడా నిఘా పెంచాలని, మంకీపాక్స్ లక్షణాలు ఉన్న వారెవరైనా కనిపిస్తే వెంటనే తెలపాలని పేర్కొంది. మంకీపాక్స్ వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచేందుకు, చికిత్స చేసేందుకు వీలుగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌మనోహర్‌లోహియా, సప్దర్‌జంగ్, లేడీ హార్డింగ్ ఆసుపత్రులను ఆరోగ్యమంత్రిత్వశాఖ గుర్తించింది. రాష్ట్రప్రభుత్వాలు కూడా మంకీపాక్స్ నోడల్ కేంద్రాలుగా తమ పరిధిలోని కొన్ని ఆసుపత్రులను గుర్తించాలని పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 2022 నుంచి ఇప్పటి వరకు 116 దేశాలకు ఎంపాక్స్‌వైరస్ విస్తరించింది. మొత్తం 99,176 కేసులు నమోదయ్యాయి. ఇటీవల కాంగోలో వేగంగా వ్యాపిస్తోంది. ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 15,600 కేసులు నమోదు కాగా 537మరణాలు సంభవిం చాయి. భారత్‌లో 2022నుంచి ఇప్పటివరకు 30 ఎంపాక్స్ కేసులు రికార్డయ్యాయి. మార్చి 2024లో చివరి కేసు గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ తర్వాత దేశంలో ఎటువంటి ఎంపాక్స్ కేసులు కొత్తగా నమోదు కాలేదని తెలిపింది. మరోపక్క పొరుగున ఉన్న పాకిస్థాన్ లో నలుగురిలో ఈ వైరస్‌ను గుర్తించారు.



## జమ్మూ కాశ్మీర్‌లో నేడు ఖర్గే, రాహుల్ పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలే కాదు జాతీయ పార్టీలు సైతం వ్యూహాత్మంగా పావులు కదుపుతున్నాయి. అలాంటి వేళ.. ఈ నెల 21, 22 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించనున్నారు. జమ్మూ, శ్రీనగర్‌లోని పార్టీ కీలక నేతలతోపాటు పార్టీ శ్రేణులతో వారు భేటీ కానున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై వారితో వీరిరువురు చర్చిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్ వేదికగా వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఖర్గే, రాహుల్ జమ్మూ చేరుకుంటారు. అనంతరం వారు పార్టీ శ్రేణులతో సమావేశవుతారు. ఆ తర్వాత శ్రీనగర్ చేరుకుని పార్టీ కీలక నేతలతో భేటీ కానున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఇతర పార్టీలతో కాంగ్రెస్‌పార్టీ జత కట్టే అవకాశముందని కెసి వేణుగోపాల్ స్పష్టం చేశారు. అధికారంలోకి రాకుండా బిజెపిని నియంత్రించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని పేర్కొన్నారు. మరోవైపు నాలుగు రాష్ట్రాలు.. హర్యానా, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి.

# థానెలో ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడి

### నలుగురు పోలీసుల సస్పెన్షన్

### స్కూలు ప్రిన్సిపాల్, టీచర్, అటెండెంట్ కూడా..

### బద్లాపూర్ రైల్వేస్టేషన్‌వద్ద విద్యార్థుల తల్లితండ్రుల ఆందోళన



**థాణె, ఆగస్టు 20:** దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లో అన్నెం పున్నెం ఎరుగని చిన్నారులపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. నాలుగేళ్ల వయసున్న నర్సరీ బాలికలపై లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలపై విద్యార్థుల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. వేలాదిగా నిరసనకారులు బద్లాపూర్ లోకల్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని రైళ్లన్నింటినీ నిలిపివేసారు. ఆరుగంటలపాటు కొనసాగించిన ఈ నిరసన కారణంగా రైళ్ల రాకపోకలు ఆలశ్యమయ్యాయి. నిందితులను ఉరితీయండి అంటూ పెద్దపెట్టున నినాదాలుచేసారు. ఈ ఘాతుకానికి 23 ఏళ్ల క్లీనర్ పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకఉండా చిన్నారుల తల్లితండ్రులను పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుచేయడంకోసం 11 గంటలకుపైగా వేచి చూడాల్సివచ్చిందని ఆరోపించారు. ఈ ఘటనపై విచారణచేసిన పోలీసు ఉన్నతాధికారులు ముగ్గురుని సస్పెండ్‌చేసారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం సంఘటన మరువకముందే దేశంలో పలుప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు నమోదవుతున్నాయి. యూపిలో ఒక నర్సుపై అత్యాచారంచేసిన ఘటన వెలుగులోకివచ్చింది. మహారాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్షనేత విజయ్ వడెట్టివార్ మాట్లాడుతూ ఈ సంఘటన కోల్‌కత్తా వైద్యవిదార్థిని హత్యాచా రం కంటే హీనమైనదని పేర్కొన్నారు. మూడున్నరేళ్లు, నాలుగేళ్ల బాలికలపై ఈ ఘోరం జరిగిందని పోలీస్ స్టేషన్‌కువెళితే వారు 11 గంటలపాటు కూర్చోవాల్సి వచ్చిందని ఆయన విమర్శించారు. ఇందుకు మహిళా పోలీస్ అధికారిదే బాధ్యతని వెంటనే సస్పెండ్‌చేయాలని డిమాండ్‌చేసారు. కాగా విద్యాసంస్థలోని క్లీనింగ్ సిబ్బంది ఈఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. అయితే నిందితుడిని కూడా పోలీసులు అరెస్టు చేసారు. స్కూలు యాజమాన్యం ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్, మహిళా అటెండెంట్‌లను సస్పెండ్ చేసింది.

# లేటరల్ ఎంట్రీపై యుపిఎస్‌సి నియామకాల ప్రకటన రద్దు



### యుపిఎస్‌సి ఛైర్మన్‌కు లేఖ రాసిన కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** లేటరల్ ఎంట్రీ విధానంపై మరోసారి విపక్ష, స్వపక్షీయులనుంచి ఒత్తిడి ఎదురుకావడంతో యుపిఎస్‌సి ప్రకటించిన నేరుగా ఎంట్రీ పోస్టుల ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. లేటరల్ ఎంట్రీకోసం ఇచ్చిన ప్రకటనను రద్దుచేయాలనియుపిఎస్‌సి అధిపతి ప్రీతిసూదన్‌కు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ లేఖరాసారు. ప్రధానిమోడీనుంచి వచ్చిన ఆదేశాలమేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. సామాజిక న్యాయంపై మోడీ సర్కారు దృష్టిసారించినేపథ్యంలో ఈ అంశాన్ని సమీక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉపకార్యదర్శులు డైరెక్టర్ల నియామకానికి యుపిఎస్సీ ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించింది. దీన్ని కాంగ్రెస్ ఎంపి లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఈచర్య జాతివ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసి వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఉన్నతస్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడంలేదని, దీన్ని మెరుగుపరిచే బదులు లేటరల్ ఎంట్రీద్వారా వారిని ఆ పదవులకు దూరంచేస్తున్నారని వాదించారు సమాజ్‌వాది, బిఎస్పీ సైతం ఈ విధానం వ్యతిరేకించాయి. బిజెపి తమ అనుయాయయులను పెద్దపదవుల్లో కూర్చోబెట్టేందుకు చేస్తున్న కుట్రగా పేర్కొన్నాయి. జాతివిద్రోహ చర్య అని ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్ చెపుతూ అక్టోబరు రెండున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బిఎస్పీ అధినేత్రి లేటరల్ ఎంట్రీలను రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల విమర్శలను బిజెపికూడా ధీటుగా తిప్పికొట్టింది. లేటరల్ ఎంట్రీ నియామకాల్లో పాటించే నిబంధనలను గుర్తుచేసే పలు ఆదేశాలను ఉటంకించింది. ఈ విధానంలోను రిజర్వేషన్లు కచ్చితంగా పాటించాలంటూ 2020లో కేంద్ర హోంశాఖ విడుదలచేసిన మెమోను గుర్తు చేసింది. రాహుల్ చెప్పేవన్నీ అవాస్తవాలని కొట్టివేసింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కూడా మాట్లాడుతూ ఉన్నతోద్యోగాల్లో లేటరల్ ఎంట్రీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నాయి. ఈ విధానాన్ని తీసుకొచ్చింది గత యుపిఎ ప్రభుత్వమేనన్నారు. 2005లో వీరప్పమొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో ఎస్సార్సీ సైతం ఈ విధానిన్ని బలంగాసమర్థించిందని దాన్ని అమలుచేసేందుకుఎ న్డీయే ప్రభుత్వం పారదర్శక వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు.

### 100 మంది బాలికలపై లైంగిక హింస

# 32యేళ్ల నాటికేసులో తొమ్మిది మందికి యావజ్జీవఖైదు

**జైపూర్, ఆగస్టు 20:** రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 1992లో జరిగిన లైంగిక దాడుల కేసుకు సంబంధించి 32 ఏళ్ల తర్వాత అజ్మేర్‌లోని పోక్సో కోర్టు సంచలన తీర్పు చెప్పింది. తొమ్మిది మంది నిందితులకు యావజ్జీవఖైదు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. నిందితులు నఫీస్ చిష్టి,నసీమ్ అలియాస్ టార్జాన్, సలీమ్ చిష్టి, ఇక్బాల్ భాటి, సోహైల్ ఘని, సయ్యద్ జమీన్ హుస్సేన్‌లు యావజ్జీవ ఖైదుకు అర్హులేనని శిక్షను ఖరారుచేసింది. మంగళవారం మధ్యాహ్నం రెండు గం టలకు ఈ తొమ్మిది మందికి యావజ్జీవఖైదు విధిస్తున్నట్లు పోక్సోకోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అజ్మేర్‌లోని ప్రతిష్టాత్మకమైన మాయోకళాశాలలోని వందమంది బాలికలపై నిందితులు లైంగిక దాడికి పాల్పడి వారి నగ్న ఫోటోలను తీసిబెదిరించి విశృంఖలంగా లైంగిక హింసకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. అప్పట్లో ఈ సంఘటన దేశవ్యాప్తంగా పెనుసంచలనం కలిగించింది. మొత్తం 18 మందిపై ఈకేసు నమోదు అయింది. 32 ఏళ్లక్రితం నమోదయిన ఈకేసులో సుదీర్ఘ విచారణ జరిగింది. వీరిలో తొమ్మిది మందిపై శిక్ష విధించారు. ఒక నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరొకరిపై మైనర్ బాలుడిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న అభియోగాలున్నాయి. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని



పోలీసులు తేల్చారు. మిగిలిన వారిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా వారు ఇప్పటివరకూ రిమాండ్‌లోనే ఉంటూ విచారణకు హాజరవుతున్నారు. నిందితుల్లో ఆరుగురిపై విచారణ ఈ ఏడాది జులైలోనే పూర్తి అయింది. ఈకేసుపై తీర్పు ఈనెల 8వ తేదీ విడుదలకావాల్సి ఉంది. అయితే వాయిదాపడింది. అంతకుముందే ఎనిమిదిమంది తమకు విధించినయావజ్జీవ శిక్షపై అప్పీలుచేసుకున్నారు. 2001లో హైకోర్టు నిందితుల్లో నలుగురిని విడుదల చేసింది. మిగిలిన నలుగురిపైనా శిక్షలు ధృవీకరించింది. దీనితో ఈ నలుగురు కూడా సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకోగా 2003లో వీరి పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వీరి శిక్షను పదేళ్లకు తగ్గించింది. దీనితో నిందితులు అప్పటికే పదేళ్ల శిక్షపూర్తి చేసుకున్నందున వారినిసైతం సుప్రీంకోర్టు రూలింగ్‌తో విడుదలచేసింది. ఈకేసులో కీలక నిందితుడు ఫరూక్ చిష్టి ఆసమయానికి అజ్మేర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసారు. ఒకఫోటో ల్యాబ్‌నుంచి ఈనగ్న చిత్రాలు లీక్ అవడంతో మొత్తం బట్టబ యలయింది. 32 ఏళ్లపాటు ఈకేసు స్థానిక కోర్టునుంచి జిల్లాకోర్టు,ఆతర్వాత హైకోర్టు, సుప్రీంకోర్టు, ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు ఇపుడు పోక్సోకోర్టుకు బదిలీ అయిన ఈ కోర్టులో ఎట్టకేలకు నిందితులకు శిక్ష పడింది. ఆనాడు యువకులుగా ఉన్న నిందితులంతా ఇపుడు 50నుంచి 60 ఏళ్ల వయసుకు వచ్చేసారు. **సంచలన కేసుపై సినిమా:** రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 100 మంది బాలికలపై జరిగిన లైంగిక హింసకు సంబంధించి అజ్మేర్92 పేరిట బాలివుడ్ సినిమా కూడా విడుదలయింది. ఆనాటి ఘట్టాలను కళ్లకు కట్టినట్లు ఈసినిమాలో పొందుపరిచారు. బ్లాక్‌మెయిల్, అత్యాచారం, 250 మంది బాలికలను లోబరుచుకున్న తీరును సినిమాలోచూపించారు. పుష్పేంద్రసింగ్ దర్శకత్వంలో నటులు కరణ్‌వర్మ, సుమిత్‌సింగ్ లీడ్ రోల్స్‌లో నటించారు. ముస్లిం సంఘాలు ప్రత్యేకించి ఖాదిమ్ కమ్యూనిటీనుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలను ఎ దుర్కొంది. తమ కులాన్ని అవమానిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు. బాధిత బాలికలు జాట్‌లు, జాతవ్ సామాజిక వర్గాలకు చెందినవారు కావడంతో మతవిద్వేషాలకు కూడా బీజం పడింది.

# కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ 27వరకూ పొడిగింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఢిల్లీ లిక్కర్‌పాలసీ కేసులో ప్రస్తుతం జుడిషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కస్టడీని ఈనెల 27వ తేదీ వరకూ పొడిగిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. సిబిఐ దాఖలుచేసిన కేసులో పూర్వాపరాలు పరిశీలించిన ఢిల్లీకోర్టు మంగళవారం ఆయన జ్యుడిషియల్ కస్టడీని ఈనెల 27వరకూ పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసారు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను జడ్జి ఎదుట హాజరుపరిచారు. ఆయన జ్యుడీషియల్ కస్టడీ గడువు తీరిపోవడంతో సిబిఐ అధికారులు మరోసారి కేజ్రీవాల్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

అలాగే ఈకేసులో సిబిఐ దాఖలుచేసిన అనుబంధ ఛార్జి షీట్‌ను ఈనెల 27వ తేదీ విచారణలోనే పరిగణనలోనికి తీసుకుంటుందని అంచనా.



# సిక్కింలో కొండచరియలు విరిగిపడి నేలమట్టమైన పవర్ స్టేషన్

**గ్యాంగ్‌టక్, ఆగస్టు 20:** సిక్కింలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. మంగళవారం ఉదయం తీస్తా డ్యామ్‌కు చెందిన ఓ పవర్‌స్టేషన్‌పై కొండచరియలు విరిగిపడి ఆ భవనం నేలమట్టమైంది. అయితే అందులో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. తీస్తా స్టేజ్ 5 డ్యామ్‌కు చెందిన 510 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పవర్ స్టేషన్ ఇది. జాతీయ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ దీన్ని నిర్వహిస్తోంది. సిక్కింలోని బలూతర్‌లో ఓ కొండకు ఆనుకుని ఉన్న ఈ విద్యుత్ ప్లాంట్ గత కొన్ని వారాలుగా కొండచరియల ముప్పును ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కొన్ని రోజు క్రితం పవర్ స్టేషన్‌ను ఖాళీ చేయించి అక్కడి కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలోనే మంగళవారం కొండచరియలు విరిగిపడగా భవనం సగభాగం పూర్తిగా నేలమట్టమైంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆస్తినష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో రెండు కేసులు

**ఢాకా, ఆగస్టు 20:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై రెండు హత్యకేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో వివాదాస్పద రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు వ్యక్తుల తరఫున ఫిర్యాదులు రావడంతో ఆమెపైనా, మరికొందరు మాజీ మంత్రులపైనా ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో అభియోగాలు మోపారు. హసీనా పార్టీ కార్యకర్తలు జరిపిన కాల్పుల్లో తన సోదరుడు ప్రాణాలు కోల్పోయాడని ఒకరు, గుర్తు తెలియని వ్యక్తులు తన కుమారుడిని పొట్టనపెట్టుకున్నారని మరొకరు ఈ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. వీటితో కలిపి హసీనాపై 15 ఫిర్యాదులు వచ్చినట్లయింది. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌లోనూ తాజాగా ఒక ఫిర్యాదు దాఖలైనట్లు తెలుస్తోంది. మరోపక్క బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఢాకాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారుల్ని అప్రాధాన్య పోస్టుల్లోకి బదలీ చేసింది.



# మోర్గాన్ స్టాన్లీ బాస్ సముద్రంలో గల్లంతు

### మునిగిన యాట్ ప్రయాణికుల్లో ఆయన పేరు!



**రోమ్, ఆగస్టు 20:** సిసిలీ వద్ద సముద్రంలో బోల్తాపడిన బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్‌లో హైప్రొఫైల్ వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రమాదంలో అటానమీ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు మైక్ లించ్ ఆచూకీ గల్లంతైన విషయం తెలిసిందే. తాజాగా ఈ పడవలో మోర్గాన్ స్టాన్లీ బ్యాంక్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ జోనాథన్ బ్లూమర్, ఆయన సతీమణి, క్లిఫ్‌ఫోర్డ్ ఛాన్స్ లాయర్ క్రిస్ మోరవిల్లో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సిసిలీ సివిల్ ప్రొటెక్షన్ విభాగాన్ని ఉటంకిస్తూ బిబిసి వెల్లడించింది. మిగిలిన నలుగురు ఎవరనే విషయం బయటకు రావాల్సి ఉంది. దాదాపు 56 మీటర్ల పొడవున్న బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్ మొత్తం 22 మందితో ప్రయాణం మొదలుపెట్టింది. వీరిలో బ్రిటన్, అమెరికా, కెనడా వాసులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో తీవ్రమైన సుడిగాలి కారణంగా పడవ బోల్తాపడింది. ప్రమా దం నుంచి 15 మందిని కాపాడారు. షిప్ కుక్ మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ట్రిప్‌ను తన సహోద్యోగుల కోసం లించ్ ప్లాన్ చేసినట్లు ఆయన ప్రతినిధి వెల్లడించారు. అమెరికా ఓ మోసం కేసులో లించ్ ఇటీవలే నిర్దోషిగా బయట పడ్డారు.

**గంటల వ్యవధిలో లించ్ కో-డిఫెండెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి:** లించ్‌పై అమెరికా టెక్ దిగ్గజం హెచ్‌పీ సాఫ్ట్‌వేర్ చౌర్యంపై గతంలో కేసు వేసింది. ఈ కేసులో లించ్‌తోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న స్టీఫెన్ చాంబర్‌లైన్ కూడా నేడు యాదృచ్ఛికంగా ప్రాణాలు కోల్పోయాడు. యాట్ మునిగిన గంటల వ్యవధిలోనే ఈ ఘటన జరిగింది. కేంబ్రిడ్జ్ షైర్‌లో స్టీఫెన్ శనివారం జాగింగ్ చేస్తుండగా ఓ కారు ఢీకొంది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడి లైఫ్ సపోర్టింగ్ వ్యవస్థపై ఆస్పత్రిలో ఉన్నాడు లించ్ మరణించిన గంటల వ్యవధిలోనే అతడు కూడా ప్రాణాలు వదిలాడు.


**బ్రిటన్ సాంకేతిక దిగ్గజం మైక్ లించ్ గల్లంతు**

ఇటలీలోని సిసిలీ ద్వీపం సమీపంలో సంభవించిన పడవ ప్రమాదంలో బ్రిటన్ సాంకేతిక దిగ్గజం మైక్ లించ్ (59), మరో ఐదుగురు గల్లంతయ్యారు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల ప్రయాణికులు, సిబ్బందితో వెళుతున్న విలాసవంతమైన సూపర్ యాట్ సెయిల్‌బోట్ పోర్టిసెల్లో నౌకాశ్రయానికి సమీపంలో ప్రతికూల వాతావరణం కారణంగా మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మైక్ లించ్ భార్య ఏంజెలా, యేడాది వయసున్న ఓ చిన్నారి, మరో 13 మందిని కాపాడినట్లు సహాయక బృందాలు తెలిపాయి. బ్రిటన్‌కు చెందిన 56 మీటర్ల 'బేసియన్' పడవలో 12 మంది ప్రయాణికులు, పది మంది సిబ్బంది ఉన్నట్లు ఇటలీ తీరరక్షక దళం అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో నీటిపై ఏర్పడిన సుడిగాలి కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు వెల్లడించారు.

# దీదీవైపు వేలు చూపించేవారి వేళ్లు విరిచేయండి

### ప్రతిపక్ష నేతల విమర్శలపై టిఎంసి మంత్రి వ్యాఖ్యల వివాదం

**కోల్‌కత్తా, ఆగస్టు 20:** మమతా బెనర్జీపై విమర్శలు చేసేవారి వేళ్లు విరిచేయండి అంటూ సీనియర్ టిఎంసి మంత్రి ఉదయన్‌గుహ చేసిన వ్యాఖ్యలు ఇపుడు కొత్త వివాదానికి దారితీసాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని ఆర్జీకార్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచార సంఘటనలో శాంతిభద్రత వైఫల్యానికి పూర్తి బాధ్యత వహించి రాజీనామా చేయాలని బిజెపి తదితర పార్టీలనుంచి డిమాండ్లు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ విమర్శల నేపథ్యంలో బెంగాల్ టిఎంసి సీనియర్ నాయకుడు మంత్రి ఉదయన్ గుహ చేసిన వ్యాఖ్యలు ఇపుడు కొత్త వివాదాన్ని రేపాయి. మమతా దీదీవైపు ఎవరు వేలు చూపిస్తున్నారో వారి వేళ్లు విరిచేయండి అంటూ ఆయన పిలుపు ఇవ్వడం విమర్శల పాలయింది. ఆయన వ్యాఖ్యలుచేసిన విడియోకూడా వైరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీకిచెందిన ప్రియాంక శర్మ ఈ విడియోపై విమర్శలుచేస్తూ పోలీసులకు ట్యాగ్ చేసారు. కోల్‌కత్తాపోలీసులు ఏంచేస్తున్నారు? మీరు ఎఫ్ఐఆర్ ఫైల్‌చేసారా? నోటీసులు ఇచ్చారా అంటూ సోషల్‌మీడియాలో పెస్టుచేసారు. ఈ మంత్రి సీఎంవైపు వేలు చూపిస్తే వేళ్లు విరిచేస్తామని బహిరంగంగానే వ్యాఖ్యలుచేస్తున్నారని ఆమె ఆరోపించారు. అలాగే టిఎంసి ఎంపి అరూప్ చక్రవర్తి కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. ఆర్జీకార్ ఆసుపత్రిలో ఆందోళనచేస్తున్న వైద్యులపై ప్రజలు తిరగబడితే మేం రక్షణ కల్పించలేమని వ్యాఖ్యానించారు. అయితే అర్ధరాత్రి వేళ ఆసుపత్రి సెమినార్‌రూమ్‌లో ఈవిధ్వంసం జరగడంతో సాక్ష్యాలు కనిపించకుండా కుట్ర చేసేందుకేనన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే మంత్రి వినోద్‌గుహ తన వ్యాఖ్యల్లో పశ్చిమబెంగాల్‌ను బంగ్లాదేశ్‌వలే కానీయబోమని అందుకు ఎలాంటి ప్రణాళికలకైనా సిద్ధమేని అన్నారు. ఎంపి అరూప్ చక్రవర్తికూడా ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మీరు ఇదేవిధంగా కొనసాగిస్తూ మీఇళ్లకు వెళ్లి సమయం గడుపుతుంటే ఆసుపత్రిలోరోగులు చనిపోతే ప్రజలు తిరగబడే ప్రమాదం ఉందని, ఆసమయంలో మేం మీకు బాసటగా రాలేమని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే 11వ రోజు కూడా ఆసుపత్రివద్ద నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. బాధిత కుటుంబానికి న్యాయంచేయాలంటూ బెంగాల్ వ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగాయి.



# మ్యాన్‌హోళ్లు తెరవద్దు

### అత్యవసర పరిస్థితుల్లో 155313కి ఫోన్ చేయండి

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి: జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరాన్ని మంగళవారం తెల్లవారుజాము నుంచి వర్షం ముచ్చెత్తుతన్న నేపథ్యంలో జల మండలి అధికారులు అప్రమత్తం అయ్యారు. జలమండలి ఎండి అశోక్‌రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ అధికారులంతా తాగునీటి సరఫరా, మురుగునీటి సరఫరాపై దృష్టిసారించాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, ఎస్పీటి టీమ్స్ సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు. వీలైన ప్రాంతాలలో క్లోరిన్ బిళ్లలను పంపిణీ చేయాలన్నారు. కలుషిత నీరు సరఫరా అయ్యే ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

పని జరిగే ప్రాంతాలలో తప్పనిసరిగా బారీ కేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

వాటర్ లాగింగ్ పాయింట్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సివరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి మురుగు పొంగుకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హోల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో తెరవవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే జలమండలి కాల్‌సెంటర్ నెంబరు 155313కి ఫోన్ చేయాలన్నారు. జలమండలి అధికారులు, జిహెచ్‌ఎంసితో పాటు పోలీసుశాఖతో సమన్వయం చేసుకుంటూ సేవలను అందించాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

# హైడ్రా ఆలోచన బాగున్నా సాధ్యంకాని ఆచరణ

### బిజెపి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** హైడ్రా ఆలోచన బాగున్న ఆచరణలో అది సాధ్య కావడం లేదని బిజెపి ఎమ్మెల్యే కాటపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. హైడ్రా వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చెరువులు, బఫర్ జోన్లు, శిఖం భూములంటూ ఏ ప్రాతిపదికన ఇళ్లు కూలుస్తున్నారని ప్రశ్నించారు. బాధ్యులైన అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వెల్లడించాలన్నారు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలేసి, సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇష్టారీతిన డాక్యుమెంట్లు సృష్టించిన రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు ఉండవా? ప్రభుత్వాలు మారుతున్న, ప్రజలు తలరాతలు మారడం లేదన్నారు. హైడ్రా కొత్తగా సాధించింది ఏమిటన్నారు సామాన్యుల బతకులు కూల్చడం తప్ప ఏమీ లేదన్నారు. హైడ్రాపై మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతామన్నారు.

భూమి కొనుగోలు చేసినప్పుడు చాలా మందికి అది ఏ పరిధిలోనిది అనేది తెలియదన్నారు. హెచ్ఎండిఏ పరిధిలో భూమి ఉందా? అనుమతులు ఉన్నాయా? లోన్ వస్తుందా? అనేది మాత్రమే ప్రజలు చూస్తారన్నారు. రియల్టర్లకు అనుమతులు ఎవరిచ్చారు? లేఔట్ వేసేందుకు పర్మిషన్లు ఇచ్చిందెవరు? ప్రభుత్వ అనుమతులతోనే ప్రజలు గతంలో భూములు, ప్లాట్లు కొన్నారన్నారు.

బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూములని తెలియకుండా, ప్రభుత్వ అనుమతులు లేకుండానే రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వానికి తెలియకుండా ఎఫ్‌టిఎల్ ప్రకారం డాక్యుమెంటు ఎలా తయారు అయ్యాయని ప్రశ్నించారు. అనుమతి లేకుండానే లేఔట్లు ఎలా అయ్యాయి. ఇళ్ల నిర్మాణంతో పాటు ప్లాట్లు ఎలా అమ్ముడయ్యాయన్నారు. దానికి బాధ్యులు ఎవరు? అనుమతి ఇచ్చిన జిహెచ్‌ఎంసి తప్పా? కమిషనర్లది తప్పా? అని ప్రశ్నించారు. బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూముల అని తెలిసి కూడా అనుమలు ఎలా అంటూ ప్రశ్నించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

## సిఎం రేవంత్‌రెడ్డి దేశ చరిత్రలో నిలిచిపోతారు : మాజీమంత్రి మోత్కుపల్లి

**సంజీవరెడ్డినగర్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి దేశచరిత్రలో చరిత్రకారులుగా నిలిచిపోతారని మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మంగళ వారం మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు అమీర్‌పేట్‌లోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే మాదిగలకు మాత్రం 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు ద్వారా స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎబిసిడి వర్గీకరణను అమలుచేస్తే రేవంత్‌రెడ్డికి కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి స్పందించక ముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ చేస్తామని అవసరమైతే గ్రూప్ 1, గ్రూప్ 2, ప్రతీ ఉద్యోగ నియామకాల్లో కూడా ఆర్డినెన్సు తెస్తానని చెప్పిన విషయానికి తెలంగాణ మాదిగల పక్షాన రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో పిసిసి రాష్ట్ర నాయకులు సగరపు ప్రసాద్, మాదిగ, శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ మాదిగ, కాంగ్రెస్ నాయకులు కెవిఎల్ఎన్ రావులు పాల్గొన్నారు.

## సిఎం కుర్చీపై పొంగులేటి కన్ను

### ఢిల్లీ లెవల్‌లో లాబీయింగ్: బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కుర్చీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కన్నుపడిందని బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు కొంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని బ్లాక్ మెయిన్ చేస్తున్నాడని ఆరోపించారు. కర్ణాటకలో డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాదిరిగా తెలంగాణలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఢిల్లీ లెవల్‌లో లాబీయింగ్ చేసి కాంట్రాక్టు తెచ్చుకుంటున్నాడని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రులకు పరిపాలన కంటే సిఎం కుర్చీమీదనే వ్యామోహం ఎక్కువగా ఉందన్నారు రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి వేలాది కోట్ల కాంట్రాక్టులు ఇస్తునాన్రన్నారు. దీని వల్ల రాష్ట్ర అధికారులు మంత్రి పొంగులేటికి లొంగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆయనకు ఎక్కువ కాంట్రాక్టులు ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కాంట్రాక్టులపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నగరంలో ర్యాష్ డ్రైవింగ్.. విద్యార్థి మృతి



నిఖిల్‌కుమార్ (ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 20, ప్రభాతవార్త:** వేగంగా వచ్చిన ఓ కారు ద్విచక్ర వాహనంపై వస్తున్న బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌లోని పాట్నా నగరానికి చెందిన శివశంకర్ కుమార్ కుమారుడు నిఖిల్(21). కొంతకాలంగా రామ్‌నగర్‌లో ఉంటూ పయోనీర్ హోటల్ మేనేజ్‌మెంట్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మంగళ వారం మధ్యాహ్నం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ సమీపంలోని రామ్‌నగర్ చౌరస్తా నుంచి విఎస్టీ వైపు వెడుతుండగా ఎదురుగా అతివేగంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారు నెంబరు టిఎస్-15యుఇ-8011 ద్విచక్రవాహనంపై వస్తున్న నిఖిల్‌కుమార్‌ను ఢీకొట్టడంతో అతడి తలకు బలమైన గాయం కావడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. సంఘటనాస్థలానికి చిక్కడపల్లి సిఐ ఏరుకొండ సీతయ్య, ఎస్ఐలు నాగరాజు, శిశుపాల్‌రెడ్డి సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

## 24 వరకు లాసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తుకు అవకాశం

### 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం.. 31న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్ తేదిల్లో మార్పులు చేశారు. లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. గతంలో ప్రకటించినట్టుగా అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి 20 తేదికి బదలుగా 24 వరకు అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) కాలేజీలకి అనుమతి ఇవ్వడంలో ఆలస్యం కావడంతో కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు రమేష్ బాబు తెలిపారు. జులై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 20 విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి మొదట అవకాశం కల్పించారు. ఇప్పుడు దానిని కాస్త 24 వరకు పొడిగించారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా చేపట్టనున్నారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఈ నెల 25న ప్రకటిస్తారు. అర్హులైన వారికి ఈ నెల 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 29న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 31న చేపడతారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

8190 సీట్లు అందుబాటులో..

గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉంది. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు అందుబాటులో ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. ఇక పీజీ కోర్సుకు సంబంధించి 19 కాలేజీలు అందుబాటులో ఉంటే.. వాటిలో 990 సీట్లు ఉన్నాయి.

# మరోసారి ఉద్రిక్తంగా మారిన సిద్దిపేట

### భారీగా పోలీసు బలగాల మోహరింపు

### ఇటు కాంగ్రెస్ రుణమాఫీ అభినందన సభ..

### అటు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో బిఆర్ఎస్ గ్రామస్థాయి పర్యటనపై కార్యాచరణ



సిద్దిపేటలో భారీగా మోహరించిన పోలీలు బలగాలు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతిధి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రైతు రుణమాఫీ అభినందన సభ, ర్యాలీ అటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు రుణ మాఫీ కానీ గ్రామస్థాయిలో పర్యటనపై కార్యాచరణ సమావేశం నిర్వహించడంతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే, మాజీ కార్పోరేషన్ చైర్మన్లతో పాటు పార్టీ నాయకులు, శ్రేణులు పెద్దయెత్తున్న తరలివచ్చారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. దీంతో సిద్ధిపేటలో మరో సారి ఉద్రిక్తంగా మారింది. ఇటీవల ప్లెక్సీల చించివేతలో జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలను మోహ రించారు. బిజెఆర్ చౌరస్తా, ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంతో పాటు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రైతు రుణమాఫీ అభినం దన సభ పాత బస్టాండు వద్ద మంగళ వారం పోలీసు బలగాలను భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ బిజెఆర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ రోడ్డు మీదుగా పాత బస్టాండు వరకు పోలీసులు అనుమ తించారు. తీరా అదే దారిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉండడంతో పోలీసులు ర్యాలీని దారి మళ్లించారు. పొన్నాల రాజీవ్ రదారిలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అక్కడి నుంచి బయలు దేరి పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగుతూ పాత బస్టాండు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అనంతరం మైనంపల్లి హన్మంత రావుతోపాటు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, నరకుల్ల శివప్ప, అంజ నేయులు గౌడ్, ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సొప్పదండి చంద్రశేఖర్, దేవులపల్లి యాదగిరి.సాకి అనంద్ తదతరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మాటతీరును మార్చుకోవాలి

### ప్రైవేట్ టీచర్లపై చేసిన వ్యాఖ్యలను సరిదిద్దుకోవాలి

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్




మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వ్యవహారశైలి, మాటతీరు చలోక్తులు కొంతమందిని గాయపరుస్తున్నాయని, అది ఆయనకే మంచిది కాదని.. ప్రైవేట్ టీచర్లపై సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్య లను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేం దర్ అన్నారు. మంగళ వారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ టీచర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో 'తెలంగాణ విద్యాభివృద్ధి-ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్రపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ఈటల రాజేందర్‌తో పాటు, బిఆర్ఎస్ నేత మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రసంగించారు. సిఎం హోదాలో ఉన్న వ్యక్తి ఏదైనా మాట్లాడితే ఆచితూచి మాట్లాడాలన్నారు. ఇంటర్‌పాసైనవారు డిగ్రీ ఫెయిలైనవారు ప్రైవేట్ పాఠశాల్లో బోధిస్తున్నారని, ప్రభుత్వ ఉపాధ్యాయుల అర్హతలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు సగం కూడా అర్హత లేదంటూ చేసిన వ్యాఖ్యలు ప్రైవేట్ టీచర్లను మనోవేదనకు గురిచేస్తున్నా యన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి వారిపై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

ప్రైవేట్ విద్యాసంస్థల్లోని టీచర్లు, అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమాతోపాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో 25 శాతం వెయిటేజీ కల్పించేలా ప్రభుత్వం చట్టం తీసుకు రావాలని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సస్థల్లో 3,50,000 మంది టీచర్లు, అధ్యా పకులు పనిచేస్తున్నారని కానీ ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా అధికారికంగా ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రైవేట్ టీచర్లకు దక్కడం లేదన్నారు.

# రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కూల్చివేస్తామనడం సంఘ విద్రోహమే

### టి-జెఎసి, 17 దళిత, విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** పదేళ్లలో రాష్ట్రంలో ఎంతో నిరంకుశపాలన కొన సాగిందని, దాని నుంచి స్వేచ్ఛా వాతావరణంలోకి ప్రజలు అడుగుపెట్టిన తరుణంలో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అవాకులు, చవాకుల పేలడం సమంజసం కాదని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి), 17 దళిత, విద్యార్థి సంఘాలు విమర్శించాయి. దేశంలో మొట్టమొదటి సారిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసింది మాజీప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని, ఇది జగమెరిగిన సత్యమని రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తాము అధికారంలోకి వస్తే కూల్చివేస్తామని బిఆర్ఎస్ నాయకులు ప్రకటించడం సంఘ విద్రోహులు వాడే పదాలన్నారు. జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరాం శివకుమార్ తదితరులు సంయుక్తంగా మంగళవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. గత ప్రభుత్వానికి వత్తాసు పలికిన తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులలో కొందరు సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ తల్లి మీద అంత ప్రేమ ఉంటే గత పాలకులకు సచివాలయం ఎదుటగాని, అసెంబ్లీ ప్రాంగణంలోగాని విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని వారు ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలోగాని, నాణ్యతలేని కలెక్టర్ భవనాల నిర్మాణాల్లోగాని, విద్యా, ఉద్యోగ సమస్యలపై చూపిన నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపడంలో నాడు ఆ మేధావుల గొంతుకులు మూగ బోయాయని వారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని, రైతులకు రుణమాఫీ చేసిన పార్టీని విమర్శించడం, ఒక మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంలో ఆక్షేపణ చేస్తున్న మీరు మనో విశ్లేషణ చేసుకోవాలని వారు సూచించారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**కొడంగల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని, రైతు రుణమాఫీ ఓ నంబర్ గేమ్ అంటూ కాంగ్రెస్ రైతులను మరోసారి మోసం చేసిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబుబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన అమె కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. రుణమాఫీ లెక్కలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ హోదా ఆరోపణల ముసుగులో కాంగ్రెస్ పాలమూరును నిర్వీర్య్యం చేయాలని చూస్తున్నదన్నారు. ఎన్నికల హామీ ప్రకారం కూడా రైతులకు రుణమాఫీ అందలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ప్రధానంగా నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, ఆసరా పింఛన్‌లు రూ.4000, రైతు భరోసా రూ.15000, డిగ్రీ విద్యార్థినిలకు స్కూటీలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్‌తో ఎప్పటిలోగా భర్తీ చేస్తారో సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వంపై వ్యతిరేకత తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టికి మళ్లించేందుకే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమంటూ కొత్త నాటకానికి సిఎం రేవంత్ తెరలేపారని చెప్పారు. పాలమూరు జిల్లాలో వలసల నివారణతో సస్యశామలం చేయాలనే సంకల్పంతో విశ్రాంత ఇంజినీర్‌లు రూపొందించిన పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ మార్చి శ్రీశైలం బ్యాక్‌వాటర్ ద్వారా సాగు నీరు రావడం అసాధ్యమని, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి జూరాల బ్యాక్ వాటర్ ద్వారా పథకాన్ని రీడిజైన్ చేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 7 నియోజకవర్గాలకు లక్ష ఎకరాలు చొప్పున సాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహక రిస్తుందని గ్రామపంచాయతీలకు కేంద్రం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అసరాలకు వినియోగించకుండా గ్రామాల అభివృద్ధికి వినియోగిస్తే గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సదానంద్‌రెడ్డి, నాయకులు నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి, పున్నచంద్ లాహోటీ, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా అధికార ప్రతినిధులు, కో ఆర్డినేటర్ల నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** బిజెపి యువమోర్చా జాతీయ అధ్యక్షులు అధికార ప్రతినిధులు, కో ఆర్డి నేటర్లను నియమించారు. రాష్ట్ర అధికార ప్రతినిధులు, రాష్ట్ర సెల్ కో ఆర్డినేటర్లు, జిల్లాల వారీగా స్టేట్ కో ఆర్డినేటర్లను నియమిస్తున్న బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ ప్రకటించారు. యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధులుగా వై.సుచిత్, దయార్, అరవింద్‌రెడ్డి, శరత్‌గౌడ్‌లను నియమించడగా, రాష్ట్రసెల్ కోఆర్డినేటర్లుగా కార్తిక్‌గౌడ్, విజయ్‌కుమార్, మహేందర్, తిరుమలేష్, రామ కృష్ణ, గోపిచంద్‌లు నియామకం అయ్యారు.

## ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా వెంకటస్వామి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.

## మాజీమంత్రి కెటిఆర్‌వి పిచ్చి ప్రేలాపనలు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మాజీమంత్రి కెటిఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. రాజకీయాలు మాకు, మీకు అవసరమే కానీ ఏం మాట్లాడాలో, ఎలాంటి విషయాలు మాట్లాడో తోయడం లేదన్నారు. కెటిఆర్ ఎక్కడైనా పొలిటికల్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకోవాలన్నారు. రాజీవ్‌గాంధీ దేశ ప్రజల కోసం బలిదానం అయ్యారన్నారు. మిలిటెంట్లు కాల్చి చంపింది నిజమే కదా అంటూ ప్రశ్నిం చారు. కెసిఆర్ కెటిఆర్‌కి కొంత ట్రైనింగ్ ఇప్పించండి అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం సచివాలయం ముందు తీసేస్తాం అంటడా? అన్నారు. ప్రజలు మాకు ఐదేళ్లు అధికారం ఇచ్చారు. రాజీవ్‌గాంధీ 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారన్నారు. కెటిఆర్ అమెరికాలో ఐటి ఉద్యోగం చేసిన అంటున్నాడు, కానీ ఐటి ఘనత రాజీవ్‌గాంధీదే అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం కూలగొడతామంటే చూస్తూ ఊరుకుంటామా? అంటూ ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీలాంటి గొప్ప నాయకుడి గురించి బిఆర్ఎస్ నేతలు చులకనగా మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాలు నరకం చూపించిందని అందుకే ప్రజలకు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్నారు. మేము సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి గులాంగిరి చేస్తాం నిజమే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు.

## ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్వల్పమార్పులు

### 23 వరకు దరఖాస్తులకు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. ఈ నెల 23 వరకు దరఖాస్తులను అపల్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జులు 31న నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఆగస్టు 8 నుంచి 20 వరకు మొదట అవకాశం కల్పించారు. విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 23 వరకు అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను 23న ప్రకటిస్తారు. ఈ నెల 24 నుంచి 26 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు తెలిపారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్, రంజిత్,మహేష్ తదితరులు

## రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరించి చెరువులు, ప్రభుత్వ భూములు రక్షించాలి

### తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో అక్రమార్కుల ఆటకట్టిస్తున్న హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసి గ్రామాల్లోని చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ అన్నారు. ఈమేరకు మంగళ వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కబ్జాలకు గురువుతున్న సహజవనరులకు కాపాడేందుకు హైదరాబాద్ నగర చరిత్రలోనే మొదటి సారిగా హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేయడం హర్షణీయమని దానికి నిజా యితీ కలిగిన అధికారి ఎ.వి.రంగనాథ్ నియమించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ హైడ్రా ద్వారా చెరువులు, కుంటలు పునరుద్ధరించబడటం వల్ల నగరవాసులతోపాటు మత్స కారులు సైతం చాలా ఆనందంగా ఉన్నాన్నారు. అయితే ఈ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేస్తే రాష్ట్రంలోని 40వేల చెరువులకు పునర్జీవం పోసిన వారవు తారన్నారు. అలాగే చెరువులను కబ్జాచేసిన వారిపై హైడ్రా ఆధ్వర్యంలో పిడియాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రొ. కోదండరామ్, అమీర్‌అలీఖాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** నూతన ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్‌అలీఖాన్‌లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో వారు సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

## అధికారంలోకి రాగానే సచివాలయం వద్ద చెత్త తొలగిస్తాం

### సిఎం రేవంత్! నా మాటలు గుర్తుంచుకోండి : కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఘాటుగా స్పందించారు. 'చీప్ మినిస్టర్ రేవంత్, నా మాటలు గుర్తుంచుకోండి' అంటూ ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించిన ఆయన, భారత్ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన రోజే అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లో నుంచి చెత్తను తొలగిస్తామని తెలిపారు. ఆ క్రమంలో రేవంత్‌రెడ్డి లాంటి ఢిల్లీ గులాంలు తెలంగాణ ఆత్మగౌరవం,తెలంగాణ గొప్పతనాన్ని అర్థం చేసుకుంటారని ఆకాంక్షిస్తూ వ్యాఖ్యానించారు. పాఠశాల విద్యార్థుల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్‌రెడ్డి నైజం, వ్యక్తిత్వం, ఆయన పెంపకాన్ని సూచిస్తోందని మండి పడ్డారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు కెటిఆర్ ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి లక్కీ లాటరీగా తగిలిందని, అందుకే ఆ పదవికి ఉన్న ఔన్నత్యం తెలియడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఉద్యమ నేత కెసిఆర్‌పై రేవంత్ అనుచిత వ్యాఖ్యలు తగవని ఖండించారు. నమమంత్రపు సిరి, నరం మీద పుండులాంటిది అని సామెత ఉందన్న ఆయన తెలంగాణలో రేవంత్ పాలన,ప్రసంగాలు అందుకు తగ్గట్లుగానే సాగుతున్నాయని ఆక్షేపించారు. తెలంగాణ సోయి ఉన్నవాళ్లకే తెలంగాణ ఆత్మగౌరవం విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు.

## సిఎం రేవంత్‌రెడ్డిపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో బిఆర్‌ఎస్ నేతల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిపై పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో బిఆర్‌ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. మాజీ సిఎం కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్‌ఎస్ నేతలు మంగళవారం ఈ ఫిర్యాదు చేశారు. ఒక ముఖ్యమంత్రి స్థాయికి తగ్గ మాటలు ఇవి కాదని, ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్పందించాలని కోరారు. కాగా, ఆగస్టు 20న రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అధికారం పోయినా బలుపు మాత్రం తగ్గలేదు అనే వ్యాఖ్యలు చేశారు. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో చనిపోయాక కెసిఆర్ విగ్రహం పెట్టాలని కెటిఆర్ అనుకుంటున్నాడని, ఆయన పోయేది ఎప్పుడు... పెట్టేది ఎప్పుడు అన్నారు. వేలాది కోట్లు దోచుకున్న కెసిఆర్ విగ్రహం పెట్టి విద్యార్థులకు ఏం సందేశం ఇద్దాం అనుకున్నారు లాంటి వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన ఈ వ్యాఖ్యలపై బిఆర్‌ఎస్ నాయకులు బాల్కసుమన్,దాసోజు శ్రవణ్,ముఠాగోపాల్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్ మాటలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రుణమాఫీపై బిఆర్‌ఎస్ పోరుబాట

### రేపు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** రుణమాఫీపై బిఆర్‌ఎస్ పోరుబాట పట్టింది. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండన చేస్తూ ఈనెల 22వ తేదీన మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమానికి బిఆర్‌ఎస్ పిలుపునిచ్చింది. రాష్ట్రంలో 40 మంది రైతున్నలకు కూడా రుణమాఫీ అందలేదని, సిఎం రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే... మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారని కెటిఆర్ మండిపడ్డారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలని...అప్పటిదాకా ప్రభుత్వంపైన పోరాటం ఆగదని కెటిఆర్ హెచ్చరించారు.

## ప్రభుత్వాస్పత్రిలో జూ. సివిల్ జడ్జికి ప్రసవం



పండంటి బిడ్డతో జడ్జి

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** కొత్తగూడెం బూడిదగడ్డ బస్తీకి చెందిన అడ్వకేట్ తలుగు శాంత ద్వితీయ కుమార్తె టి.స్వప్న (భర్త దాసరి కార్తీక్) ప్రస్తుతం నిడమనూరు మిర్యాల గూడ నల్గొండ జిల్లాలోని మున్సిఫ్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా గత ఆరు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ ఉన్నారు. స్వస్థలం పుట్టిల్లు కొత్తగూడెం కావడం చేత మొదటి ప్రసవం కోసం కొత్తగూడెం వచ్చారు. ఉన్నత చదువులు చదివి న్యాయ స్థానంలో న్యాయమూర్తి పదవిలో ఉండి కార్పోరేట్ స్థాయి వైద్యం అందు బాటులో ఉన్నప్పటికీ ఇతర సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగే విధంగా కొత్తగూడెం రామవరంలోని ప్రభుత్వ మాతాశిశు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 18వ తేదీన ఆదివారం నాడు సిజరిన్ ఆపరేషన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు. జూనియర్ సివిల్ జడ్జి స్వప్నకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్ సారిక, ఆస్పత్రి సిబ్బంది పూర్తిగా వైద్య సహకరించారని జడ్జి తెలిపారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రిలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని పూర్తిన నమ్మకంతో ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం పొందాలని పిలుపునిచ్చారు.

# బ్యాంకు లెక్కలు కాదు.. అధికారులకు ఆత్మ ఉండాలి

### రుణ మాఫీకి బ్యాంకులకు రూ.18 వేల కోట్లు జమ

### రైతులకు కొత్త రుణాలు మాత్రం రూ.7,500 కోట్లే

### ఎస్ఎల్‌బిసిలో బ్యాంకుల తీరుపై డిప్యూటీ సిఎం అసంతృప్తి




**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** బ్యాంకుల అధికారులకు లెక్కలు కాదని, వారికి ఆత్మ ఉండాలని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క ఉద్బోధించారు. వ్యవసాయ పంట రుణాల మాఫీ నిమిత్తం బ్యాంకులకు 18 వేల కోట్ల రూపాయలు విడుదల చేశామని చెప్పారు. అయితే బ్యాంకులు మాత్రం ఈ ఖరీఫ్ సీజనులో ఇప్పటి వరకూ రైతులకు కేవలం 7,500 కోట్ల రూపాయలను మాత్రమే కొత్త రుణాలను మంజూరు చేశాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా భవన్‌లో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణాల మాఫీకి సంబంధించి సకాలంలో రైతుల ఖాతాలకు జమ చేయడంలో జాప్యం జరిగితే ఫలితం ఉండదన్నారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నుముక అని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రుణ మాఫీ, రైతు భరోసా ద్వారా సాయం అందిస్తున్నామని వివరించారు. రాబోయే క్వార్టర్‌లో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులకు పూర్తి నిధులు, ఉచిత 24 గంటల విద్యుత్, రెండు లక్షల రుణాల మాఫీ వంటి చర్యల ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని వెల్లడించారు. ఇదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని కూడా ప్రాధాన్యతా అంశంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఇన్నోవేటివ్ పాలసీతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఇటీవల సీఎం విదేశీ పర్యటనలో 36 వేల కోట్ల రూపాయల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారన్నారు.

## డ్రగ్స్ అమ్మినా, వాడినా దొరికిపోతారు.. టి.నాబ్ డైరెక్టర్

### తెలంగాణ కొకైన్ వాడకంలో మూడో స్థానం, గంజాయి వినియోగంలో ఐదో స్థానం

### పట్టణాల నుంచి పల్లెలకు పాకిన వైనం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం పెరగడంపై తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) డైరెక్టర్ సందీప్ శాండిల్యా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎవరైనా సరే డ్రగ్స్ అమ్మినా, వాడినా దొరికిపోవడం గ్యారంటీ అని, ఇందులో మరోమాటే లేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అనేక విషయాలను వెల్లడించారు. తెలంగాణలో డ్రగ్స్ వాడకం పెరగడం అన్నివర్గాలను కలవరపరిచే అంశంగా తెలిపారు. దేశ వ్యాప్తంగా కొకైన్ వాడకంలో మూడవ స్థానం, గంజాయి వాడకంలో ఐదవ స్థానంలో తెలంగాణ వుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో డ్రగ్స్ వాడుతు న్న వారి సంఖ్య 40 వేలకు చేరిందని, ఇది ప్రమాద ఘంటికలు మోగించే విషయంగా ఆయన అభివర్ణించారు.

రాష్ట్రంలో కాలేజీలు, క్యాంపస్‌లు, యూనివర్శిటీలతో పాటు పాఠశాలలోనూ డ్రగ్స్ వాడ కం పెరిగిందని ఆయన తెలిపారు. డబ్బులు వున్న వారు కొకైన్ లాంటి ఖరీదైన డ్రగ్స్ వాడుతుంటే సామాన్యులైన వారు గంజాయితో సర్దుకు పోతున్నారని సందీప్ శాండిల్యా తెలిపారు. హైదరాబాద్ నగ రంలోని కొన్ని పబ్‌లలో మొదలైన ఈ బ్యాడ్ కల్చర్ ప్రస్తుతం పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు పాకి అక్కడ ప్రజల జీవితాలతో ఆడుకుం టుందని ఆయన ఆవే దన చెందారు.

ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలించేందుకు టి.నాబ్ కృషి చేస్తోందని తెలిపారు. పోలీసులతో పాటు అబ్కారీ శాఖతో కలిసి ప బ్‌లతో పాటు ఇతరచోట్ల వరుసగా దాడులు చేస్తూ డ్రగ్స్ స్మగ్లర్లను పట్టు కుంటున్నామని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల వాడకందార్లను పట్టుకునేందుకు అధునాతన టెక్నాలజిని వాడుతూ మెరుగైన ఫలితాలను అందుకుంటున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో డ్రగ్స్ అనేది చేయడం తమ లక్ష్యమని, ఇందుకోసం అన్నివర్గాల వారు తమకు సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎవరైనా సరే...ఎంతటి వారైనా సరే...డ్రగ్స్ వాడినా, అమ్మినా దొరికిపోతారని, ఇది ఖాయమని, ఇందులో మరోమాటకు తావులేదని, డ్రగ్స్ నిరోధంలో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఆయన స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో కవలలు దుర్మరణం

### మరణంలోనూ వీడని బంధం.. మరొకరి పరిస్థితి విషమం

**ఖమ్మం రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఇద్దరు కలిసి ఒకేసారి జన్మిం చారు. ఒకేసారి మరణించిన ఘటన విస్మయానికి గురిచేసింది. దానవాయిగూడెంకు చెందిన మహేష్, నవీన్‌లు ఇద్దరు కవలలుగా జన్మించారు. కాగా ఇద్దరూ ఒకే సారి రోడ్డు ప్రమాదంలో మరణించటంతో ఆ గ్రామంలో మంగళవారం విషాదచాయలు నెలకొన్నాయి. తండ్రి నరసింహారావు హమాలీ పనిచేస్తూ పిల్లల ఇద్దరిని చదివిస్తూ వారిని డిగ్రీ వరకు పూర్తి చేయించారు. ప్రభుత్వం ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయంలో మృత్యువు వారిని కబలించటంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణానాతీతం. వివరాల్లోకెళితే ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఎదురుగా వస్తున్న టాటా ఏసీని, ఆటో ఢీ కొట్టడంతో అక్కడిక్కడే ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెంకి చెందిన అత్తునూరి మహేష్ (22), అత్తునూరి నవీన్ (22) ఇద్దరు అన్నదమ్ములు కలిసి తన స్నేహితుడుతో ఖమ్మంలో కలిసి టూవీలర్‌పై వెళ్తుండగా మద్దులపల్లి గ్రామంలో గల మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ఆటో ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మహేష్, నవీన్ మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా ప్రధాన ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం డెడ్ బాడిలను తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ జగన్, విజయసాయిరెడ్డి పిటిషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతివ్వాలని కోరుతూ మాజీ సిఎం జగన్,ఎంపీ విజయసాయిరెడ్డి వేర్వేరుగా సిబిఐ కోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. విజయసాయిరెడ్డి పిటీషన్‌పై వాదానలు పూర్తి కాగా, తీర్పు ఈనెల 30కి వాయిదా పడింది. జగన్ పిటీషన్‌పై కౌంటరు దాఖలుకు సిబిఐ సమయం కోరడంతో విచారణ బుధవారానికి వాయిదా పడింది. సెప్టెంబర్‌లో యుకే వెళ్లేందుకు జగన్ అమనుతి కోరగా, సెప్టెంబర్,అక్టోబర్‌లో యూరప్ వెళ్లేందుకు విజయసాయిరెడ్డి అనుమతి కోరారు.

## ఆస్కీ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన నిమ్మగడ్డ రమేశ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** అడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఆస్కీ) డైరెక్టర్ జనరల్‌గా రిటైర్ట్ ఐఎఎస్ అధికారి, ఏపీ రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సోమాజిగూడలో ఉన్న బెల్లవిస్టా క్యాంపస్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు. నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ 1982 బ్యాచ్ ఐఎఎస్ అధి కారి, రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ,ఏపీ గవర్నర్‌కు ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు.ఆ తర్వాత ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత ఏపీ ఎన్నికల ప్రధానాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. టిటిడి ఈవోగా కూడా ఆయన పనిచేశారు. ఆస్కీ కోర్ట్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా కొనసాగిన నిమ్మగడ్డ తాజాగా అదే సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## రాఖీ పండుగ రోజు జన్మించిన చిన్నారికి ఉచిత బస్‌పాస్

### ఆర్టీసీ సిబ్బంది సేవాతత్పరతను చాటడం గొప్ప విషయం: సజ్జనార్



**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి రోజు ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి జీవితకాలం ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కల్పించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్‌పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్‌పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.

రాఖీ పండుగ రోజైన సోమవారం గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఓ చిన్నారి జన్మించింది. ఈ చిన్నారికి ఫ్రీ బస్‌పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే కండక్టర్‌తో పాటు గర్భిణి డెలివరీకి సాయం చేసిన వనపర్తిలోని మదర్ అండ్ చైల్డ్ గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్స్ అలివేలు మంగమ్మకు డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఏడాది పాటు ప్రయాణించేలా అవకాశం కల్పించే బస్‌పాస్‌ను అందించింది.

ఈ సందర్భంగా సమయస్ఫూర్తితో వ్యవహరించి సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ భారతి, నర్సు మంగమ్మ, డ్రైవర్, కండక్టర్ల సేవలను టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ప్రశంసించారు. ఆపద సమయంలో ఆర్టీసీ సిబ్బంది సేవాతత్పరతను చాటడం గొప్ప విషయమనీ, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చడంతో పాటు ఆపదసమయంలో తామున్నామని భరోసా కల్పించడం అభినందనీయమని సజ్జన్నార్ పేర్కొన్నారు.

## దమ్మపేటలో 508 కిలోల గంజాయి పట్టివేత


### అదుపులో ఆరుగురు.. మిగిలిన వారికోసం గాలింపు: ఎస్పీ రోహిత్‌రాజ్

**దమ్మపేట,ఏజెన్సీ, ఆగస్టు 20, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో అచ్యుతపురం వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్,దమ్మపేట పోలీస్‌లు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో డిసిఎం వాహనంలో గంజాయి భారీగా పట్టుబడింది.దినికి సంబందించిన వివరాలు జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మంగళవారం దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గంజాయితో పాటు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని మిగిలిన వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. అశ్వారావు పేట నుండి కెమికల్ లోడ్‌తో వస్తున్నా ఎమ్‌ఎచ్ 04 కెయు 4949 నంబరు కల డిసిఎచ్ వ్యాన్ తనిఖీ చేయగా కెమికల్ బస్తాల మధ్యలో ఉన్న 508 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. పట్టు పడ్డ గంజాయి రూ ; 1.77 అక్షల 99 వేల విలువ ఉంటుందన్నారు.విశాకపట్నం నిక్నమ్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి దాని కింద 247 గంజాయి ప్యాకెట్‌లు ఒరిస్సాలోని కోరాపూర్ డిస్ట్రిక్ట్ నుంచి నాసిక్ తీసుకు వెళ్తున్నారు.అలాగే వీళ్ళు కెమికల్స్ ట్రాన్స్‌పోర్ట్ చేసేది కీర ప్రైవేట్ లిమిటేడ్ పూణే వరకు కెమికల్ లోడ్ వెళుతుందన్నారు.అదేవిధంగా వీళ్ల మళ్ళీ గంజాయిని ముంబైకి తరలించటం జరుగుతుందన్నారు.ఈ కేసుకు సంబంధించి 6 గురు ఉన్నారని వీరంతా మహారాష్ట్ర,నాసిక్ జిల్లా వాళ్ళని ఎవ్వరైతే గంజాయి సప్లయ్ చేశారో వాళ్ళ దగ్గర పనిచేసే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నమన్నారు. డ్రైవర్ కోరాపూర్ డిస్టిక్ చెందిన శ్రీను అనే వ్యక్తి మిగిలిన వారు నాసిక్,ముంబైలో గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లు చేసి వివిద చోట్ల అమ్ముతున్నా ఆరు గురు అప్‌కమింగ్‌లో ఉన్నారని తెలిపారు.టాస్క్ ఫోర్స్,దమ్మపేట పోలీస్‌లు భారీ ఎత్తున గంజాయిని పట్టుకున్నారని ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపిందని ఉందన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. కాబోయే భార్యభర్తలు మృతి

**ములకలపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ట్రాక్టర్ బోల్తా పడి కాబోయే భార్యభర్తలు మృతిచెందిన సంఘటన అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామంలో చోటు చేసుకుంది. ములకలపల్లి మండలంలోని వీకె రామవరంకు చెందిన పత్రి నాగమణికి అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన తాటి ప్రసాద్‌కు వివాహం నిశ్చయం కాగా ఈనెల వివాహం జరగాల్సి ఉంది. కాగా ఈ క్రమంలో ప్రసాద్ అత్తగారి ఇల్లు అయిన వికె రామవరంకు తన స్వంత ట్రాక్టర్‌తో వచ్చి ఇక్కడ వ్యవసాయ పనులు రెండు రోజులుగా చేశాడు. తిరిగి స్వగ్రామం వెళ్తున్న క్రమంలోట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో కాబోయే వధూవరులైన ప్రసాద్, నాగమణిలు అక్కడిక్కడే మృతి చెందారు. దీంతో వికె రామవరంలో విషాదం అలముకుంది.

# మోడీ ఉక్రెయిన్ పర్యటన రైలులోనే!



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ప్రధాని నరేంద్రమోడీ 21,22 తేదీల్లో పోలండ్‌లో పర్యటించనున్నారు. 22వ తేదీ పోలండ్ సరిహద్దులోనుంచి రైలుమార్గం గుండా విలాసవంతమైన ట్రైన్‌లో ప్రయాణిస్తూ ఉక్రెయిన్ చేరుకోనున్నారు. ఈనెల 23న ఉక్రెయిన్ చేరుకున్న తర్వాత అక్కడ ఏడు గంటలపాటు పర్యటించనున్నారు. ఇదిలా ఉంటే ఉక్రెయిన్ రష్యా యుద్ధం తర్వాత ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో పర్యటించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గడచిన 30ఏళ్లలో భారతప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఉక్రెయిన్‌రాజధాని కీవ్‌లో ఆదేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీతో ప్రధానిమోడీ చర్చలుజరుపుతారు. ఇరుదేశాలమధ్య దౌత్య సంబంధాలపై చర్చిస్తారు. ఏడుగంటలపాటు గడిపినతర్వాత తిరుగుప్రయాణంలోనూమోడీ రైలుద్వారానే పోలండ్‌కువస్తారు. ఇలా మూడురోజుల పర్యటన ముగించుకుని మోడీ భారత్‌కు రానున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో సహా పలువురునేతలు ఉక్రెయిన్ పర్యటించినపుడు రైలు మార్గాన్నే ఎంచుకున్నారు. మోడీ వెళ్లేసమయంలో పది గంటలు, వచ్చే సమయంలో పదిగంటలపాటు రైలులోనే ప్రయా ణం చేస్తారు. మోడీప్రయాణించే రైలులో విలాసవంతమైన క్యాబిన్లు ఉంటాయి. సమావేశాల కోసం పెద్దపెద్ద టేబుల్స్, సోఫా, టివితోపాటు విశ్రాంతికోసం సౌకర్యవంతమైన పడక గది ఉంటుంది. వీటిభద్రతకూడా అదేస్థాయిలో ఉండేలా ఉక్రెయిన్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లుచేసారు. రష్యాతో యుద్ధం నేపథ్యంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అయితే ఉక్రెయిన్‌కంటే ముందు ప్రధానిమోడీ పోలండ్‌లో పర్యటిస్తారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది : 12-08-2024

ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ శ్రీ బాలాజీ ఆక్వా ఫార్మ్స్, డోర్ నెం.8-76/1, రుద్ర కాలనీ, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501218. మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ వర్దనపు రాజశేఖర, తండ్రి : జోసెఫ్, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260. పార్ట్‌నర్ : శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.09-11-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.09-11-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,45,10,949/- (అక్షరాల ఒక కోటి నలభై ఐదు లక్షల పది వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.10.11.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.23.02.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.26-02-2023న (ఈనాడు : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.09-11-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.170/1983, తేది:19-01-1983 ప్రకారం: శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి. సత్యనారాయణ గారికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు గ్రామం, సుబ్బారాయుడు గుడి దగ్గర, డోర్ నెం.29-1-1, 2,4 వద్ద ఆర్.ఎస్. నెం.43/13లోని 252.07 చ॥గ॥ల స్థలం అందుగల క్రింది అంతస్తు (ఫ్లింత్ ఏరియా 1191.56 చ॥అ॥లు), మొదటి అంతస్తు (ఫ్లింత్ ఏరియా 1191.56 చ॥అ॥లు) మరియు రెండవ అంతస్తు (ఫ్లింత్ ఏరియా 800.40 చ॥అ॥లు)లతో కూడిన ఆర్‌సిసి రూఫ్డ్ భవనం యావత్తు ఆస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.170/1983, తేది:19-01-1983 ప్రకారం) హద్దులు: పడమర : మున్సిపల్ రోడ్డు, తూర్పు : అన్నంనీడి వెంకన్న నాయుడు గారి స్థలం, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ సిమెంట్ వీధి రోడ్డు.

తేది: 17-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# చిత్ర పరిశ్రమలో మహిళలపై లైంగిక వేధింపులు

### మలయాళీ సినీరంగంపై జస్టిస్ హేమ కమిటీ షాకింగ్ నివేదిక

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమలో మహిళలు లైంగిక దోపిడీ, వేధింపులకు గురవడమే కాకుండా కొన్నిసార్లు దాడులు, మోసాలకు సైతం బలవుతున్నారని జస్టిస్ హేమ కమిటీ బయటపెట్టింది. మళయాల చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులకు సంబంధించి జస్టిస్ హేమ కమిటీ షాకింగ్ విషయాలు వెల్లడించింది. ఐదేళ్ల క్రితం 2017ల ఓ నటిపై జరిగిన వేధింపుల సందర్భంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది.

ఇందులో కమిటీకి ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ హేమ (మాజీ హైకోర్టు న్యాయమూర్తి), టీ శారద (సినీ ఆర్టిస్ట్), కేబీ వల్సల కుమారి (మాజీ ప్రభుత్వ ఉద్యోగిని) ఉన్నారు. చిత్ర పరిశ్రమలో పనిచేసే మహిళలపై జరిగే లైంగిక దోపిడి గురించి వారు ఒక నివేదికను రూపొందించారు. ఈ నివేదిక 2019లోనే పూర్తి చేసి ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌కు అందించారు.


అయితే దీనిపై ఒక నిర్మాత హైకోర్టులో పిటీషన్ వేయడంతో నివేదిక ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 295 పేజీలతో రూపొందించిన ఈ నివేదికను ప్రభుత్వం 63 పేజీలను కుదించి ప్రచురించింది. చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం చాలా సందర్భాల్లో మహిళలు లైంగిక దోపిడీకి గురవుతున్నారని జస్టిస్ హేమ కమిటీ స్పష్టం చేసింది. చాలా మంది మహిళలు లైంగిక పరమైన కోరికలు తీర్చకపోతే సినిమాల్లో అవకాశాలు ఇవ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారు.

ఇలాంటి కేసుల్లో దర్శకులు, నిర్మాతలు కూడా ఉన్నట్లు నివేదిక పేర్కొంది. కొన్ని సంర్భాల్లో మద్యం సేవించి మహిళా నటుల ఇళ్లకు వెళ్లి ఇబ్బంది పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎవరైనా మహిళలు అవసరాలను తీర్చకపోతే షూటింగ్ సమయాల్లో వారిని ఇబ్బంది పెట్టడం, ఎక్కువ టేకింగ్‌లు తీసుకుని అగౌరవ పరచడం లాంటివి చేస్తున్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

అయితే ఎక్కువ శాతం మంది మహిళలు ఇటువంటి వాటి గురించి ఫిర్యాదు చేసేందుకు దూరంగా ఉంటున్నారని, తర్వాత ఏం జరుగుతుందోననే భయాందోళనలకు గురవుతున్నారని కమిటీ నేతృత్వం వహిస్తున్న జస్టిస్ హేమ వెల్లడించారు.

# నేచురల్‌గా తెరకెక్కిన 'కమిటీ కుర్రోళ్లు'

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిమెంట్ పిక్చర్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీకుర్రోళ్లు'. సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్ పరిచయం చేస్తూ ఈ చిత్రానికి యదు వంశీ దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 9న ఈచిత్రం విడుదల అవ్వగా. డిఫ రెంట్ కంటెంట్‌తో అన్ని వర్గాల వారిని ఆకట్టుకుని వసూళ్లను రాబడుతోంది. ప్రేక్షకుల ప్రశంసలతో పాటు విమర్శకుల ప్రశంసలను అందుకున్న ఈ సినిమాకు సెలబ్రిటీల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఇప్పటికే సూపర్‌స్టార్ మహేష్, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి, స్టార్ డైరెక్టర్ సుకుమార్, క్రిష్, దేవిశ్రీ ప్రసాద్ ఇలా చాలా మంది కమిటీ కుర్రోళ్లు టీమ్‌ను అభినందించారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి 'కమిటీకుర్రోళ్లు' సినిమాను ప్రత్యేకంగా వీక్షించి ఎంటర్ టీమ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. నిర్మాత నిహారిక కొణిదెల, దర్శకుడు యదువంశీతో పాటు చిత్రంలోని నటీనటులుందరూ చిరంజీవిని కలుసుకున్నారు. వారందరితో చిరంజీవి ప్రత్యేకంగా ముచ్చటిస్తూ సక్సెస్‌లో భాగమైన ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా..చిరంజీవి మాట్లాడుతూ మా నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమాను చూశాను.. చాలా చక్కగా ఉంది. అందరూ కొత్తకుర్రాళ్లే. చాలా బాగా చేశారు. సినిమా చూస్తున్నప్పుడు కొత్తవాళ్లు యాక్ట్ చేస్తున్నారనే విషయాన్ని మరచిపోయాను. ఎమోషనల్ సీన్స్ చాలా చక్కగాపండాయి. నటీనటులందరూ కథానుగుణంగా మేకోవర్ అయిన తీరు అద్భుతం. సినిమాను నేచరల్‌గా చిత్రీకరించటం ఎంటైర్ టీమ్ పడ్డ కష్టం గురించి ఎంత చెప్పినా తక్కువే, అది తెరపై కనిపించింది. రీజనబుల్ బడ్జెట్‌లో సినిమాను తెరకెక్కించిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేకమైన అభినందనలు. దర్శకుడిగా తను చక్కగా ప్లానింగ్‌తో సినిమాలోని ప్రతీ సన్నివేశాన్ని ముందుగా డిజైన్ చేసుకోవడం వల్ల బాగా తెరకెక్కించగలిగారు. రీసెంట్‌గా విడుదలైన సినిమాల్లో కమిటీ కుర్రోళ్లు ముందంజలోఉంటూ మంచి వసూళ్లను రాబడుతుంది.


మెగా స్టార్ చిరంజీవి

# 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' ఇంటర్వ్యూ

రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన సినిమా 'మారుతీనగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఇందులో రావు రమేష్ కుమారుడిగా అంకిత్‌కొయ్య, అతని సరసన రమ్య పసుపులేటి నటించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో ఈ శుక్రవారం సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రమ్య పసుపులేటి మీడియాతో మాట్లాడారు ఆవిడ చెప్పిన విశేషాలు..

**రమ్య మీ గురించి చెప్పండి?**

నాకు నాలుగైదేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి యాడ్స్ చేస్తున్నారు. అనుష్క 'పంచాక్షరి'లో బాల నటిగా చేశా. సూపర్‌స్టార్ మహేష్ బాబు 'స్పైడర్' లోనూ ఓ రోల్‌చేశా. ఆ తర్వాత చదువు కోవాలని గ్యాప్ తీసుకున్నాను. బ్యాచిలర్స్ ఫినిష్‌చేసి సినిమాల్లోకి వచ్చాను. ప్రజలకు రీచ్ అవ్వడానికి ఇన్‌స్టాగ్రామ్ హెల్ప్ అయ్యింది.

**'మారుతీ నగర్ సుబ్రమణ్యం' మీకు అవకాశం ఎలా వచ్చింది?**

దర్శకుడు లక్ష్మణ్ కార్య నన్ను ఇన్‌స్టాగ్రామ్‌లో చూశారట. ఈ అమ్మాయిని పిలవండి, ఆడిషన్‌చేద్దామని టీమ్ మెంబర్స్ చెప్పారంట. ఆఫీసుకు వెళ్లాక ఆడిషన్ చేశారు. నా పెర్ఫార్మన్స్ నచ్చడంతో ఎంపిక చేశారు. చాలా రోజుల తర్వాత మంచి అవకాశం రావడంతో హ్యాపీ ఫీలయ్యను.

**'కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**

నవ్వించడం కష్టం. ప్రేక్షకుల్ని నవ్వించగలిగితే క్యారెక్టర్ పండినట్టు. ఇందులో నా పాత్ర ద్వారా నవ్వించే అవకాశం వచ్చింది. సినిమా చూసిన వాళ్లు అందరికీ నా రోల్ నచ్చుతుంది. 'మారుతినగర్ సుబ్రమణ్యం' ట్రైలర్ చూస్తే గ్లామర్, ట్రెడిషనల్..రెండు విధాలుగా కనిపిస్తున్నారు.'మేడమ్ సార్ మేడమ్' సాంగ్ చూస్తే.. నన్ను అన్ని విధాలుగా చూపించారు. నేను 18 ఇయర్స్ ఓల్డ్ అమ్మాయి రోల్ చేశా. క్యూట్‌అండ్ కింజ్ లవ్ స్టోరీ ఉంటుంది. గ్లామర్, ట్రెడిషనల్.. రెండు విధాలుగా కనిపిస్తా. బబ్లీ, క్యూట్ అండ్ ఇన్నోసెంట్ అమ్మాయి. కొంచెం తింగరితనం ఉంటుంది. కానీ, చాలానవ్విస్తా. నాకు కామెడీ చేయడం చాలాఇష్టం. ఎమోషన్స్ కూడా బాగా చేస్తా.

**అంకిత్ కొయ్యతో మీ వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్?**

వెరీ అమేజింగ్‌కో యాక్టర్. వ్యక్తిగతంగా మనిషికి హెల్ప్ చేసి పర్సనాలిటీ. నటుడిగా ఎలా చేస్తాడో 'ఆయ్'లో చూశాం. వండర్‌ఫుల్ యాక్టర్. మా ఇద్దరి మధ్య సన్నివేశాలు చాలా బావుంటాయి.

**'మేడమ్ సారీ మేడమ్' పాటకు ఈ స్థాయిలో రెస్పాన్స్ వస్తుందని ఊహించారా?**

అవును.. ముందు ఊహించాను. మా దర్శకుడు లక్ష్మణ్ కార్య ట్యూన్ వినిపించారు. పాట వినిపించమంటే.. విడుదల అయ్యే ముందు రోజు వరకు చూపించలేదు. ఆ పాట ట్యూన్ విన్నప్పుడు నచ్చింది. సిద్ శ్రీరామ్ పాడుతున్నారని తెలిశాక పెద్ద హిట్ అవుతుందని అనుకున్నాను.

**రావు రమేష్, ఇంద్రజ వంటి సీనియర్లతో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎలా అనిపించింది?** మొదట భయం వేసింది. నేను కంఫర్టబుల్‌గా ఉండేలా వాళ్లు చూసుకున్నారు. ఓ రోజు సీన్ అయ్యాక రావు రమేష్ 'బాగా చేశావమ్మా' అన్నారు. ఆ తర్వాత నాకు కాన్ఫిడెన్స్ వచ్చింది. ఇంద్రజ ఎక్కువ సీన్స్ స్పేస్ లేదు.ఆవిడ చాలా ప్రెట్టిగా ఉంటారు. వెరీ నైస్ హ్యూమన్ బీయింగ్.


రమ్య పసుపులేటి

# సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈసినిమాను నిర్మించాను. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని సందీర్ రెడ్డి బండ్ల డైరెక్టర్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కానుంది. హీరో సుహాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి 'నా ఫేవరేట్ నా పెళ్లాం' సాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ 'జనక అయితే గనక' సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన మా నిర్మాతలు హర్షిత్, హన్షిత మేడమ్‌కు థాంక్స్. అలాగే మంచి సందర్భాన్ని క్రియేట్ చేసి నాతో మంచి సంగీతాన్ని రాబట్టుకున్న మా డైరెక్టర్ సందీప్‌కి కూడా ఈ సందర్భంగా థాంక్స్ చెప్పుకుంటున్నాను. దిల్‌రాజు ఆఫీసులోకి ఎప్పుడెప్పుడు వద్దామా



అని ఎదురుచూశారు. ఇన్నాళ్లకు ఆ కల నెరవేరింది. ఆయనకు థాంక్స్ అన్నారు. పాటల రచయిత కృష్ణకాంత్ మాట్లాడు తూ 'దిల్‌రాజు మంచి కంటెంట్ సినిమాలను ఎప్పుడూ ప్రోత్సహిస్తుంటారు.'జనక అయితే గనక' సినిమా ఓకొత్త కంటెంట్ రూపొందించారు. విజయ్ బుల్గా నిన్ మంచి సంగీతాన్ని అందించారు. సినిమాని పెద్ద హిట్ చేస్తారని నమ్ముతు న్నాం అన్నారు. హీరోయిన్ సంగీర్తను మాట్లాడుతూ, 'జనక అయితే గనక'లో ఆ వన్ ఆఫ్ ది ఫేవరేట్ సాంగ్ ఇది. నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చిన దిల్‌రాజుకి, డైరెక్టర్ సందీప్‌కి, హీరో సుహాస్, నిర్మాతలు హన్షిత, హర్షిత్‌కి థాంక్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను నమ్మి ఎంకరేజ్ చేసే వాళ్లలో రాజు అంతమంచి వాళ్లు లేరు అన్నారు.

# చివరిదశలో '8 వసంతాలు' షూటింగ్

మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి అండ్ అనంతిక సనీల్ కుమార్ '8 వసంతాలు' పూర్తి కావస్తున్న షూటింగ్, ఇండియాలోని అద్భుతమైన లొకేషన్లలో షూటింగ్ జరుగుతోంది. హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లు నిర్మించడంలో పాపులరూన పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్‌నస కంటెంట్ రిచ్ ఫిల్మ్‌లను కూడా నిర్మిస్తోంది. వారి లేటెస్ట్ ప్రాజెక్ట్ '8 వసంతాలు', మను ఫేంఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహిస్తున్న కాన్సెప్ట్-బేస్డ్ మూవీ. మ్యాడ్ ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ ఈ చిత్రంలో లీడ్ రోల్ పోషిస్తుంది. ఇటీలే విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే ఈ పాత్రకు సంబంధించిన గ్లింప్స్ విడియోను మేకర్స్ విడుదల చేయనున్నారు. ప్రస్తుతం 8 వసంతాలు చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఊటీ, హైదరాబాద్, కన్యాకుమారి తదితర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. మూవీ పూర్తి చేయడానికి టీమ్ నెక్ట్స్ షెడ్యూల్ కోసం కశ్మీర్, ఆగ్రా, వారణాసిలోని విభిన్న ప్రదేశాలకు వెళ్లనుంది. ఈ చిత్రానికి సంబంధించిన ఎడిటింగ్ వర్క్ కూడా జరుగుతోంది. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్, శశాంక్ మాలి ఎడిటర్. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నటీనటులు: అనంతిక సనీల్ కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీర కిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఇఒ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డిఒపి: విశ్వనాథ్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ ములే, ఎడిటర్: శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి, పిఆర్‌వొ: వంశీ-శేఖర్.




జాన్వీ కపూర్ నయా లుక్

# 'బ్రహ్మ ఆనందం' గ్లింప్స్ విడుదల

హాస్య బ్రహ్మ, పద్మశ్రీ బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ఔట్ అండ్ ఔట్‌ఎంటర్‌టైనర్ 'బ్రహ్మ ఆనందం'లో తాత, మనవళ్లుగా అలరించబోతున్నారు. ఫస్ట్-టైమర్ ఆర్‌విఎస్ నిఖిల్ దర్శకత్వం వహిసునతన్న ఈ మూవీని స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ సమర్పిస్తున్నారు. ఇటీవల మేకర్స్ బ్రాహ్మ ఆనందం ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. బ్రహ్మానందం ట్రెడిషనల్ అవతార్‌లో కనిపించిన ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ని విడుదలచేశారు. రాజా గౌతమ్ పరిచయంతో గ్లింప్స్ స్టార్ట్ అవుతుంది. అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్న హోప్ లెస్ యువకుడిగా రాజా గౌతమ్ కనిపించిన తీరు ఆసక్తికరంగా ఉంది. వెన్నెల కిషోర్ అతని స్నేహితుడిగా కనిపించారు. తను లైఫ్‌లో ప్రోగ్రస్‌లేని డాక్టర్. అన్ని సమస్యలు, పరిష్కారాల అల్టిమేట్ బాప్‌గా బ్రహ్మానందం గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. దీంతో డ్రామా మరింత ఆసక్తికరంగా మారింది. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 100శాతం సక్సెస్ రేట్‌తో న్యూ ఏజ్ కంటెంట్ బేస్డ్ సినిమాలను రూపొందిస్తోంది. వారి గత చిత్రాలు మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలను అందించాయి. బ్రహ్మ ఆనందం మరో యూనిక్ ఎంటర్‌టైనర్ కానుంది. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. వెన్నెల కిషోర్ ఫుల్ లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపత్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# 'భలే ఉన్నాడే' హిలేరియస్ ట్రైలర్ రిలీజ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్‌డైరెక్టర. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. అమ్మాయిలంటే, ఆమడ దూరంలో వుండే హీరోపాత్రని హిలేరియస్‌గా పరిచయం చేస్తూ మొదలన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.రాజ్‌తరుణ్, మనీషా కందూర్క్‌ల మధ్య వచ్చే సన్నివేశాలు, వారి లవ్ స్టోరీ చాలా ఎంటర్ టైనింగ్‌గా వున్నాయి. ట్రైలర్‌లో ఫన్‌తో పాటు ఎమోషనల్ ఎలిమెంట్స్ ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ జె శివసాయి వర్ధన్ ఒక యూనిక్ సబ్జెక్ట్‌ని ఎంచుకుని, రాజ్ తరుణ్‌ని డిఫరెంట్ అండ్ హిలేరియస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేశారు. ఇలాంటి డేరింగ్ అండ్ డిఫరెంట్ సబ్జెక్ట్‌ని ఎంచుకున్నందుకు రాజ్ తరుణ్‌ని అభినందించాలి. రాజ్ తరుణ్ పెర్ ఫార్మెన్స్, తన కామిక్ టైమింగ్ అద్భుతంగా వున్నాయి. మనీషా కంద్కూర్ తన గ్లామర్ అండ్ నటనతో ఆకట్టుకుంది. టీవీ గణేష్, హైపర్ ఆది, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యాంగార్ క్యారెక్టర్స్, వారి టైమింగ్ చూస్తుంటే సినిమాలో ఎంటర్ టైమెంట్ అదిరిపోతుందని అర్థమవుతోంది.నగేష్ బనెల్లా కెమెరా వర్క్ బ్రిలియంట్‌గా వుంది, శేఖర్ చంద్ర బ్యాక్ గ్రాండ్ స్కోర్ ఫన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ప్రొడక్షన్ వాల్యూస్‌టాప్ క్యాలిటీలో వున్నాయి. మొత్తానికి హిలేరియస్ ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి బి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివకుమార్ మచ్చప్రొడక్షన్ డిజైనర్.వినాయకచవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.తారాగణం: రాజ్ తరుణ్, మనీషాకంద్కూర్, సంగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, లీలాశాంసన్,వీటిని గణేష్, హైర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యాంగార్, రాచా రవి, సుదర్శన్, శ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, పటాస్ ప్రవీణ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జెశివసాయి వర్ధన్, ప్రెజెంట్స్: మారుతీ టీమ్, నిర్మాత: ఎన్.వి.కిరణ్‌కుమార్, బ్యానర్: రవికిరణ్‌ఆర్ట్, డిఒపి:నగేష్ బానెల్లా, డిఒపి:నగేస్ బానెల్లా, సంగీతం: శేఖర్ చంద్ర, ఎడిటర్: శ్రీకాంత్ పట్నాలయక్ ఆర్, ఆర్ట్: సురేష్ భీమగాని, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ.



# 'తల్వార్'కు పూజ

యంగ్ టాలెంటెడ్ హీరో ఆకాష్ జగన్నాథ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'తల్వార్' పూజాకార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను వార్నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై భాస్కర్ ఇ.ఎల్.వి నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు కాశీ పరశురామ్ రూపొందిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన తల్వార్ సినిమా ప్రారంభోత్సవంలో పలువురు టాలీవుడ్ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నివ్వగా, హీరో కార్తికేయ స్క్రిప్ట్ హ్యాండోవర్ చేశారు. డైరెక్టర్ బాబీ కెమెరా స్విచ్ఛాన్ చేయగా, డైరెక్టర్ బుచ్చిబాబు సాన ఫస్ట్ షాట్ డైరెక్టన్ చేశారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ చిత్రంలో భారీ తారాగణం నటించబోతున్నారు. వారి వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. నటీనటులు: ఆకాష్ జగన్నాథ్, తదితరులు, టెక్నికల్ టీమ్: ఆర్ట్ డైరెక్టర్: విఠల్, ఎడిటర్: ఐల శ్రీనివాసరావు, సినిమాటోగ్రఫీ: త్రిలోక్ సిద్ధు, మ్యూజిక్ డైరెక్టర్: కేశవ కిరణ్, పిఆర్ఒ: జీఎస్‌కె మీడియా (సురేష్-శ్రీనివాస్), డిజిటల్ పార్టనర్: ఎస్‌జె మీడియా స్పాట్, ప్రొడ్యూసర్: భాస్కర్ ఇ.ఎల్.వి, డైరెక్టర్: కాశీ పరశురామ్.




# అక్టోబర్ 10న 'వేట్టైయాన్'

సూపర్‌స్టార్ రజనికాంత్ హీరోగా భారీ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం వేట్టైయాన్. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. సామాజిక పరమైన సమస్యలు తెలియజేసేలా సినిమాలు చేస్తూ విమర్శకులు ప్రశంసలను అందుకున్న దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కాంబోలో రాబోతోన్న ఈ పాన్ ఇండియా మూవీ ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.బ్లాక్ బస్టర్ చిత్రాలు, 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజనీకాంత్, లైకా ప్రొడోన్స్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వెట్టైయాన్'. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాల తర్వాత రజినీకాంత్ సినిమా, రాక్ స్టార్ అనురుద్ రవిచందర్ కలయికలోనూ రానున్న నాలుగో సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'వేట్టైయాన్' చిత్రంలో భారీ తారాగణం కూడా నటిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమైన విషమేమిటంటే అంధాకానూన్, గిరఫ్లార్, హమ్ సినిమాల తర్వాత రజినీకాంత్, అమితాబ్ కలిసి నటిస్తోన్న నాలుగో సినిమా ఇది. ఇంకా ఈ చిత్రంలో మంజువారి యర్, ఫహాద్‌ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికాసింగ్, దుషరావిజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కెఎం. తమిళ్‌కుమరన్ ఆధ్వర్యంలో వెట్టేయాన్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆడియెన్స్ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వడానికి సిద్ధమవుతోన్న ఈ పాన్ ఇండియా సినిమా తమిళ, తెలుగు, హిందీ కన్నడ భాషలోలన రిలీజ్ కానుంది. నటీనటులు: సూపర్‌స్టార్ రజనీకాంత్, అమితాబ్‌బచ్చన్, మంజు వారియర్, ఫహాదాఫాజిల్, రానా దగ్గు బాటి, రోహిణి, అభిరామి, రితికా సింగ్, దుషారా విజయన్ తది తరులు. సాంకేతిక సిబ్బంది: లైకా ప్రొడ క్షన్స్, సుభాస్కరన్, టి.జె.జ్ఞానవేల్, మ్యూజిక్: అనిరుద్ రవిచందర్, సినిమాటోగ్రఫీ: ఎస్.ఆర్. కదిర్, ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, ప్రొడక్షన్ డిజైన్: కె.కదిర్, యాక్షన్: అన్బిరివు, కొరియోగ్రఫీ, దినేష్, పిఆర్ఒ: నాయుడు సురేంద్రకుమార్ - ఫణి కందుకూరి (బియాండ్ మీడియా) భారీ తారాగణం కూడా నటిస్తుండటంతో సినిమపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికర మైన విషయమేమంటే అంధాకానూన్, గిరఫ్తార్, హమ్ సినిమాల ద్వారా


రజనికాంత్, అమితాబ్ కలిసి నటిస్తోన్న నాలుగో సినిమా ఇది.



# అందానికి గులాబీ..

**రంగురంగుల గులాబీలను చూస్తే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. అయితే సౌందర్య పరిరక్షణలోనూ గులాబీల పాత్ర ఎంతో ఉందంటు న్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందామా?**

నల్లటి వలయాలు దూరం... కళ్ల కింద వలయాల సమస్యకు చెక్ పెట్టడానికి గులాబీలను ఉపయోగించవచ్చు. కొద్దిగా రోజ్‌వాటర్‌ని తీసుకొని అందులో కాటన్‌ను ముంచి కళ్లకింద మృదువుగా మర్దన చేయాలి. ఇలా కనీసం రెండు రోజులకోసారి చేస్తే ఫలితం ఉంటుంది. గులాబీ రేకల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తాయి.

**క్లెన్సర్‌గానూ :..** గులాబీ మంచి క్లెన్సర్‌గా కూడా పని చేస్తుంది. రోజ్‌వాటర్ మన ముఖంపై ఉన్న జిడ్డుని, పేరుకుపోయిన మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా మార్చుతుంది. అంతేకాదు.. గులాబీ రేకల్లోని సహజసిద్ధమైన నూనెలు చర్మాన్ని తేమగా ఉంచేందుకు సహకరిస్తాయి. అందుకే స్నానం చేసే నీటిలో కొద్దిగా రోజ్‌వాటర్ లేదా కొన్ని గులాబీ రేకలను వేసుకుంటే చర్మం మెరుపును సంతరించుకుంటుంది.

విటమిన్ 'సి' పుష్కలం... గులాబీల్లో విటమిన్ 'సి' శాతం ఎక్కువ. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేసి అతినీల లోహిత కిరణాల నుంచి రక్షణ కల్పిస్తుంది. అందుకే ఎండలోకి వెళ్లేముందు రోజ్‌వాటర్ అప్లై చేసుకొని వెళ్లడం మంచి దంటున్నారు నిపుణులు. అంతేకాదు. గులాబీ ట్యాన్‌ని కూడా తొలగిస్తుంది. దీనికోసం కీరా దోస, గులాబీ, గ్లిజరిన్‌లు కలిపిన ప్యాక్‌ని వేసుకుంటే ఫలితం ఉంటుంది.

**జుట్టు ఆరోగ్యానికి ...** గులాబీల్లో ఉండే సహజ సిద్ధమైన కండిషనింగ్ గుణాలు జుట్టును పట్టుకుచ్చులా మెరిసేలా చేస్తాయి. దీనికోసం మీరు వాడే షాంపూ లేదా కండిషనర్‌లో కొన్ని చుక్క రోజ్ వాటర్ కలుపుకొంటే సరి లేదా గులాబీ రేకల పేస్ట్‌ను జుట్టుకు, కుదుళ్లకు పట్టించి కాసేపయ్యాక తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది.



# ఆమె ఇరవై యేళ్ల కళ ఓ సినిమా !

**చెన్నెబోయిన వెంకట నరసమ్మ.. సాధారణ పల్లెటూరి మహిళ.. పేదరికంతో చదువుకోలేకపోయినా.. తెరపై అనుబంధాలు, ఆప్యాయతల్ని చూసి సినిమాపై ఇష్టం పెంచుకుంది. ఊరుదాటి వెళ్లకపోయినా.. ప్రపంచమంతా చూసే చిత్రం తీయాలనుకుంది. అందుకోసం రెక్కలు ముక్కలు చేసుకుంది. ఒక్కొక్క రూపాయి కూడబెట్టింది. 90 లక్షలు పోగేసింది.. ఎలాగైతేనేం.. తీసేసింది !**

అదీ దురాచారానికి బలైన స్త్రీల జీవితాల్ని ప్రశ్నిస్తూ.. అదెలానో.. ఆ కథేంటో ఆమెనే కనుక్కుంటే పోలా.. !

ఏంటీ న్వువ్వు సినిమా తీస్తావా.., అసలు సినిమా తీయడానికి ఎన్ని డబ్బులు కావాలో తెలుసా.. అని అంతా హేళన చేసినవారే. ఎంత చెప్పినా నేను అదే పాట పాడుతున్నా అని కోపంతో మా పెద్దబ్బాయి ఇంట్లోనుంచి వెళ్లిపోయాడు.

అసలీ పిచ్చి.. కనిగిరి శ్రీనివాసా హాలులో బ్రహ్మంగారి జీవిత చరిత్ర చూసినప్పటి నుంచి మొదలైంది. అప్పటికి నా వయసు పదకొండేళ్లు. అప్పట్నుంచి అమ్మని రెండు రూపాయలు అడగడం, చద్ది మూటకట్టుకుని ఫ్రెండ్స్‌తో నడుచుకుంటూ వెళ్లి సినిమాలు చూసి రావడం.. ఇదే పని. పొట్టేలు పున్నమ్మ, చిన్నమామయ్య.. ఇలా చాలానే చూశా. పద్నాలుగేళ్లకు పెళ్లయ్యింది. అత్తగారిది కొనకనమిట్ల దగ్గర పెదరికట్ల. మావారు వెంకటేశ్వర్లు రైతు. తరవాత ఆయనతో కలిసి'పుట్టింటికి రా చెల్లి' సినిమాకి వెళ్లి బోరున ఏడ్చా. అప్పుడే ఎలాగైనా అలాంటి ఓ సినిమా తీయాలనుకున్నా.

**ఎంతున్నాయో తెమ్మన్నారు!...** సినిమా నిర్మాణానికి డబ్బులు దాయాలని ఓ పెద్ద డిబ్బీకొని తెచ్చా. అప్పటికి మాకు మూడెకరాల పొలం, 70 గొర్రెలు, మేకలు, 30 గేదెలు ఉండేవి. వ్యవసాయం చేస్తూ, పశువుల్ని చూసుకుంటూ.. పాలు అమ్మేదాన్ని. ఇలా వచ్చిన డబ్బుల్లో సగం ఇంటి ఖర్చులకు ఉంచి మిగిలినవి డిబ్బీలో వేసేదాన్ని. ఇలా ఇంట్లో తెలియకుండా గత ఇరవై ఏళ్లుగా వందా రెండొందలూ వెయ్యి చొప్పున అందులో వేస్తూ వచ్చా. మాటిమాటికి సినిమా గురించే మాట్లాడుతుంటే ఓసారి మా ఇంటాయనకీ అబ్బాయికీ విసుగొచ్చి ఎంత దాచావో తీసుకురా..

సినిమా తీయడం అంటే మాటలనుకుంటున్నావా అన్నారు. వెంటనే ఆ కుండను పగలకొట్టి లెక్కపెడితే రూ.29 లక్షలు పైనే ఉన్నాయి. అది చూసి వాళ్లు షాకయ్యారు. ఆపై నా దృష్టి మరల్చడానికి అవి సరిపోవన్నారు. దీంతో మళ్లీ సంపాదనలో పడ్డా. కూలికి వెళ్లా, చెరకు రసం అమ్మా, టిఫిన్ బండి పెట్టా. చివరికి కొవిడ్ సమయంలో మా ఊరి కొండ అంచున రాగి సంగటి హోటల్ ఏర్పాటు చేశా. నా లక్ష్యం ఒకటే సినిమా తీయాలి. నేనిక పట్టు వదలడం లేదని మా అబ్బాయి కోపగించి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎలాగోలా తన స్నేహితుల సాయంతో నా బిడ్డ ఆచూకీ తెలుసుకున్నా. ఏదో విధంగా సర్దిచెప్పా. చివరికి వాడి మనసు మారింది. నేను కోరుకున్నట్లు సినిమా తీయడానికి అంగీకరించాడు. నా ఊహలకు తగ్గట్టు ఓ కథ రాశాడు. తరవాత హైదరాబాద్‌కి వెళ్లి.. సినీ పరిశ్రమలో చిన్నచిన్న ఉద్యోగాలెన్నో చేశాడు. స్టూడియోలక వెళ్లి ఎందరో దర్శకుల్నీ నిర్మాతల్నీ కలిశాడు.

**ఎన్ని పనులు చేశానో...** చివరికి నటుడు రవిబాబుని కలిస్తే.. కథంతా విని సినిమా తీయడానికి అంగీకరించారు. సంతోషంతో నేనూ వెళ్లి ఆయన్ని కలిశా. నా పట్టుదలకు ఎంతో ముచ్చటపడ్డారు. తరవాత కొన్నాళ్లకు షూటింగ్ మొదలైంది. అయితే, నేను అనుకున్నట్లు ఆ డబ్బులూ సరిపోలేదు. దీంతో ఉన్న పొలాన్నీ అమ్మేశా. ఆ మొత్తమూ చాలక పుస్తెలనూ ఇచ్చేశా. మహిళా పాత్రలు బలంగా ఉంటే నాకు ఇష్టం. చదువు లేకపోయినా, సినిమా పరిజ్ఞానం ఎప్పటికప్పుడు పెంచుకున్నా. తెలంగాణలో దేవదాసీ వ్యవస్థలాగానే ఒకప్పుడు కోస్తాంధ్రలో మాతంగి ఆచారం ఉండేది. చాలాసార్లు వాళ్లని దగ్గర నుంచి చూశా. వాళ్ల పరిస్థితికి బాధపడేదాన్ని. ఇప్పుడు ఆ వ్యవస్థ మనుగడలో లేదు. కానీ వాళ్ల జీవితాల్లో నేటికీ మార్పులేదు. అందుకే, ఈ దురాచారానికి వ్యతిరేకంగా రాసుకున్న కథతో సినిమా తీశాం. 'స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' పేరుతో త్వరలో విడుదల కానుంది. రవిబాబు ప్రధాన పాత్రలో కనిపించను న్నారు. నిర్మాతగా నా పేరూ తెరపై కనిపిస్తుంది. మా అబ్బాయి వెంకట రవీంద్రనాథ్.. దీనికి దర్శకుడు. ప్రస్తుతం విడుదల పనులు జరుగుతున్నాయి. సినిమాకోసం నేను హోటల్ కట్టేస్తే ఎలా? అందుకే, ఆ పనుల్లో మా ఆయనా అబ్బాయీ ఉంటే.. నేనిక్కడ వండి వడ్డిస్తున్న



# ఆధారం ఇస్తేనే ఆరోగ్యంగా..



ఎండా, వానా, చలీ.. వంటివాటి నుంచి మనం రక్షణ ఏర్పాటు చేసుకున్నట్లే మొక్కల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే అవి ఆరోగ్యంగా ఉంటాయి.

- వర్షం, బలమైన గాలుల వల్ల పొడవుగా ఉన్నవీ, కాయలూ, పండ్లతో ఉన్న మొక్కలు రకాలూ ఇట్టే విరిగిపోతుంటాయి. అలాకాకుండా ఉండాలంటే మొక్కలను గ్రిల్‌కో,పెద్ద చెట్టుకో తాడుతో కట్టేయాలి.
- వర్షాకాలంలో కుండీల్లో అదనపు నీరు నిలిచి మొక్కలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. వీలైతే వాటిని రూఫ్ కిందకో, పెద్ద చెట్టు నీడకో తెచ్చి పెట్టడం మేలు. ఆ అవకాశం లేకపోతే మొదలు చుట్టూ ప్లాస్టిక్ షీట్ కప్పేయండి.
- తరచూ వర్షాల్లో తడవడంవల్ల ఆకులూ, పూలూ వాడిపోవడం, కుళ్లిపోవడం జరగొచ్చు. అలాంటివాటిని ఎప్పటికప్పుడు తీసేయాలి. లేదంటే ఈ సమస్య మిగిలిన భాగాలకూ వ్యాపించొచ్చు. ఇలాంటప్పుడు బేకింగ్ సోడా, కార్న్‌పౌడర్, దాల్చినచెక్క పొడి వంటివి చల్లుకుంటే సరి. తెగుళ్లను నియంత్రించొచ్చు.

**చెలి చిట్కా** స్వెట్టర్లను ఉతికేటప్పుడు డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెం సేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండేఊలుకు ఏ మాత్రం దెబ్బతగల కుండా బ్రష్ చేయాలి.

# స్నేహితురాలు ఉండాల్పిదే..

**పనిలో బిజీగా ఉన్నా, కుటుంబ బాధ్యతల్లో పడిపోయినా కొంతమంది అమ్మాయిలు మొదట** త్యాగం చేసేది స్నేహితులనే కానీ, మనల్ని మన మలుచు కోవాలన్నా, భావోద్వేగాలను పంచుకోవాలన్న స్నేహానికి మించిన బంధం ఏముంటుంది చెప్పండి. నిజానికి అమ్మాయిల మధ్య ఉండే స్నేహం ఒకింత ప్రత్యేకమైంది. ఎందుకంటే, మనసువిప్పి మాట్లాడుకోవడానికి ప్రతిఒక్కరికీ ఓ స్నేహితురాలు ఉండాల్సిందే. యూసిఎల్ఎ పరిశోధన ప్రకారం, మహిళలకు ఒత్తిడి కలిగినప్పుడు.. దాన్ని ఎదుర్కోవడంలో భాగంగా మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిలో ఆక్సిటోసిన్, ఈస్ట్రోజన్ కొన్ని.



అవే మనం పిల్లలతో ఆడుకునేలా, ఇతర మహిళలతో స్నేహం చేయడానికి కారణమవుతాయట. దాంతో ఒత్తిడి దూరమై ప్రశాంతంగా ఉండగలుగుతాం. అయితే, ఈ కామింగ్ ఎఫెక్ట్ మగవారిలో ఉండదట. ఎందుకంటే వాళ్లు ఒత్తిడికి గురైనప్పుడు టెస్టోస్టిరాన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తయ్యి, ఆక్సిటోసిన్ ప్రభావాన్ని తగ్గిస్తుందట. కాబట్టి, ఒత్తిడి ఎదురైనప్పుడు అబ్బాయిలూ, అమ్మాయిలూ వేరుగా స్పందిస్తారట. అంతేకాదు, స్నేహితులతో ఎక్కువ సమయం గడిపే మహిళల్లో వయసు పైబడ్డాక వేధించే శారీరక బలహీనతలు వచ్చే అవకాశం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనలో తేలింది. అంతేనా, మన భావాలు పంచుకునే స్నేహితులు లేకుంటే, ఒత్తిడి గూడుకట్టుకుపోయి బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయట. ఇక, సుమారుతొమ్మిదేళ్లపాటు స్నేహితులతో నాణ్యమైన సమయం గడిపిన వారిలో మరణించే ప్రమాదం 60శాతానికి పైగా తగ్గిపోతుదనీ పరిశోధనలు చెబుతున్నాయి. దీన్నిబట్టి దీర్ఘాయుష్షును అందించే జీవనమంత్రం స్నేహమే అని అర్థమవుతుంది.

# క్యాలీఫ్లవర్ పకోడీ

**కావలసిన పదార్థాలు :** చిన్నగా తుంచిన క్యాలీఫ్లవర్ పూలు-రెండు కప్పులు, శనగపిండి-కప్పు, ఉప్పు, పసుపు-పావు చెంచా చొప్పున, అల్లం వెల్లుల్లి ముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు చారెడు,కచ్చాపచ్చాగా నూరిన పచ్చిమర్చి-చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ఒక పాత్రలో శనగపిండి,ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూరిన పచ్చిమర్చి, కొత్తిమీర తరుగు వేసి కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ కొంచెం గట్టిగా కలుపుకోవాలి. చిన్నగా తుంచిన కానయలీఫ్లవర్ పూలను పిండిలో ముంచి తీసి కాగిన నూనెలో దోరగా వేయించుకంఉటే సరిపోతుంది. కమ్మటి క్యాలీఫ్లవర్ పకోడీ చిన్నా పెద్దా అందరికీ నచ్చుతాయి.



# ఓట్స్‌తో మెరిసే చర్మం


**మీది జిడ్డు చర్మమా? మొటిమలూ, మచ్చలూ ఇబ్బంది పెడుతున్నాయా?** అయితే, కీరదోస, ఓట్స్ ఫేస్‌మాస్క్‌ను ప్రయత్నించండి. ముందుగాతొక్క తీసిన కీరదోస ముక్కలను మిక్సీలో వేసి మెత్తని ముద్దగా చేసుకోండి. దానికి రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌ను కలిపి మరోసారి మిక్సీ పట్టండి. ఆ మిశ్రమానికి ఓ టీస్పూన్ తేనె వేసి కలిపి.. శుభ్రపరచుకున్న ముఖానికి రాయాలి. అరగంట అయ్యాక, గోరువెచ్చని నీటితో ముఖం కడిగేసుకుంటే సరి. కీరదోస చర్మాన్ని చల్లబరిచి వాపును తగ్గిస్తుంది. మచ్చలు మానేలానూ చేస్తుంది. ఓట్స్‌లో అధికంగా ఉండే జింక్.. ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, మొటిమలు పెరగకుండా చేస్తుంది. కాబట్టి, తరచూ ఈమాస్క్‌ను వేసుకుంటే మెరిసే చర్మం మీ సొంతమవు తుంది.



# పోషకాల 'పుట్ట'

ఒక్కో సారి మనసు దిగులుగా ఉంటుంది. భావోద్వేగాలూ పెల్లుబుకుతూ ఉంటాయి. కానీ, ఇలా తరచూ జరుగుతూ ఉంటే మాత్రం మీ డైట్‌లో కొన్నిరోజులు మాష్రూమ్‌ని చేర్చుకుని చూడండి.

ఇందులోని పొటాషియం ఆ భావనని పోగొట్టి కొన్ని రోజులు మష్రూమ్‌ని చేర్చుకుని చూడండి. ఇందులోని పొటాషియం ఆ భావనని పోగొట్టి మిమ్మల్ని చురుగ్గా మారుస్తుందని చెబుతోంది పెన్ యూనివర్సిటీ పరిశోధన. ఇది కాదు..గతంలో ఓ అధ్యయనం పుట్టగొడుగుల్లో లభించే ఎర్గోథియోనీన్ అనే యాంటీకానఇసడెంట్‌కి..రొమ్ము క్యాన్సర్ కణాలతో పోరాడి అకాల మృత్యు ముప్పుని తగ్గించే శక్తి ఉందనీ వెల్లడించింది. ఇంతేనా మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ వీటిని తినడం వల్ల అందుకోవచ్చు. సాధారణంగా వర్షాకాలంలో మష్రూమ్స్ ఎక్కువగా దొరుకుతాయి. ఇవి రుచిలోనూ, పోషకాల్లోనూ నాన్‌వెజ్‌కిపోటీనివ్వ గలుగుతాయి.



అందుకే, వీటికి సూపర్‌ఫుడ్ అనే పేరూ ఉంది. అయితే, ప్రపంచ వ్యాప్తంగా పుట్ట గొడుగుల్లో రెండు వేల రకాలు ఉంటే, మన దేశంలో 283 జాతులున్నాయి. వాటిల్లో వైట్ బటన్ మాష్రూమ్, ఆయిస్టర్ మష్రూమ్, చైనీస్ మష్రూమ్, మిల్కీ మష్రూమ్ వంటివాటినే మనం ఎక్కువగా పెంచుతాం. తింటుంటాం. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్..యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తాయి. ఇందులోని పోషకాలు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకల్ని దృఢంగా మార్చే డి విటమిన్, ఆహారాన్ని శక్తిగా మార్చి శరీరానికి అందించే బి12 వంటి కీలకమైన పోషకాల్నీ అందిస్తాయి. కండరాల పనితీరుని, వ్యాధినిరోధకశక్తినీ పెంపొందించే ప్రొటీన్ కూడా పుట్ట గొడుగుల నుంచి తగినంతగా అందుతుంది. ఆరోగ్యానికి రక్షణనూ కల్పిస్తుంది.

# ఈ కాలంలో ఆరోగ్యంగా..

**వాతావరణం మారినప్పుడు..అందులోనూ వర్షాకాలంలో వివిధ వ్యాధుల బారిన పడడం మామూలే. అయితే ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో ఈ సమస్యలు మరింత అధికం. ఈ క్రమంలో-వానలు కురిసే వేళ దగ్గు, జలుబు, జ్వరాల వంటి సమస్యల బారిన పడకుండా ఈ పానీయం ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు.**

**కావాల్సి పదార్థాలు :** మరిగించిన నీరు-2 కప్పులు, నిమ్మకాయలు-ఒకటిన్నర, తాజా అల్లం రసం-ఒకటిన్నర టేబుల్ స్పూన్, మామిడి అల్లం-టేబుల్ స్పూన్, తేనె-2 టేబుల్ స్పూన్లు, తేనె-2 టేబుల్ స్పూన్లు, ఉప్పు-చిటికెడు, దాల్చిన చెక్క -(రుచి కోసం).

**తయారీ :** ముందుగా ఒక గిన్నె/టీపాట్ లోకి తేనె, నిమ్మరసం, అల్లం రసం, మామిడి అల్లం, దాల్చిన చెక్క, ఉప్పు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమానికి మరిగించిన నీటిని జత చేసి తేనెతో పాటు మిక్స్ చేసిన పదార్థాలన్నీ కరిగిపోయే వరకు బాగా కలపాలి. ఆ తర్వాత దీనిపై మూత పెట్టి 5-6 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆపై ఒక కప్పులోకి వడకట్టుకుని తాగాలి.



**వేటితో ఏ ప్రయోజనం:**
- తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థ పనితీరును క్రమంగా మెరుగుపరుస్తాయి.
- అల్లంలో పుష్కలంగా ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరాన్ని డీటాక్సి ఫై చేస్తాయి. దీంతో జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు కూడా మెరుగుపడుతుంది.
- నిమ్మలో సహజంగా ఉండే సి-విటమిన్, పొటాషియం రోగ నిరోధక శక్తి పెరగడానికి సహకరిస్తాయి. అలాగే శరీరంలోని విష పదార్థాల ప్రభావాన్ని తగ్గిస్తాయి.



- ఇక మామిడి అల్లం పోషకాల సమూహం. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కీళ్లనొప్పులు, చర్మంపై దురద, గాయాల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అదే విధంగా దగ్గు, అజీర్తి సమస్యలను తగ్గిస్తాయి.

# శుభసూచకం

ఆధ్యాత్మికం

మాసాలలో శ్రావణం అత్యంత ఫల ప్రదమైనదని పలువురి నమ్మకం ఈ మాసములో వచ్చే పండుగలు, శుభమూహుర్తాలు మిక్కుటం. నాగపంచమి ఈ మాసంలోనే ఎక్కువగా ఆచరిస్తారు. రక్షాబంధన్ కూడా శ్రావణంలోనే రావడం, అక్కాతమ్ముడుల అపూర్వ బంధనానికి ప్రతీక. ఇక ప్రతి సోమవారంలలో శివాలయాలు కిక్కరిసి పోతుంటాయి. ఓం నమంః శివాయ అని భక్తులు తమ భక్తిని ప్రదర్శిస్తూ పునీతమైతారు. ప్రతి మంగళవారం గౌరీదేవి పూజలు మగువలు, పెళ్లికాని స్త్రీలు, వివాహ బంధం పటిష్టం కావడానికి ఆలు మగల మధ్య వచ్చే సంఘర్షణలు సమసిపోవాలని గౌరి పూజ చేస్తారు. గౌరి అంటే పార్వతి దేవి ఆ దేవి కటాక్షం ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటారు. భర్త ఉన్న స్త్రీలే కాకుండా కోల్పయిన వారు కూడా గౌరి దేవతను కొలుస్తారు అందరిని కరుణించే స్త్రీ మూర్తి గౌరి. అందుకే మంగళగౌరి వ్రతం ప్రతి వారం అందులో ఈ మాసంలో మంగళ వారం ఆచరిస్తే పుణ్యం ఉంటుందని ఓ విశ్వాసం. చాలామంది స్త్రీలు, యువతులు వారి పేర్లు మంగళ అని మంగళగౌరి అని, గౌరిశ్రీ అని పార్వతి అని ఇలా దేవతల పేర్లు పెట్టుకుం టారు. ఊరికే దేవి పేర్లు పెట్టుకుంటే చాలదు. ఆ దిశలో వారి ప్రవర్తన మాట తీరు కూడా సౌమ్యంగా ఉండాలి. మొత్తానికి స్త్రీలు కోపం ప్రదర్శించకుండ సంయమనం పాటించి సంసారంలో తగిన జాగ్రత్తలు పాలిస్తే అది శ్రావణంలో పాటిస్తే బాగుంటుంది. అది క్రమంగా అలవాటుగా మారి ప్రతి గృహంలో నిత్య శోభ ఉంటుందని విశ్వాసం.



**- కునుమ ఎల్లారెడ్డి**

# పేదవాడి యాపిల్‌గా..

దోరదోర జామకాయలను చూడగానే చట్టుకున్న కొరుక్కుని తినేయాలనిపిస్తుంది. పచ్చగా, చూడచక్కగా ఉండే వీటిలో పోషకాలూ ఎక్కువే. పేదవాడి యాపిల్‌గా పిలిచే వీటిల్లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలెన్నో..

- వీటిల్లో విటమిన్-సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి.. తరచూ అనారోగ్యాల బారినపడకుండా కాపాడుతుంది. అంతేకాదు ఈ విటమిన్ తెల్లరక్తకణాల ఉత్పత్తికీ తోడ్పడుతుంది.
- వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ బారి నుంచి శరీరాన్ని కాపాడతాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి.
- వీటిల్లో ఉండే అధిక పొటాషియం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండెపోటుకు గురికాకుండా సాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికీ తోడ్పడుతుంది.
- జామ కాయల్లో ఉండే పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సాయపడతాయి.



- ఎక్కువగా ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాదు మలబద్ధకాన్నీ పోగొడుతుంది.పీచు ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునేవారికి ఇవి సరైన ఎంపికకాగలవు.
- వీటిల్లో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్య లక్షణాలను ఆలస్యం చేస్తాయి.



## ఎటిపి 250 టోర్నీలో సుమిత్ ఔట్

**ఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టోర్నీలో భారత్ టాప్ ర్యాంకు టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని నార్త్ కరోలినా వేదికగా జరుగుతున్న విన్స్‌టన్ సేలం ఎటిపి టోర్నీలో నాగల్ తడబడ్డాడు. పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో నాగల్ 4-6, 2-6తో క్రొయేషియాకు చెందిన బోర్నా కోరిచ్ చేతిలో పరాభవం పాలయ్యాడు. గంటా పది నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో కాస్త ప్రతిఘటించిన నాగల్ రెండో సెట్‌లో మాత్రం చేతులెత్తేశాడు




## ఇండియన్ బాక్సింగ్ లీగ్‌కు డబ్ల్యుబిసి ఆమోదం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ (ఐపిబిఎల్) మరియు 12 ఆర్ ఫాంటసీ బాక్సింగ్ యాప్‌కు వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్ (డబ్ల్యుబిసి) అధికారిక ఆమోదం లభించింది. ఇండియన్ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ భారత్‌లో డబ్ల్యుబిసి గుర్తింపు పొందిన ఏకైక ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఫలితంగా ఐపిబిఎల్ ద్వారా ఔత్సాహిక భారతీయ బాక్సర్‌లకు విశ్వవ్యాప్త గుర్తింపు దక్కే అవకాశం కలిగింది.

ఈ డీల్‌ను ఐపిబిఎల్ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తుందని లీగ్ అడ్వైజర్ దగ్గుబాటి రానా అన్నాడు. భారత్‌లో బాక్సింగ్‌ను ప్రముఖ కీడగా మార్చేందుకు ఐపిబిఎల్ బృందంతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపాడు. ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్ (ఐబిసి) వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్‌తో కలిసి చాలా కాలంగా భారత్‌లో బాక్సింగ్ ఎదుగుదలకు పనిచేస్తుందని ఐపిబిఎలన సహ వ్యవస్థాపకుడు ప్రశాంత్ సింగ్ అన్నాడు. ఐబిసి రెండు వేల మంది క్రియాశీల బాక్సర్‌లకు మద్దతు ఇస్తుందని తెలిపాడు.

# ఐదుగురు ప్లేయర్లు ఔట్

## ఇంగ్లండ్ ఓటమిలో వీరే కీలకం
## బంగ్లా టెస్టు సిరీస్‌కు మాత్రం దూరం
## టీమిండియాలో భారీ ఛేంజ్

**ఢిల్లీ:** వచ్చేనెల నుండి బంగ్లాదేశ్, టీమిండియాకు మధ్య సిరీస్ ప్రారంభం కానున్నాయి. చెన్నై వేదికగా సెప్టెంబరు 19 నుండి భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 2-టెస్టుల సిరీస్‌ను నిర్వహించనున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిరీస్ దృష్ట్యా ఇంకా టీమిండియా ఆటగాళ్ల పేర్లను ఇంకా అధికారికంగా ప్రకటించ లేదు. బంగ్లాదేశ్‌తో తలపడే టీమిండియా జట్టు కూర్పుకు ముందు ప్రస్తుతం ఉన్న టీమ్ సభ్యుల్లో భారీ స్థాయి లో మార్పులు చేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందినసెలక్టర్లు నిర్ణయించుకున్నారు. బంగ్లా దేశ్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనే టీమిండియాలో ఎవరిని ఉంచాలి, ఎవరనిని తొలగించాలనే దానిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇటీ వల జరిగిన 5-టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించడంలో టీమిండియాలో కీలకంగా వ్యవహ రించిన 5గురు ప్లేయర్లను బంగ్లాదేశ్‌తో తలపడే భార త్ జట్టు నుండి తొలగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అటువంటి తొలగించే జాబితాలో సర్ప రాజ్ ఖాన్‌ను చేర్చినట్లు తెలుస్తోంది. దేశ వాళ్లీ క్రికెట్ లో సూపర్ ప్రదర్శన, సుదర్ఘీ నిరీక్షణ తర్వాత, ఇం గ్లండ్‌తో జరిగిన భారత్‌టెస్టు జట్టులో చేరిన సర్పరాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 3 మ్యాచ్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో



200 పరుగులు, 3 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ కాలంలో సర్పరాజ్ సగటు 50గా ఉంది.. అయితే ఇంత అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ బాంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో అతడిని భర్తీ చేయడం కష్టం. అలాగే ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కోసం అద్భుతమైన ఇన్నింగ్‌లు ఆడిన తర్వాత రజత్ పాటిదార్‌ను ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు జట్టులో చేర్చారు. అయితే ఇప్పుడు బాంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు భారత్ జట్టు నుండి రజత్ పాటిదార్‌కు ఉద్వాసన పలికే చాన్స్ ఉంది. అలాగే ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కెఎస్ భరత్‌ని జట్టులోకి తీసుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన చేసినా బ్యాటింగ్‌లో ఎలాంటి ప్రత్యేక మార్కును వదలక పోవడంతో పాటు, రిషబ్ పంత్ పునరాగమనంతో బాంగ్లా టెస్టు సిరీస్‌కు భారత్ టీమ్‌లో భరద్‌ను ఎంపిక చేయడం అంత సులభం కాదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తన అద్భుతమైన బ్యాటింగ్ తర్వాత వెలుగులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి టెస్టు సిరీస్‌లో ఆడిన ఏకైక మ్యాచ్‌లో 65 పరుగులు చేశాడు. అయితే టీమిండియాలోకి కీలక ఆటగాళ్లు తిరిగి వచ్చిన నేపథ్యంలో దేవదత్ ఎంపిక చాలా కష్టమే అవుతుంది.

కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన అరంగేట్రం మ్యాచ్‌లో మూడు అద్భుత వికెట్లు తీసిన భారత్ యువ బౌలర్ ఆకాశ్‌దీప్‌కు బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో భారత్ స్క్వాడ్‌లోకి తిరికి రావడం చాలా కష్టం. వాస్తవానికి ఇంగ్లాండ్‌ప అద్భుత ప్రదర్శన చేసిన ఆకాశ్‌ను బంగ్లా సిరీస్ సమయానికి సీనియర్ బౌలర్లు పురాగమనం కారణంగా భారత్ జట్టు నుండి తొలగించేందుకు రంగం కూడా సిద్ధమైంది.

## ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం
### భూటాన్‌ను ఓడించి భారత్‌ను గెలిపించిన మునీరుల్




**ఢిల్లీ:** అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం చేసింది. దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (శాఫ్) అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో గ్రూప్ బిలో భాగంగా నేపల్‌లోని లలిత్‌పూర్‌లో జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 1-0 గోల్ తేడాతో భూటాన్‌ను ఓడించింది. భారత్ తరపున మునీరుల్ మౌలా 37వ నిముషంలో ఏకైక గోల్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి అర్థభాగంలోనే గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లిన భారత్ చివరి వరకూ దాన్ని కాపాడుకుంది. అయితే ఒత్తిడికి గురైన భూటాన్ ఆటగాళ్లు పదే పదే భారత్ ప్లేయర్లతో వాగ్వాదానికి దిగారు. దీన్ని తిప్పికొట్టే ప్రయత్నంలో భారత్ ఆటగాళ్లు ధీటుగా బదులిచ్చారు. ఈ నేపథ్యంలో ఇద్దరు భారత్ ఆటగాళ్లు, ఓ భూటాన్ ప్లేయర్‌కి రిఫరీ రెడ్ కార్డు చూపి మైదానం నుండి బయటకు పంపించివేశాడు.

ఫలితంగా ఆట 67వ నిముషం తర్వాత బారత్ కేవలం 9 మంది ప్లేయర్లతోనే ఆదిక్యాన్ని కాపాడుకుంటూ రావడం విశేషం. ఇక ఈ నెల 23వ తేదీన జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో మాల్దీవులతో భారత్ ఆడనుంది. ఇక గ్రూప్ ఎ లో బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉన్నాయి.


## ఒకే ఓవర్‌లో 39 పరుగులు
### అంతర్జాతీయ టి 20ల్లో సరికొత్త వరల్డ్ రికార్డు

**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20ల్లో సరికొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పురుషుల టీ 20 ప్రపంచ కప్ సబ్ రీజినల్ ఈస్ట్ ఆసియా-పసిఫిక్ క్వాలిఫైయిర్-ఏ పోటీల్లో భాగంగా సమోవా దేశంతో జరిగిన మ్యాచ్‌లో వనాటు దేశ సీమర్ నలిన్ నిపికో ఈ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో నలిన్ నిపికో ఒకే ఓవర్‌లో 39 పరుగులు సమర్పించుకున్నాడు. నిపికో బౌలింగ్‌లో సమోవా దేశ బ్యాటర్ డేరియన్ విస్సర్ 6 బంతుల్లో 6 సిక్సర్లు కొట్టాడు. నిపికో మూడు నో బాల్స్ వేశాడు. ఫలితంగా ఓ ఓవర్‌లో 39 పరుగులు వచ్చాయి. అంతర్జాతీయ టీ 20ల్లో ఇది సరికొత్త ప్రపంచ రికార్డుగా లిచంచబడింది. 2007 ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పురుష టీ 20 ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్, 2021లో శ్రీలంక బౌలర్ ధనంజయ, 2024 ఐసీసీ మెన్స్ ప్రీమియర్ కప్ టీ 20 టోర్నీలో ఖతార్ బౌలర్ కమ్రాన్ ఖాన్ ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి 36 పరుగులు సమర్పించుకున్నారు. బ్రడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్, ధనంజయ బౌలింగ్‌లో కీరన్ పోలార్డ్, కమ్రాన్ ఖాన్ బౌలింగ్‌లో దీపేంద్ర సింగ్ ఎయిర్ ఒకే ఓవర్‌లో 6 సిక్సర్ల ఘనత సాధించాడు. ఇక నిపికో బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టిన డేరియన్ విస్సర్ ఇన్నింగ్స్ మొత్తంలో ఏకంగా 14 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో 62 బంతుల్లో 132 పరుగులు చేసిన విస్సర్ సమోవా దేశం తరపున శతకం సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు.




## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణానికి చేరువలో భారత్ రెజ్లర్ దహియా

**ఢిల్లీ:** అండర్-17 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యంగ్ రెజ్లర్ రోనక్ దహియా స్వర్ణపతకానికి చేరువయ్యాడు. జోర్డాన్ లోని



అమన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో మన దేశం నుండి పోటీ పడుతున్న ఏకైక గ్రీకో రోమన్ రెజ్లర్ అయిన రోనక్ 10 కేజీల విభాగంలో సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. క్వార్టర్ ఫైనల్లో అతను టెక్నికల్ సుపీరియారిటీ డానిల్ మస్లాకొను చిత్తు చేశాడు. అంతకు ముందు 8-1తో అర్జున్ మన్వేలియాను ఓడించాడు. సెమీస్‌లో దహియా హంగేరీకి చెందిన జోల్టన్ జకోతో పోటీ పడనున్నాడు.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐటి, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తరలో వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు,ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్లు రాణించడానికి కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,722.54 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో80,942.96 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ చివరికి 378.18 పాయింట్లు పెరిగి 80,802.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 126.20 పాయింట్లు పెరిగి 24,698.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.80గా ఉంది. సెన్సెక్స్‌నస 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్,




ఐటిసి, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.67 డాలర్ల వద్ద కొనసాగింది.


## ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..

**ముంబై, ఆగస్టు 20:** గత కొంత కాలంగా నిరుద్యోగులు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. రెండో అతిపెద్ద దేశీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఫ్రెషర్ల నియామకానికి సంబంధించి కొత్త ప్రోగ్రాం రూపొందిస్తున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా హైర్ చేసుకునే సిబ్బందికి ప్రారంభంలోనే 9 లక్షల వరకు ప్యాకేజ్ ఆఫర్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. సాధారణ ఫ్రెషర్స్ హైరింగ్‌కు ఇది పూర్తి భిన్నంగా ఉండనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల కోసం ఈ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వివరించింది. సాధారణంగా ఇన్ఫోసిస్ ఫ్రెషర్లకు 3నుంచి 3.5లక్షల మేర వార్షిక వేతన ప్యాకేజ్ ఇస్తుంది. అయితే లేటెస్ట్ టెక్నాలజీలు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతిభ కలిగిన ఫ్రెషర్లను ఆకర్షించడం కోసం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రోగ్రామింగ్, కోడింగ్, సాఫ్ట్‌వేర్‌లో సవాళ్లను గుర్తించగలిగే నైపుణ్యం కలిగిన కొత్త వారికి ఇందులో అవకాశం కల్పించనుంది. ఈ మేరకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పింది. వీరి వేతనాలు 4.5లక్షల నుంచి ప్రారంభమై 9 లక్షల మధ్యలో ఉంటాయని అనౌన్స్ చేసింది. ఇదేరంగంలో అగ్రగామిగా వెలుగొందుతున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా గతేడాది ఇదే తరహా ప్లాన్ రోల్ అవుట్ చేసింది. ప్రైమ్‌గా పిలువబడే ఈ ప్రాజెక్టులో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఎంపికైన వారికి 9-11 లక్షల ప్యాకేజీ అందించాలని నిర్ణయించింది. ప్రస్తుత బూమింగ్ టెక్నాలజీస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ వంటి సాంకేతి కతల్లో ప్రావీణ్యులకు ఈ మేరకు జీతభత్యాలు ఆఫర్ చేయాలని భావించింది. ఇదేకాకుండా నింజా, డిజి టల్ పేరిట కూడా 3.6, 7.5లక్షల ప్యాకేజీతో టిసిఎస్ ఫ్రెషర్స్ నియామకాలు చేపడుతోంది.




## గరిష్ట స్థాయిలో యుఎస్ సెక్యూరిటీ హోల్డింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 20:** జూన్ నెలలో భారత్ గరిష్టంగా 241.0 బిలియన్ డాలర్ల అమెరికా సెక్యూరిటీ హోల్డింగ్‌లను కలిగి ఉందని తాజాగా విడుదలైన నివేదిక వెల్లడించింది. ఇది గత యేడాది జూన్ నెలలో 235.4 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా ప్రకారం, అత్యధికంగా జపాన్ దేశం 1.11 లక్షల కోట్ల డాలర్లకుపైగా విలువైన అమెరికా సెక్యూరిటీ బిలియన్లతో మూడో స్థానంలో యునైటెడ్ కింగ్‌డమ్ ఉన్నాయి. ఈ జాబితాలో ఇండియా 241.9 బిలియన్ డాలర్లతో 12వ స్థానంలో ఉంది. ఇది మేలో నమోదైన 237.8 బిలియన్ డాలర్ల విలువ కంటే ఎక్కువ. మార్చి నెలలో 240.6 బిలియన్ డాలర్ల నుంచి ఏప్రిల్‌లో 233.5 బిలియన్ డాలర్లకు క్షీణించింది. జాబితాలో కెనడా 374.8 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇతర సవాళ్ల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి



కనిపిస్తుందని నివేదిక పేర్కొంది. జూన్ త్రైమాసికంలో యునైటెడ్ స్టేట్స్‌లో వాస్తవ జిడిపి వార్షిక రేటు 2.8శాతంతో విస్తరించింది. ఇది 2024 మొదటి మూడు నెలల్లో చూసిన 1.4 శాతం కంటే ఎక్కువగా ఉంది. జులైలో విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ అప్‌డేట్‌లో, అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్టికీ స్పాట్‌లో ఉందని, ఈ సంవత్సరానికి 3.2శాతం వృద్ధిని అంచనా వేసింది.

## ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన ఐపిఒ

**ముంబై, ఆగస్టు 20:** సన్‌లైట్ రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ కంపెనీ ఐపిఒ స్టాక్ మార్కెట్లలో 90శాతం ప్రీమియం ధరకు అద్భుతమైన జాబితాను నమోదు చేశాయి. వాస్తవానికి ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు కంపెనీ గరిష్టంగా రూ.105 ధరకు విక్రయించినప్పటికీ అవి రూ.199రేటుకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. గ్రేమార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఐపిఒషేర్లు పేలుడు లిస్టింగ్‌చూశాయి. దీని తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌అయ్యాయి. లిస్టింగ్ తర్వాత మార్కెట్లో కంపెనీషేర్లకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు స్పందన రావడంతో కొన్ని నిమిషాల్లోనే 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో మార్కెట్లోకి వచ్చిన స్టాక్ ధర ఇంట్రాడేలో రూ.209.45కి చేరుకున్నాయి. ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 16నుంచి ఆగస్టు 20 వరకు తెరచి ఉంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.100 నుంచి రూ.105గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200షేర్లుగా నిర్ణయించింది. దీంతో ఐపిఒలో పాల్గొన్న వ్యక్తులు కనీసం ఒక లాటు కొనుగోలు కోసం రూ.1.26లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. తాజా ఐపిఒద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.30.24కోట్లను విజయవంతంగా సమీకరించింది. అలాగే యాంకర్‌ఇన్వెస్టర్ల నుంచి రూ.8.59కోట్లను పొందింది. ఈ ప్రక్రియలో 28.80లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించిన కంపెనీ ఐపిఒ 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ వ్యవధిలో ఐపిఒ 310 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. సన్‌లైట్ రీసైక్లింగ్‌ఇండస్ట్రీస్ 2012లో స్థాపించబడింది. విద్యుత్‌ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ, ఎలక్ట్రానిక్ పరిశ్రమల కోసం తయారు చేస్తోంది.

## పొజిట్రాన్ ఎనర్జీ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎలా ఉన్నప్పటికీ ఐపిఒలు మాత్రం తమ పని తాము చేసుకుపోతూనే ఉన్నాయి. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఈక్విటీ మార్కెట్లలో బెట్టింగ్ కంటే ఐపిఒల్లో బెట్టింగ్ మంచి రాబడులను తెచ్చి పెడుతుందని భావిస్తున్నారు. పొజిట్రాన్ ఎనర్జీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో మంగళవారం కంపెనీ షేర్లు బలమైన లిస్టింగ్ నమోదు చేశాయి. ఈ క్రమంలో 90శాతం ప్రీమియం ధర రూ.475 వద్ద మార్కెట్లోకి అడుగు పెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కోషేరును గరిష్టంగారూ.250 రేటుకు విక్రయించిన విషయం విదితమే. అలాగే లిస్టింగ్ తర్వాత కూడా ఇన్వెస్టర్ల నుంచి కొను గోళ్లు వెల్లువెత్తడంతో షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేర్ల ధర ఏకంగా రూ.498.75 స్థాయికి చేరాయి. పొజిట్రాన్ ఎనర్జీ ఐపిఒకోసం సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 8 నుంచి ఆగస్టు 12 వరకు రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.238 -250గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా ఉంచింది. పొజిట్రాన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ బిడ్డింగ్ చివరి రోజున 414.86 రెట్లుగా నమోదైంది. ఈ క్రమంలో మొత్తం రిటైల్ కేటగిరీ 351.9 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ కేటగిరీ 231.4 సార్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇనెస్టర్స్ కేటగిరీ 805.8సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఆగస్టు 9న ఐపిఒ రూ.14.6 కోట్లు సమీకరించింది. పొజిట్రాన్ ఎనర్జీ 2008లో స్థాపించబడింది. కంపెనీ దేశంలోని చమురు అండ్ గ్యాస్ పరిశ్రమకు నిర్వహణ, సాంకేతిక సలహా సేవలను అందిస్తోంది.




## రిలయన్స్ పవర్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 20:** అనిల్ అంబానీ ఒక దివాలా తీసిన బిలియనీర్ అనేది ఒకప్పటి కథ. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎందుకంటే అనిల్ తిరిగి మార్కెట్లో వ్యాపారవేత్తగా బౌన్స్ బ్యాక్ కావడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆయన కంపెనీ షేర్లను పెంచుతున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు గడచిన కొన్ని ట్రేడింగ్ సెషన్ల నుంచి రాకెట్ వేగంతో వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో మంగళ వారం పవర్ స్టాక్ 5శాతం అప్పర్ సర్క్యూట్ అయి రూ.34.45 స్థాయికి చేరుకున్నాయి. తాజా పెరుగుదలతో కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్టానికి అతి చేరువలోకి వచ్చాయి. వరుసగా ఈ వారం రెండో రోజు కూడా అప్పర్ సర్క్యూట్‌కి చేరిన రిల యన్స్ పవర్ గడచిన కొన్నేళ్లుగా దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు 2900 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఈ ప్రయాణంలో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1.13స్థాయి నుంచి రూ.34కి చేరాయి. కంపెనీవేగంగా తన రుణాల పరిష్కారానికి చేస్తున్న చర్యలతో షేర్ ధర గత యేడాది కాలంలో 110శాతం కంటే ఎక్కువ పెరిగింది. ఆగస్టు 21, 2023న కంపెనీ షేర్లు రూ.16.37 వద్ద ఉండగా, ప్రస్తుతం అది ఒక్కోటి రూ.34.45కి చేరాయి. అలాగే 2024లో ఇప్పటి వరకు కంపెనీ షేర్లు తమ పెట్టుబడిదారులకు దాదాపు 44శాతం రాబడిని అందించాయి. కంపెనీ తన ఇన్వెస్టర్లకు 2008 మే నెలలో ఒకసారి 3:5 నిష్పత్తిలో బోనస్ షేర్లను కూడా అందించిన విషయం విదితమే.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.